18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

ఆదివారం | 08 డిసెంబర్ 2024 | పేజీలు 22

## ఉపాధ్యాయుల కంటే తల్లిదండ్రులకే ఎక్కువ బాధ్యత ఉండాలి..

### వారి పిల్లల కోసం తల్లిదండ్రులు సమయం కేటాయించాలి..

**తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో పరిటాల సునీత సూచన..**

**కుంటిమద్ది ప్రభుత్వ పాఠశాలకు లక్ష రూపాయల విరాళం..**

**రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ ఇలాంటి సమావేశాలు జరగలేదన్న సునీత..**



రామగిరి మేజర్ న్యూస్: పిల్లలకు మంచి చదువు రావాలంటే ఉపాధ్యాయుల కంటే తల్లిదండ్రులే ఎక్కువ బాధ్యత తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలో జరిగిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, వారి పిల్లలు ఎమ్మెల్యే సునీతకు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ముందుగా పాఠశాల ఆవరణంలో ఉన్న సరస్వతీ దేవి విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఆ తర్వాత విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ప్రత్యేక ప్రతిజ్ఞ

మిగతా 3లో

## వేసేయ్ అమ్మేయ్!

### పంచాయతీ, అహుడా అనుమతులు జాంతానై..

- లాభాపేక్షే లక్ష్యంగా బికేఎస్‌లో రియల్ వ్యాపారం
- ప్రజా ప్రతినిధుల పేర్లు వాడుతూ అధికారులను భయభ్రాంతులకు
- ఇది సర్వే నెంబర్ 396లో అనధికారిక వెంచర్ భాగోతం

అనంతపురం (బుక్కరాయసముద్రం), మేజర్ న్యూస్ :

వీరిపై ఎవరైనా నిజాయితీగా కొందరు అధికారులు దృష్టి పెడతామని అటువైపు వెళితే తాము ఫలానా ప్రజా ప్రతినిధి బంధువులమని, వారి ఆజ్ఞ మేరకే వెంచర్ ఏర్పాటు చేస్తున్నామని, తమ జోలికి వస్తే ఏ అధికారులైనా బదిలీ కావాల్సిందేనన్న తలతిక్క మాటలతో అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు కొందరు. కేవలం లాభాపేక్ష లక్ష్యంగా రియల్ వ్యాపారం చేస్తూ పంచాయతీ అహుడా అనుమతులను ఖాతరు చేయకుండా రూ.కోట్లు గట్టిస్తున్నారు ఆ రియల్ వ్యాపారులు. మచ్చుకు ఒకటి ఉదాహరణకు తీసుకుంటే జిల్లా కేంద్రమైన అనంతపురం నగర కేంద్రానికి అనుకొని బుక్కరాయసముద్రం రేకులకుంట నుండి సిద్దాపురం పోయే మార్గం మధ్యలోని ఉద్యానవనం పక్కనే సర్వే నెంబర్ 396లో ఏకంగా 9.60 ఎకరాల్లో ఓ వెంచర్ ఏర్పాటు చేసి అటు పంచాయతీ నుండి ఇటు అహుడా నుండి కానీ ఎలాంటి అనుమతులు తీసుకోకుండా భూమిని ప్లాట్లుగా విభజించి

"అధికారులన్నా.. ప్రజాప్రతినిధులన్నా భయం లేదు. ప్రభుత్వ కనీస నిబంధనలు పాటిద్దామన్న అంకితభావం అసలే లేదు. నియమ నిబంధనల ప్రకారం వదలాల్సిన రోడ్లు గాని, ప్రభుత్వాన్ని సమర్పించాల్సిన లేఅవుట్ మిగులు భూమి గానీ, పార్కు, పార్కింగ్ తదితర వాటన్నింటికీ పంగనామం పెట్టడమే కాకుండా, ఏకంగా ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులకే నామాలు పెడుతూ వెంచర్ల మాటున రియల్ వ్యాపారం చేస్తున్నారు.."




04

## డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం..

### సమిష్టి కృషితో డ్రగ్స్‌ను పారదోలుదాం

**జిల్లా ఎస్పీ జగదీష్ పిలుపు**

**కురుగుంట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల/కళాశాలలో " మెగా టీచర్స్ పేరెంట్స్ " మీటింగులో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని... సమిష్టి కృషితో డ్రగ్స్ ను పారదోలుదామని జిల్లా ఎస్పీ జగదీష్ పిలుపునిచ్చారు. శనివారం.. అనంతపురం మండలం కురుగుంట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల/కళాశాలలో " మెగా టీచర్స్ పేరెంట్ " మీటింగు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని " డ్రగ్స్ వద్దు బ్రో " పై అవగాహన చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ మీటింగ్‌లో పాల్గొని పోలీసు పరంగా డ్రగ్స్ అనర్థాలపై విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులలో అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

మిగతా 3లో



## చోరీ కేసు ఛేదింపు

### బంగారు వడ్డాణాలు రికవరీ

**-బ్యూటీషియనే నిందితురాలు**

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో వివాహ వేడుకల్లో 38 తులాలు బంగారు ఆభరణాలు చోరీకి గురైన విషయం పాఠకులకు తెలిసిందే. స్థానిక పోలీసు స్టేషన్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వీ యుగం ధర్ చోరీ వివరాలు వెల్లడించారు. మండలం లోని రామరాజుపల్లి గ్రామానికి చెందిన విశ్వనా థరెడ్డి కుమార్తె వివాహ వేడుకలు జరుగుతుం డగా పెళ్లికుమార్తె గదిలో ఉంచిన 38తులాల బంగారు వడ్డానాలను చోరీకి గురయ్యాయ న్నారు. దీంతో పోలీసు స్టేషన్లో విశ్వనాథరెడ్డి ఫిర్యాదు మేరకు సీఐ యుగంధర్ సంఘటనా

03



## రేషన్ కోసం పేదల కష్టాలు!

**అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం**

### -తెల్లవారుజాము నుంచే క్యూలైన్లో పడిగాపులు

- సీరియల్గా సంచులు ఏర్పాటుచేసిన దృశ్యం
- బియ్యం కోసం ఉపాధిని కోల్పోతున్న బడుగులు
- రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి తెచ్చుకోవాల్సిన దుస్థితి

ధర్మవరం మేజర్ న్యూస్ :

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నచందంగా తయారైంది చౌకదాన్యపు దుకాణాల పరిస్థితి. అదికారులు, డీలర్ల నిర్లక్ష్యం కారణంగా సబ్సిడి బియ్యం కోసం ఆపేద కుటుంబాలు పడుతున్న ఆక్రందన అంతా ఇంతాకాదు. చివరికి తెల్లవారు జామున 3గంటల నుంచే డీలర్ షాపు వద్దకు వెళ్లి క్యూలో ఉంటే తప్పా తమ సంచిలోకి రేషన్ బియ్యం పడని పరిస్థితి ధర్మవరంలో నెలకొంటోంది. ఒక విదంగా చెప్పాలంటే 12 సంవత్సరాల క్రితం విత్తన వేరుశెనగ కాయల కోసం రైతులు పడిన వేధన ప్రస్తుతం

మిగతా 2లో



## మాజీ సైనికుల సంక్షేమం కోసం..

### సాయుధ దళాల పతాక నిధికి ఉదారంగా విరాళాలు ఇవ్వండి



- జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో ఘనంగా సాయుధ దళాల పతాక దినోత్సవ నిర్వహణ
- అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,
- శ్రీ సత్యసాయి పుట్టపర్తి పుట్టపర్తి జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్

అనంతపురం/పుట్టపర్తి,మేజర్ న్యూస్ : మన దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు, దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో అహర్నిశలు

మిగతా 3లో



## పీవీకేకే ఐటీలో ప్రాంగణ నియామకాలు.. 40 మంది ఎంపిక

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం రుద్రం పేట, పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ష్నైడర్ ఎలక్ట్రిక్ అనే సంస్థ ఆధ్వర్యం లో ప్రాంగణ నియామకాలు జరిగాయి. అందులో 40 మంది పీవీకేకే ఐటీ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు మాట్లాడుతూ.. పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురం మంచి విద్య, నైపుణ్యాలతో విద్యార్థుల భవిష్యత్ ను మెరుగుపరచడంలో ముందంజలో ఉందని, నేడు ష్నైడర్ ఎలక్ట్రిక్ అనే సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్-కాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ లో, వ్రాత పరీక్ష, ముఖ ముఖి ఇంటర్వ్యూ ద్వారా 40 మంది ఈఈఈ, ఈసిఈ, మెకానికల్ విభాగ విద్యార్థులు ఎంపికయ్యారని, వారికి వార్షిక వేతనం 2.6 లక్షలు ఉంటుందని, శిక్షణ అనంతరం హైదరాబాదు, బెంగళూరు లోని సంస్థ విభాగాలలో గ్రాడ్యుయేట్ ట్రైనీ గా నియమిస్తారని తెలిపారు. కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, డీన్ ఆఫ్ ప్లేస్మెంట్స్ డా.భాను కిరణ్, ట్రైనింగ్ మరియు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జి.ప్రశాంత్‌కుమార్ తదితరులు తమ అభినందనలు తెలియజేసారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చ కులు ద్వారకానాచార్యుల పర్యవేక్షణలో అర్చకు లు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి మూల విరాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి పల్లకిపై కొలువు దీర్చారు. శ్రీవారికి ప్రత్యేక పూజలు జరిపి, సతీ సమేత స్వామి వారిని భాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. తదుపరి నరసింహ స్వామికి ప్రాకారోత్సవం నిర్వహించి ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం స్వామి ముఖమండపంలో కొలువు తీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల ఆత్మీయ కలయిక



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామం, మండల పరిషత్ పాఠశాలలో శనివారం విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ కలయిక పండగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు ను విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఆహ్వానించారు. తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రగతిని తెలియజేశారు. పాఠశాల చైర్మన్ తో కలిసి పాఠశాల యొక్క అభివృద్ధి గురించి చర్చించారు. తల్లిదండ్రులకు రంగోలి పోటీలు, విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనమును విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాంభూ పాల్ రెడ్డి, నారాయణ, శివారెడ్డి, కమిటీ చైర్మన్ రమేష్, లక్ష్మీ,అరుణ వరలక్ష్మి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### తల్లిదండ్రులు పిల్లలతో

# మమేకం అవ్వండి

**తల్లిదండ్రులే పిల్లలకు నిజమైన స్నేహితులు**

**అనంతలో చదివిన విద్యార్థినీ, విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో నిలవాలి**

**పిల్లల మొబైల్ వాడకంపై తల్లితండ్రులు నిఘా ఉంచాలి**

కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ఆత్మీయ సమావేశానికి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశార్ను ముందుగా పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ మెంబర్లు, కలెక్టర్‌ని సాదరంగా ఆహ్వానించారు. కలెక్టర్ పిల్లల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలకు మంత్రముగ్ధుడయ్యాడు. తల్లిదండ్రులతో మమేకమై ఎవరైనా పాటలు పాడాలి అని పేరుపేరునా పిలిచారు. విద్యార్థులతో ఏమైనా సమస్యలను ఉన్నాయా అని అడిగి నోట్ చేసుకున్నాడు. ప్రతి తల్లిదండ్రులను స్టేజ్ మీదకు పిలిచి విద్యార్థులు పాఠశాల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నాడు. రామాంజినమ్మ, ఓబులేశు, లక్ష్మీ, అని పేర్లతో పిలిచి కలెక్టర్ అందర్నీ ఆకట్టుకున్నాడు. ప్రతి తల్లిదండ్రులు విద్యార్థుల కోసం పెద్దపెద్ద కలలు కనాలని తెలియజేశారు. విద్యార్థులను తమ వృత్తి పని కాకుండా పెద్దపెద్ద చదువులు చదివించి గొప్ప స్థాయిలో ఉండేలా ప్రోత్సహించాలి అని తెలిపారు. క్రీడలు డ్రాయింగ్, డాన్స్ పాటలు పాడటం, నృత్యం నేర్చుకోవడం, మొక్కలు పెంచడం వాటిని పోషించడం ఇలాంటి వాటిపై దృష్టి పెట్టి ఒక హాబీగా ఏదో ఒక దానిని ఎంచుకోవాలని, తద్వారా ఇలాంటి సైబర్, డ్రగ్స్, ఇతర వ్యసనాలకు లోను కాకుండా ఉంటారని, ఆ విధంగా సాగేందుకు ఉపాధ్యాయులే కాదు తల్లిదండ్రులు కూడా బాధ్యతగా కృషి చేయాలని అన్నారు.అలాగే విద్యార్థిని విద్యార్థులు కూడా మీకు ఎలాంటి సమస్య ఉన్నను మీకు జన్మనిచ్చి, పెంచిన



తల్లిదండ్రులకు మీ సమస్యలను తెలపాలన్నారు. అలాగే సైబర్ నేరాలు డ్రగ్స్ గురించి ఎవరికైనా ఎలాంటి సందేహాలు, సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. కూడేరు పరిసర ప్రాంతాలలోని నిర్మానుష ప్రదేశాలలో కొంతమంది యువకులు వచ్చి మద్యం సేవించడం, డ్రగ్స్, అసాంఘిక కార్యక్రమాలుచేపడుతున్నారని వాటిని అరికట్టాలని కోరారు. దీనిపై గమనించి వెంటనే చర్యలు తీసుకునేవిధంగాచూడాలని సిఐని ఆదేశించారు. పాఠశాల వదిలిన సమయంలో కొంత మంది అమ్మాయిలన వేధిస్తున్నారని, జయపురం బస్సు నందు వెళ్లే విద్యార్థినులపై అసభ్యకరంగా కొంతమంది ప్రవర్తిస్తున్నారని తల్లితండ్రులు తెలియజేశారు. వీటిపై దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని పోలీస్ వారినిఆదేశించారు. మధ్యాహ్న భోజనం సంబంధించి కొంతమంది ఇంటి నుండి భోజనం తెచ్చుకుంటున్నారని, ఇంకా నాణ్యమైన, రుచికరమైన భోజనం ఏర్పాటు చేసే విధంగా చూడాలని కొంతమంది తల్లిదండ్రులు కోరారు. .పెన్నోబులెసు తన కుమారుడి చదువుకి ఆర్థిక సహాయం చేయాలని జిల్లా కలెక్టర్ కోరగా, వారు పదవ తరగతి ఉత్తీర్ణత చెందిన తర్వాత అనంత ఆణిముత్యాలు ద్వారా ఉన్నత విద్యకు తోడ్పాటు ఇస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన ఆర్ఓఆర్ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ టగప్ వార్ పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీ నందు పెన్నోబులేసుతో కూడిన ఏడు మంది బృందం విజయం సాధించింది. విద్యార్థినీ విద్యార్థుల చేత నిర్వహించబడిన ఉత్త మ ప్రదర్శనలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఎంఈఓ సాయి కృష్ణ, అప్ గ్రేడ్ సిఐ రాజు ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, స్కూల్ కమిటీ చైర్మన్ రాము కమిటీ మెంబర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# రేషన్ కోసం పేదల కష్టాలు!

▸▸ మొదటి పేజీ తరువాయి

పేద ప్రజలకు గుర్తుకు వస్తోంది. దీనంతటికి కారణం ప్రభుత్వం నిర్లక్ష్యం, స్టోర్ డీలర్ల నిర్వాహక ఫలితమే అన్నది. స్పష్టమవుతోంది. పేదల కష్టాలకు వేదికగా ధర్మవరం పట్టణం నిలుస్తోంది. ప్రధానంగా ఈ అష్టకష్టాలు ధర్మవరంపట్టణశివారు ప్రాంతమైన ఇందిరమ్మకాలనీలో చోటు చేసుకుంది రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అందించే చౌకదాన్యపు బియ్యం, ఇతర సరుకులు ప్రతినెల 1వ తేదీ నుంచి 15వతేదీలోగా అందించాల్సి ఉంటుంది. అయితే ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ నిబంధనలకు కొందరు చౌకదాన్యపు డీలర్లు తుంగలోకి తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహిరిస్తుండటంతో అసలైన సమస్య దాపురించింది. ప్రస్తుతం ఎప్పుడు స్టోర్లో సరుకులు ఇస్తారో ఎప్పుడు ఇవ్వరో, ఎప్పుడునోస్టాక్ పెడతారో తెలియని పరిస్థితి ధర్మవరంలో పలు చోట్ల చోటు చేసుకుంటోంది. ప్రదానంగా శివారు ప్రాంతాలైన ఇందిరమ్మకాలనీ, ఎల్-1, ఎల్-2, ఎల్-3, ఎల్-4 ప్రాం తాలలోఈ సమస్య తీవ్రస్థాయిలో ఉండటం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇక్కడ రేషన్ కోసం కూలి పనులు వదులుకుని తెల్లవారుజామున నుంచే సంబం దింత రేషన్ దుకాణం వద్ద తమ వెంట తీసుకెళ్లినసంచులను సీరియల్గా పెట్టుకుని దుకాణం తెరిచే వరకు ఉండి తెచ్చుకోవాల్సిన పరిస్థితిఏర్పడుతోంది. కొం దరైతే తెల్లవారుజామున క్యూలో ఉన్న రేషన్ దక్కక ఊసురుమంటూ వెనుతిరిగే



పరిస్థితి ఏర్పడింది. శనివారం 7వతేదీ అయిన కూడా ఇప్పటికి 50శాతం మంది పేదలకు బియ్యం దక్కలేదంటే ఇక్కడ అధికారుల నిర్లక్ష్యం ఏపాటిదో చెప్పకనే తెలుస్తోంది.

### ఈ స్థాయి అగచాట్లు తామెప్పుడు చూడలేదు..

రేషన్ కోసం వెళ్లి నెట్ వర్క్ సమస్య వల్ల ఒక గంట ఆలస్యంగా నైనా తీసుకెళ్లామే తప్పా ఇలా తెల్లవారుజామునే దుకాణానికి వెళ్తే తప్పా బియ్యం దక్కించుకునే పరిస్థితి ఇప్పటివరకు తాము ఎప్పుడు చూడలేదని ఇందిరమ్మకాలనీ, ఎల్-4 కాలనీకి చెందిన పలువురు గగ్గోలు పెడుతున్నారు.రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితిలో ఉన్న తమవంటి పేద కుటుంబాలకు ఇవేమి కష్టాలంటూ కన్నీటి పర్యంతమయ్యే పరిస్థితి అక్కడి మహిళల్లో నెలకొంటోంది. ఆ బియ్యం కూడా చేతికందే వరకు మాలో టెన్షన్ పోయే పరిస్థితి ఉందంటే ఇక్కడ రేషన్ కష్టాలు ఏ స్థాయిలో ఉన్నాయో పాలకులు ఆలోచించాలని ఆ పేద కుటుంబాలు కోరుతున్నాయి. ఇప్పటికైనా అధికారులుకానీ, పాలకులు కానీ ఇటు డీలర్లు కానీ మా గోడును ఆలకించి సకాలంలో రేషన్ అందించి పేదలకుటుంబాల్లోకష్టాలు తొలిగేలా చూడాలని పలువురు కోరుతుండటం విశేషం.

## విద్య అనేది విద్యార్థులకు దివ్యాస్త్రం : జిల్లా ఎస్పీ జగదీశ్




గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామం ఐజి ఏకెఈఈ రవి కృష్ణ కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఈగల్ ఆఫీసర్ ఎస్పీ నాగేష్ బాబు, ఐఏఎస్ లో ఐపీవైఎస్, కప్పట్రాళ్ల గ్రామంలో హై స్కూల్ నందు మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించగా మంచి పండుగ వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా ఐజి రవికృష్ణ గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. గ్రామ ప్రజలు ఉద్దేశించి, పిల్లల భవిష్యత్తు గురించి ఎంతో గొప్ప వాక్యాలు చెప్పి ప్రతి విద్యార్థిని దేశ పౌరుడుగా తీర్చిదిద్దాలని ఐజి రవి కృష్ణ వారికి నమస్కరిస్తూ విద్యార్థుల సమక్షంలో అందరితో పాటు భోజనం చేయడం జరిగింది. దీంతో ఊరు ప్రజలు ఎంతో సంతోషపడ్డారు. అలాగే స్కూల్ హెడ్మాస్టర్ ప్రీతి, గోకర్ణ స్కూల్ బృందం టీచర్లు, కర్నూలు జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షుడు ఎస్ రామ్మోహన్ మరియు కేపిఆర్ మైత్రి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, విద్యార్థులకు నోటుబ పుస్తకము లు పెన్నులు అందజేయడం జరిగింది. అలాగే దిశా దశ దేశ భవిష్యత్తు గది తరగతులను ఏర్పడుతుందని మా వంతుగా చెప్పడమైనది. ప్రతి ఒక్క విద్యార్థి సైంటిస్టులు దేశ పౌరులుగా మంచి మంచి ఉన్నత స్థానంలో వెళ్లాలని కోరుకుంటున్నామన్నారు.

## చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి

**కేజీబీవీ పాఠశాల చైర్మన్ పరంధామ**



కూడేరు, మేజర్ న్యూస్ : స్థానిక మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలిక పాఠశాలల్లో పేరెంట్స్ సమావేశం పెద్ద పండుగ వాతావరణంలో సమావేశం ఏర్పాటు చేశారు. కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, పాఠశాల చైర్మన్ పరంధామ విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలియజేశారు. విద్యార్థులు బాగా చదువుకుని చదువుకున్నటి పాఠశాలకు ఉపాధ్యాయులకు, మిమ్మలను కని పెంచిన తల్లిదండ్రులకు చదువుకుని మంచి పేరు ప్రతిష్టలు తేవాలని, మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షలకు మంచి మార్కులతో పాస్ అవడానికి ఇప్పటినుండి బాగా చదువుకోవాలని విద్యార్థులను కోరారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనీ, ఉపాధ్యాయులు తల్లి తండ్రుల పట్ల గౌరవంగా మెలిగి వ్యసనాల జోలికి పోకుండా శ్యద్దగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు, డ్రగ్స్ మహమ్మారి వైపు చూడకుండా శ్రద్ధగా చదువుకోవాలని తెలిపారు.

## ఉపాధ్యాయుల కంటే తల్లిదండ్రులకే ఎక్కువ బాధ్యత ఉండాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

చేశారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్న సందేశంతో రూపొందించిన మాదక ద్రవ్యాలు వద్దు బ్రో అనే పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం తల్లిదండ్రులకు నిర్వహించిన పోటీలను ఆమె తిలకించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ తాను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నట్టు తెలిపారు. కుంటిమద్ది పాఠశాలలో 7వ తరగతి పబ్లిక్ పరీక్ష రాసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. అయితే ఆ రోజున్న పరిస్థితుల కారణంగా ఉన్నత చదువులు చదువుకోలేకపోయానని గుర్తు చేసుకున్నారు. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు. విద్యా వ్యవస్థ మెరుగుపడిందని.. ఇప్పుడు మంత్రి నారా లోకేష్ ఎన్నో మార్పులు తీసుకొస్తున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూలేని విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించినట్టు చెప్పారు. గతంలో కార్పొరేట్ పాఠశాలల్లోనే ఇలాంటివి చూస్తుంటామని.. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి సమావేశాలు నారా లోకేష్ తీసుకొచ్చారన్నారు. ఈ సమావేశాలు ఒ?క పండుగ వాతావరణంలో జరిగాయని.. అయితే తల్లిదండ్రులు అంతా హాజరైతేనే వీటి ఉద్దేశ్యం నెరవేరుతుందన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠశాలల్లో మాత్రమే చదువు చెబుతారని.. అయితే మిగిలిన సమయంలో తల్లిదండ్రులే ఎక్కువ బాధ్యత తీసుకోవాలన్నారు. ఇక్కడికి వచ్చి తమ పిల్లలు ఎలా చదువుతున్నారు..ఎక్కడైనా లోపం ఉందా.. పిల్లల ప్రవర్తన ఎలా ఉంది ఇలాంటి విషయాలు తల్లిదండ్రులు తెలుసుకోవాలన్నారు. లేకపోతే పిల్లలు చదువులు సరిగా ఉండవని.. వారు తప్పుదోవ పట్టే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు ఐఏఎస్ లు కూడా అయ్యారని.. అందుకే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యతగా పని చేస్తే మీ పిల్లలు కూడా ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. ఈసమావేశంలో పాఠశాల అభివృద్ధి కోసం లక్ష రూపాయలు పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ప్రకటించారు. పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి ఈ డబ్బు ఖర్చు చేయాలని.. ఇక్కడ మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని పరిటాల సునీత హామీ ఇచ్చారు.

## మాజీ సైనికుల సంక్షేమం కోసం..

▸▸ మొదటి పేజీ తరువాయి



విధులను నిర్వర్తిస్తున్న సైనికులకు, మాజీ సైనికుల సంక్షేమానికోసం సాయుధ దళాల పతాక నిధికి అన్ని వర్గాల ప్రజలు ఉదారంగా, విరివిగా విరాళాలు అందించి ఉమ్మడి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని, మాజీ సైనికులకు మన పౌర సమాజం అండగా ఉండాలని, చేయూత నివ్వాలని అనంతపురము జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్, శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఇరు జిల్లాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సాయిధ దళాల పతాక దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సైనిక సంక్షేమ శాఖ రూపొందించిన స్టిక్కర్లు, కార్ ఫ్లాగ్స్ , కరపత్రాలను అన్ని వర్గాల ప్రజలకు, అధికారులకు ఉద్యోగులకు , దాతలకు సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, సిబ్బంది, మాజీ సైనికులు, ఎన్ సీ సీ , ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పంపిణీ చేసి హుండీ బాక్స్ ల ద్వారా శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్,జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్, అనంతపురము జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, ఇంచార్జి డి ఆర్ ఓ తిప్పే నాయక్, కలెక్టరేట్ సిబ్బంది, నగర వ్యాపారులతో, నగర ప్రజలతో వీధుల్లో తిరుగుతూ హుండీ బాక్స్ ల ద్వారా సాయుధ దళాల పతాక నిధికి విరాళాలను సేకరించి, దాతలకు కృతజ్ఞతలను తెలిపారు. అలాగే సాయుధ దళాల పతాక దినోత్సవం ప్రాధాన్యత, సైనిక సంక్షేమ నిధికి విరాళాల సేకరణ అంశాలపై జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్, అనంతపురము జాయింట్ కలెక్టర్ లకు వివరించి కరపత్రాలను అందించి, విరాళాల సేకరణకు వారి సహకారాన్ని కోరారు. శ్రీ సత్య సాయి జిల్లా కోడూరు ప్రభుత్వ పాఠశాలలో శనివారం నాడు ఒక అధికారిక కార్యక్రమానికి హాజరయిన జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ను ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి. తిమ్మప్ప కలిసి, సాయుధ దళాల పతాక స్టిక్కర్ ను అందించి, కలెక్టర్ నుండి విరాళాన్ని సేకరించారు. అలాగే అనంతపురము జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మను కలిసి, పుష్పగుచ్ఛం అందించి, సాయుధ దళాల పతాక స్టిక్కర్ ను అందించి, జాయింట్ కలెక్టర్ , ఇంచార్జ్ డి ఆర్ ఓ తిప్పే నాయక్ లను కలిసి వారి నుండి విరాళాలను సేకరించిన ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి. తిమ్మప్ప?, కార్యాలయ సిబ్బంది గిరీష్, మాజీ సైనిక సంఘం నాయకులు కెప్టెన్ షేకన్న, విశ్వేశ్వర రావు, మాజీ సైనికులు, ఎన్ సీ సీ విద్యార్థులు ఈ సందర్భంగా రెండు జిల్లాల కలెక్టర్లు, అనంతపురము జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ప్రజలు సాయుధ దళాలలో పనిచేస్తున్న సైనికులకు సంఘీభావాన్ని ప్రకటించి మాజీ సైనికుల పునరావస కార్యక్రమంలో అమరులైన వీర జవాన్లకు, వితంతువులకు వారి కుటుంబ సభ్యులకు ఆదుకునే క్రమంలో ఉదారంగా ప్రజలు విరాళాలు అందించవలసిందిగా కోరారు. అన్ని వర్గాల ప్రజలు వారి విరాళాలను జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఎస్.బి.ఐ ఖాతా నెం. 62076956433 ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్. ఎస్.బి.ఐ.ఎన్ 0021438 ద్వారా కూడా విరాళాలను అందించవచ్చునని , ఇన్కమ్ ట్యాక్స్ మినహాయింపు పొందవచ్చని ఇరు జిల్లాల కలెక్టర్లు తెలిపారు.

ఈ సందర్భంగా శనివారం ఉదయం అనంతపురం ఆర్ట్స్ కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి. తిమ్మప్ప , మాజీ సైనికుల సంఘం నాయకులు కెప్టెన్ షేకన్న, విశ్వేశ్వర రావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, కళాశాల ఎన్ సీ సీ అధికారులు రామాంజనేయులు, వెంకమ్మ, ఎన్ సీ సీ , ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది గిరీష్, బాబా ఫక్రుద్దీన్, అమర్ నాథ్, అనిల్, డీపీఆర్ఓ గురుస్వామి శెట్టి తదితరులు పాల్గొన్నారు .

**కదిరి పురపాలక సంఘం**
**"ఇ" ప్రొక్యూర్ మెంట్**
No.1392 to 1396/General Funds/EI/2023-2024, Dt. 07-12-2024
క్రింద తెలిపిన పనులకు అర్హులైన వారి నుండి టెండర్లు పిలువడమైనది.

| పనితీరు | పనుల సంఖ్య | అంచనా మొత్తం |
| --- | --- | --- |
| General Funds | 05నెం. | రూ. 27.82 లక్షలు |

ఆన్‌లైన్‌లో షెడ్యూలు
డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది : 09-12-2024 ఉ॥11:00 గం॥లకు
ఆన్‌లైన్‌లో షెడ్యూల్
డౌన్ లోడింగ్ చివరి తేది : 12-12-2024 సా॥ 05:00గం॥లకు
బిడ్ తెరిచే తేది : 12-12-2024 సా॥ 5:30 గం॥లకు
తదుపరి వివరములకు https://tender.apeprocurement.gov.in
"ఇ" ప్రొక్యూర్ మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.
ఆఫీసు చిరునామా : కమీషనర్, కదిరి పురపాలక సంఘం, ఫోన్ నెం: 08494 224091
Note: Any addendum / Corrigendum / Bid Clarifications / Time etension shall be issued on the website only. No separate press notification hall be issued.
కమీషనర్,
కదిరి పురపాలక సంఘం.



## అయోధ్యరాముడి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణం బీటీపీ రోడ్డులోని బీటీపీ లేఅవుట్ లో నూతనంగా నిర్మించనున్న శ్రీ అయోధ్య కళ్యాణ సీతారామ స్వామి దేవాలయ నిర్మాణానికి ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు శనివారం ఉదయం 11.30 గంటలకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీరాముడు మానవరూపంలో వున్న దేవుడని, ఆయన ఎన్నో కష్టాలు పడ్డాడని, అయినా ఆయన ధర్మాన్ని వీడలేదన్నారు. అలాంటి అయోధ్యరాముడి ఆలయాన్ని రాయదుర్గంలో నిర్మించడానికి తలపెట్టడం శుభపరిణామమన్నారు. అంతకుమునుపు ఉదయం 6.15 ని"లకు హెూమాధికార్యక్రమాలు నిర్వహించి, 10.30 గంటలకు బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్టాపన జరిగింది. ప్రతిష్టాపిత బొడ్రాయికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్మెన్ పొరాళు శిల్ప, ప్రముఖ వైద్యులు గోపాలరావు, బండి కిష్టప్ప, ఆలయ నిర్మాణ కమిటీ చేర్మెన్ బంగి శంకర్, కౌన్సిలర్లు, పురప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గురుకుల పాఠశాల కాంపౌండ్ వాల్‌కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుడు గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి గుంతకల్లు పట్టణం కస్తూరిబాయ్ గురుకులం పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కస్తూరిబాయ్ గురుకులం పాఠశాల కు కాంపౌండ్ వాల్ లేక ఇబ్బంది పడుతున్న పిల్లలను చూసి కచ్చితంగా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని భూమి పూజ చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మండలం టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసు ఛేదింపు

▸▸ మొదటి పేజీ తరువాయి



స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారన్నారు. పెళ్లి కూతురుకు మేకప్ వేయటా నికి వచ్చిన బ్యూటీషియన్ పామిడి జాతీయ రహదారిపై స్పీడు బ్రేకర్లు వద్ద అనుమానస్పదంగా తిరుగు తుండడంతో సీఐ అదుపులోకి తీసుకున్నారు. ఆమెను విచారించగా చోరీకి పాల్పడినట్లు ఒప్పుకొని దొంగలించిన వడ్డానాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆమెను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఇశ్రాయిల్ కుమార్, రామాంజనేయులు, కానిస్టేబుళ్లు రవీంద్ర, ఓబులేసు, నాగార్జున పాల్గొన్నారు.

## హీరేహాళ్‌లో తల్లి తండ్రుల సమావేశం

### పాల్గొన్న మాజీ ఎంపీపీ నాగల్లీ పుష్పావతి




డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని బంగారు బాటలు వేసుకోవాలని మాజీ ఎంపీపీ నాగల్లీ పుష్పావతి అన్నారు. మండల కేంద్రం లో ని స్థానిక అంబేద్కర్ కాలనీలో ప్రాథమిక పాఠశాలలో ఉన్న ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా నాగల్లీ పుష్పావతి, హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిప్పే స్వామి, కాడ సిద్ధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం..

▸▸ మొదటి పేజీ తరువాయి



ముఖ్యంగా... యువత ఎక్కు వుగా గంజాయికు అలవా టుపడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. ఎక్కడైనా గంజాయి సాగు, అక్రమ రవా ణా, విక్రయాలు, వినియోగం, తదితరాల గురించి టోల్ ఫ్రీ నంబర్ 1972 కు సమాచారం అందించాలని కోరారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రజల జీవితాలు, ఆరోగ్యాలతో చెలగాటమాడే గంజా యిను సమిష్టిగా నిరోధించాలన్నారు. ఇంటర్నెట్ వినియోగం దుర్వినియో గం కాకుండా తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలన్నారు. గేమ్స్ ఆడటం, సోషల్ మీడియా ప్లాట్ ఫాంలో ఏవిపడితే అవి పోస్టులు పెట్టడం, ఫోర్నో గ్రఫీ చూడటం లాంటివి చేయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లు తెలియజేయాల్సిన బాధ్యత కూడా తల్లిదండ్రులపై ఉందని గుర్తించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలా సైబర్ నేరాలు జరుగుతున్నాయి. అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరస్తుల వలలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫోక్సో చట్టం గురించి తెలియజేశారు. పిల్లలు క్రమశిక్షణతో మెలిగేలా చూడాలి. ఏమి చేస్తున్నారు, మొబైల్ లో ఏమి వినియోగిస్తున్నారో పర్యవేక్షణ ఉండాలని సూచించారు. అనంతరం పిల్లల బంగారు భవిష్యత్తుకు... శారీరక, మానసిక, నైతిక వికాసానికి పాటుపడదామని ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో అనంతపురం రూరల్ సి.ఐ శేఖర్, ఎస్సై రాంబాబు పాఠశాల/కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యల పరిష్కారానికి
# అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

### నగర మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ పాలక వర్గం అధిక ప్రాధాన్యత ఇస్తోందని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు శనివారం మేయర్ మహమ్మద్ వసీం సలీం, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి, కమిషనర్ నాగరాజు లతో కలసి దుస్తులు(యూనిఫారం)అందించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ గత మూడేళ్ళుగా కార్మికుల కు ప్రతి యేటా దుస్తులు అందించడం జరుగుతోందన్నారు. 2021-22 లో రూ. 11.44 లక్షలు,2022-23 రూ. 9.7 లక్షలు,2023-24లో దాదాపు రూ. 10 లక్షలు కార్మికుల దుస్తుల కోసం వెచ్చించడం జరిగిందన్నారు. దుస్తుల నాణ్యత ఎంపికలో కార్మికులనే భాగస్వామ్యం చేస్తూ పారదర్శకంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమము, అభివృద్ధికి తమ పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే గతంలో పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేసి గుండె పరీక్షలు,మహిళలకు క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా వారి ఆరోగ్య రక్షణ కోసం అవసరమైన పనిముట్లు ఎప్పటికప్పుడు అందించడం జరుగుతోందన్నారు. కరోనా విపత్తులో కార్మికులు అందించిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లీలావతి, లావణ్య, కమల్ భూషణ్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.



# వేసేయ్ అమ్మేయ్!!

▸▸ మొదటి పేజీ తరువాయి

క్రయ,విక్రయాలు జరుపుతున్నారు. అధికారులను భయభ్రాంతులకు గురి చేసేలా విరివిగా నేతల పేర్లు వాడుతూ ఇది పక్కా అనధికారిక వెంచర్ అన్న విషయం స్థానికంగా ఉన్న పంచాయతీ అధికారులకు, స్థానిక పాలకులకు తెలిసినప్పటికీ ఉన్నతంగా నేతల పేర్లు వాడుతూ చర్యలు తీసుకునేందుకు పోయే అధికారులను సంబంధిత రియల్ వ్యాపారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిసింది. మరి ఈ విషయంపై స్థానిక ముఖ్య ప్రజాప్రతినిధి, మండల, జిల్లా స్థాయి అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

## వాస్తవమే.. నోటీసులు పంపిస్తాం!

**-ఈఓఆర్ డి సదాశివమ్**

సర్వే నంబర్ 396 లో ఏర్పాటైన వెంచర్‌కు పంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు లేవని, ఈ విషయం తమ దృష్టికి కూడా వచ్చిందని సంబంధిత వెంచర్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేసి ప్రభుత్వానికి పన్ను రూపేణా కట్టాల్సిన అన్ని పన్నులు రాబట్టడమే కాకుండా నిబంధనల మేరకు వెంచర్ ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఈఓఆర్డీ తెలియజేశారు. పంచాయతీ నుండి కాని అహుడా నుండి కానీ అనుమతులు లేని వెంచర్లలో ఎవరు ఎలాంటి ఫ్లాట్లు క్రయ విక్రయాలు జరపకూడదని అట్లు ఎవరైనా జరిపినట్టు తెలిస్తే అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## విద్యార్థులు చదువుతో
# పాటు క్రీడల్లో కూడా రాణించాలి

### విద్యార్థిని,విద్యార్థులు క్రీడాభివృద్ధికి ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి

### పిల్లల సంరక్షణ తల్లిదండ్రులు ముఖ్య పాత్ర వహించాలి

### పేరెంట్స్- టీచర్స్ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి నియోజకవర్గం వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల నందు శనివారం పేరెంట్స్ - టీచర్స్ మెగా సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాలలో జరిగిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యా ప్రమాణాల స్థాయి మెరుగుపరిచి విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేం దుకు తీసుకోవలసిన చర్యల కోసం ఈ సమావేశాలు దోహదపడుతాయని ఆయన వివరించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖిగా ముచ్చటిస్తూఎలా చదువుతున్నారు అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా, చదివి బంగారు భవిష్యత్తును ఎంచుకోవాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా అభివృద్ధి విద్యార్థులకు సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక




దారుఢ్యానికి దోహదపడతాయని అన్నారు. విద్య అనేది మనిషికి జ్ఞానాన్ని ఇచ్చి ఎలా మెరుగు పరుస్తుందో అదే విధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణత గల మనిషిగా అభివృద్ధి చెందుతారన్నారు. విద్యార్థిని, విద్యార్థులు క్రీడాభివృద్ధికి ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ ఆయన తెలిపారు. అనంతరం పాఠశాలలు వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయి అనే విషయాలపై అడిగి తెలుసుకు న్నారు. ప్రతిరోజు రుచికరమైన భోజనం వడ్డిస్తున్నారా అని ఆరా తీశారు. దీంతో విద్యార్థులు నాణ్యమైన, రుచికరమైన భోజనం వడ్డిస్తున్నారని ఆనందం వ్యక్తం చేస్తూ తెలిపారు. లిపిల్లల సంరక్షణ తల్లిదం డ్రులు ముఖ్య పాత్ర వహించాలిలి అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే చదువు ఎంతో ముఖ్యమని, తల్లిదండ్రులు కూడా పిల్లలు ఎలా చదువుతున్నారు అనే విషయంపై ఎప్పటికప్పుడు దృష్టిసారించాలని, తద్వారా వారు మరింత మెరుగ్గా విద్యలో రాణించేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విశ్వంభరా.. ఏంటీ బరితెగింపు..



**కోచింగ్ సెంటర్ల నుండి అకాడమీ లుగా రూపాంతరం చెందిన అకాడమీల యాజమాన్యాలు అనంతపురం నగరంలోని వివిధ కళాశాలలతో మిలాఖత్ అయ్యాయి. రోజుకు 12 గంటలు అనధికారికంగా తరగతులు నిర్వహిస్తున్న ఈ అకాడమీల వ్యవహారం పూర్తి ఆధారాలతో.. విద్యా శాఖలో క్రైమ్ కు ప్రేరేపిస్తున్న వ్యవహారాలను పాఠకుల ముందుకు తీసుకొస్తాం.**

## నిబంధనలు ఉల్లంఘించి నేడు ఎంట్రెన్స్ ఎగ్జామ్...

### పదవ తరగతి పూర్తి కాకమునుపే.. ఇంటర్మీడియట్ సీట్ బుకింగ్..!!

### అకాడమీ పేరిట రోజుకు 12 గంటలపాటు తరగతులు..

### ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛ దోపిడీకి పాల్పడుతున్న ఆ నాలుగు అకాడమీలు

### విద్య శాఖలో క్రైమ్ ప్రేరేపిస్తున్న అకాడమీల వ్యవహారం పూర్తి ఆధారాలతో..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** విశ్వంబరా.. ఏంటి బరితెగింపు.. నిన్ను ఎవరు అడిగేవారు లేరనా.. నియమ నిబంధనలు మీ అకాడమీ లకు వర్తించ వని అనుకుంటు న్నారా.. లేక మీరు ఏమి చేసినా ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకోలేదన్న బరితెగింప. ప్రభుత్వం రద్దు చేసిన ఎంట్రెన్స్, స్క్రీనింగ్, టాలెంట్ టెస్ట్ లను ఏ ధైర్యంతో నిర్వహిస్తున్నారు. ఇప్పుడు ఈ ప్రశ్నలకు అకాడమీ ఆఫ్ ఇంటర్మీడియట్ విశ్వంభర సమాధానం చెప్పాలి. ఆదివారం ఉదయం 6 గంటలకు రుద్రంపేట పివీకెకె కళాశాల వద్దనున్న కట్టకిందపల్లి విశ్వంభరా కోచింగ్ సెంటర్లో ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారన్న ప్రశ్న ఇప్పుడు సర్వత్ర ఉత్పన్నమవుతోంది.

**ఇప్పటికే పలుమార్లు ఎంట్రెన్స్ ఎగ్జామ్‌లు నిర్వహించినా అధికారులు చర్యలు తీసుకోలేదు. ఇప్పుడైనా కలెక్టర్ స్పందించేరా..?**

### పదవ తరగతి పూర్తి కాకమునుపే ఇంటర్మీడియట్ సీట్ బుకింగ్..

ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తే విద్యాశాఖ కఠిన చర్యలు తీసుకుంటుంది. మరి అలాంటిది పదవ తరగతి పూర్తి కాకముందే ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహించి ఇంటర్మీడియట్ సీట్ కేటాయిస్తున్న విశ్వంబరా వంటి అకాడమీ లపై విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. ఇలాంటి ప్రవేశ పరీక్షలు నిర్వహించడం ఒక విశ్వంబరకే కాదు రెండవ రోడ్ లో ఉన్న ప్లాస్మా.. ఆదిమూర్తి నగర్‌లో ఉన్న కారుణ్య.. అరవింద్‌నగర్‌లో ఉన్న సత్య అకాడమీలకు పరిపాటిగా మారింది.

# పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ గ్రాండ్ సక్సెస్...

### సహకరించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు..

### జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ సమావేశాలను నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ నేతృత్వంలో అనంతపురం జిల్లాలోని 1740 ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సమావేశాలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు తెలిపారు. ఎక్కడ ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ఆయా పాఠశాలల హెచ్ఎం ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు తల్లిదండ్రులను స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేయడం హర్షినియమన్నారు. విద్యాశాఖ చరిత్రలోనే తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు హోలీ స్టిక్ ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డును ఇవ్వడం ద్వారా వారి ప్రగతిని తల్లిదండ్రులకు



వివరించడం జరిగిందన్నారు. తమ తమ పిల్లలు ఏ అంశాలలో ముందున్నారు ఏయే అంశాల్లో వెనకున్నారో తల్లిదండ్రులకు ఇప్పుడు చక్కగా అవగ తం అయింది అన్నారు. ఏ అంశాల్లో విద్యార్థులు వెనుకబడ్డారో ప్రత్యేక దృష్టి సారించి మంచి ఫలితాలను సాధించేందుకు ఆస్కారం ఏర్పడిందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వినూత్న ఆలోచనలతో విద్య శాఖలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సమావేశాలు విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు పేర్కొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో అవసరం

## - తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి



పామిడి, మేజర్ న్యూస్ : ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో అవసరమని తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాలలో ఈ వేడుకలు ఘనంగా చేపట్టారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటలు పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. విద్యార్థుల గీతాలాపన, సాం స్కృతిక నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉత్తమ ఉపాధ్యాయుడు రమేష్ను పాఠశాల ఉపాధ్యాయులు, పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ అరుణ, మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహబూబాబాషా, టీడీపీ ముస్లిం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు బొమ్మా మోహన్ కృష్ణ, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు పల్లె శ్రీనివాసులు, వడ్డే శివకుమార్, నాయకులు శివశంకర్, బాబా, రాము, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యంపై పోరుబాట

**-13న అనంతలో భారీ నిరసన ర్యాలీ**

**- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య**




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రైతాంగ సమస్యలు, ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా ం వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యమ కార్యాచరణ ప్రకటించారని, అందులో భాగంగానే ఈనెల 13న జిల్లా కేంద్రంలో జెడ్పి కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు రైతులతో కలసి ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం అందచేయనున్నట్లు వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతాంగ సమస్యలపై నిర్వహించే ర్యాలీకి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల వైసీపీ సమన్వయకర్తలు ప్రత్యేక దృష్టిపెట్టి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులను భాగస్వామ్యం చేసుకుని తరలించాలని వారు పిలుపునిచ్చారు.

# తెదేపాలో చేరిన పలువురు నాయకులు.

## - పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల.



మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలో ని ఆమిదాల గొంది గ్రామానికి చెందిన 8 కుటుంబాలు వైస్సార్సీపీ పార్టీని వీడి తెదేపా పార్టీ లోకి చేరారు. స్థానిక పట్టణం లోని బాలాజీ నగర్ లో తెదేపా పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్సీ గుండుమల నాయకులకు పసుపు కాండువా కప్పి ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ గుం డుమల, భాస్కర్ రెడ్డి, కోట్ల రంగేగౌడ్, గోపాలరెడ్డి, రామకృష్ణ,మల్లేశప్ప, వాలంటీర్ .బాలచంద్ర ,వరదరాజులు, నాగిరెడ్డి, సుబ్బరాయప్ప, నరసప్ప ,దాసప్ప పాల్గొన్నారు.

# శిరికోళంలో టీచర్స్, పేరెంట్స్ ఆత్మీయ సమావేశం




పరిగి మేజర్ న్యూస్:మండల పరిధిలోని శిరేకోళం పంచాయితీ మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మెగా పేరెంట్స్ టీచర్స్ డే కార్యక్రమం హెడ్మాస్టర్ కుళ్ళయప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మమ్మ ఆదినారాయణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు కుల్లాయప్ప ఉపాధ్యాయులు శ్రీనివాసమూర్తి ఉపాధ్యాయుని షబానా ఎంతో చిత్తశుద్ధితో విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించేందుకు కృషి చేస్తున్నారని తల్లిదండ్రులు ఉపాధ్యాయ సేవలు కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు విద్యార్థుల జీవితాల్లో వెలుగును తీసుకురావడానికి విద్యారంగంలో అత్యున్నతమైన పరమాణులతో కూడిన విద్యను అందించడానికి ప్రణాళిక సిద్ధం చేసి విజయవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. అనంతరం మూర్తి మాట్లాడుతూ పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత రంగాల్లో రాణించాలనేది ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని విద్యా వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 'సూర్య' కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు

**- సద్దుమణిగిన సర్పంచ్ కుటుంబ సభ్యుల ఆస్తి వివాదం**

**- ఇంటి తాళాలు తొలగించి ఇంటిలోకి ప్రవేశించిన సర్పంచ్ కుటుంబ సభ్యులు**

**- ఆస్తిలోవాటాలిస్తామంటూ ముందుకొచ్చిన కుటుంబ సభ్యులు**

**- హర్షం వ్యక్తం చేస్తున్న మహిళా సర్పంచ్ నేత్రావతి.కుమార్తెలు**



హిందూపురం మేజర్ న్యూస్: నియోజకవర్గంలోని లేపాక్షి మండలం సిరివరం గ్రామ సర్పంచ్ నేత్రావతి కుటుంబంలో నెలకొన్న ఆస్తి వివాదం రెవెన్యూ అధికారుల చొరవతో ఒక కొలిక్కి వచ్చినట్లుసమాచారం.ఈ సందర్భంగా సర్పంచ్ నేత్రావతి గత కొన్ని సంవత్సరాలుగా ఉమ్మడి కుటుంబం గా ఉండేది.అయితే ఈ ఏడాది మార్చి 2న నేత్రావతి భర్త శ్రీనివాసులు అనారోగ్యంతో మృతి చెందాడు.భర్త మృతి చెందడంతో అత్త,మామ ఇతర కుటుంబ సభ్యులతో నేత్రావతికి కష్టాలు మొదలయ్యాయి.ఆస్తిలో ఎలాంటి వాటాల ఇవ్వము. ఆఖరికి ఉన్న ఇంటి నీ కూడా ఖాళీ చేయించి ఇంటికి తాళాలు వేశారు. దీంతో ఎన్నో కష్టాలు ఎదుర్కొని తమకు న్యాయం చేయాలని లేపాక్షి పోలీస్ స్టేషన్ కి వెళ్తే అక్కడ ఎలాంటి న్యాయం జరిగాక పోవడంతో ఆఖరికి ఆమె దీనగాతను మొదట సూర్య పత్రికలో ప్రచురించడం జరిగింది అనంతరం వివిధ పత్రికల్లో ప్రచురితమైంది.భర్త కుటుంబ సభ్యుల వల్ల ఆమె ఎదుర్కొంటున్న సమస్యలను సూర్య దినపత్రికలో సిరి వరం గ్రామ సర్పంచ్ కుటుంబంలో ఆస్తి తగాదాలు భర్త మృతితో మహిళా సర్పంచుకు. పిల్లలకు కష్టాలు. ఆఖరికి ఇంటికి తాళాలు వేసి బయటికి గెంటేసిన కథనాన్ని ప్రచురించడంజరిగింది. అయితే పోలీసులు ఏం మాత్రం స్పందించకపోయినప్పటికీ లేపాక్షి మండల తాసిల్దార్ సౌభాగ్య లక్ష్మి స్పందించి మహిళా సర్పంచ్ పడుతున్న కష్టాల గురించి విచారం చేసి నివేదిక అందించాలని స్థానిక వీఆర్వో సుదర్శన్ కు ఆదేశాలు జారీ చేశారు. శనివారం వీఆర్వో సుదర్శన్,గ్రామ పెద్దల సమక్షంలో సర్పంచ్ నేత్రావతి. ఆమె అత్త మామ వారి కుటుంబ సభ్యులతోపూర్వపరాలు విచారణ చేపట్టారు. సర్పంచ్ నేత్రావతి సమస్యకు పరిష్కారం చూపుతామని ఆమె కుటుంబ సభ్యులు ముందుకు రావడంతో వీఆర్వో సమక్షంలో ఇంటికి వేసిన తాళాలు తొలగించి ఆమె కుటుంబ సభ్యులను గృహప్రవేశం గావించారు .ఇంటితోపాటు ఇతర ఆస్తిలో కూడా వాటాలిస్తామని అంగీకరించడంతో సమస్య సద్దుమణిగిందని చెప్పవచ్చు. దీంతో సర్పంచ్ నేత్రావతి ఆమె కుమార్తెలు హర్షం వ్యక్తం చేస్తూ తన కష్టాలు గూర్చి పత్రికల్లో ప్రచురించడం వల్ల తనకు ఎంతగానో ఊరట లభించిందని కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు ఉన్నత చదువుతోనే ఉజ్వల భవిష్యత్



**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశానికి ముఖ్య అతిథులుగా నార్పల గ్రామ పంచాయితీ సర్పంచ్ మన్నీల సుప్రియ,పాఠశాల కమిటి చైర్మన్ రవి కుమార్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రవి కుమార్ మాట్లాడుతూ మన పిల్లలు మన పాఠశాల ఆవరణంలో ఆనందంగా గడుపుతూ వారి విద్యా వికాసం,వివిధ అంశాలలో వారి అభివృద్ధిని ఉపాధ్యాయులతో చర్చించటానికి ఇది ఒక సదావకాశమని తెలియజేశారు.

నార్పల ఎస్ఐ సాగర్ మాట్లాడుతూ విద్యార్థులపై ఇంటర్నెట్, సెల్ ఫోన్, గాడ్జెట్స్ వలన దుష్ఫలితాలు వాటి పర్యావసా నాలు , సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత కుమారి మాట్లాడుతూ విద్యార్థుల హాజరు, వారి అభ్యసన సామర్థ్యాలు, మౌలిక సదుపాయాలు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర, ఆటలు క్రీడలు క్రమశిక్షణ, రాబోయే రెండేళ్లలో పాఠశాల సాధించనున్న ఫలితాలు చేరుకోనున్న లక్ష్యాలు గురించి తెలియజేశారు. తదుపరి తల్లులకు రంగోలి పోటీలు తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీలను నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వేదాంతం నాగరత్నమ్మ ,తహశీల్దారు, ఎంపిడిఓ, ఎస్ఐ సాగర్ , మహిళా కానిస్టేబుల్, దాతలు గ్రీన్ ఆర్మీ డిస్కవర్ అనిల్ ,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ వద్దు బ్రోపై అవగాహన

## - విద్యార్థులకు మంచి చదువుతోనే మంచి భవిష్యత్ - డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం...



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల సీఐ కౌలుట్లయ్య ఆధ్వర్యంలో శింగనమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ " పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడంతో పాటు డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదం చేశారు.డ్రగ్స్ సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ 1972 నెంబరుకు తెలియజేయాలని వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని సమిష్టి కృషితో డ్రగ్స్ ను పారదోలుదామని పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు శింగనమల జెడ్పీహెచ్ పాఠశాలలో మెగా టీచర్స్ పేరెంట్ మీటింగు కు సీఐ ముఖ్య అతిథిగా పాల్గొని డ్రగ్స్ వద్దు బ్రో పై అవగాహన చేశారు. శింగనమల ఎస్ఐ శరత్ చంద్ర మరియు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ పాఠశాల విద్యార్థులకు యాంటీ డ్రగ్ అవేర్నెస్ పై అవగాహన చేశారు. ఈసందర్భంగా శింగనమల సీఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ డ్రగ్స్ వద్దు బ్రో జీవితమే ముఖ్యం అంటూ మండల అధికారుల ఆధ్వర్యంలో విద్యార్థులతో ప్రమాణం చేయించారు. గంజాయి,మత్తు పదార్థాలు వాడటం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాదు ప్రాణాపాయం తలెత్తి జీవితాలు నాశనమవుతాయన్నారు. మత్తు పదార్థాల జోలికెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. తనపై నియంత్రణ కోల్పోయి విచక్షణారహితంగా ప్రవర్తించేలా చేస్తుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్ల రాదని ఆయన తెలియజేశారు.విద్యార్థులు బాగచదివితే మంచి భవిష్యత్ వుం టుందని తెలియజేశారు.ప్రజల జీవితాలు, ఆరోగ్యాలతో చెలగాటమాడే గంజాయిను సమిష్టిగా నిరోధించాలన్నారు. ముఖ్యంగా యువత మేల్కొని గంజాయి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. డ్రగ్స్ వాడే విద్యార్థులలో ఉన్నట్లుండి లక్షణాలులో మార్పులు మనం గమనించవచ్చున్నారు. ఒంటరిగా ఉండటం, డిఫరెంట్ గా ప్రవర్తించడం , తదితర లక్షణాలు అగుపిస్తాయన్నారు.బంగారు భవిష్యత్తుకు, శారీరక, మానసిక, నైతిక వికాసానికి పాటుపడదామని ప్రతిజ్ఞ చేయించారు.

# రాప్తాడు ప్రభుత్వ ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా మారుస్తాం..

**-ఎమ్మెల్యే పరిటాల సునీత**
**-జాతీయ రహదారి పక్కనే ఉండటం వల్ల ఇది ఎంతో మందికి ఉపయోగపడుతుంది**
**-ఫ్లోరైడ్ బారిన పడకుండా వాటర్ ప్లాంట్లు తీసుకొస్తామని హామీ**




**చెన్నేకొత్తపల్లి :మేజర్ న్యూస్** రాప్తాడు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని.. మోడల్ ఆసుపత్రిగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. జాతీయ ఫ్లోరోసిస్ నివారణ మరియు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా రాప్తాడులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలో తొలిసారిగా ప్రభుత్వం తరఫున వృద్ధులకు, వికలాంగులకు చేతి కర్రలు, వాకర్స్, నడుము, మెడ బెల్టులు అందజేశారు. పరిటాల సునీత స్వయంగా వాటిని అందజేసి వారితో నడిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఉమ్మడి జిల్లాలో తొలిసారిగా రాప్తాడులోనే హెల్త్ క్యాంపులు నిర్వహించి వృద్ధులకు, వికలాంగులకు ఎంతో సాయం అందించామని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ఉమ్మడి జిల్లాలో తొలిసారిగా రాప్తాడు నియోజకవర్గంలో వృద్ధులకు, వికలాంగులకు వాకింగ్ స్టిక్స్, వాకర్స్, నడుము, మెడ బెల్టులు అందిస్తున్నట్లు చెప్పారు. రాప్తాడు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ విషయాన్ని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని.. ఆయన్ని కూడా ఇక్కడికి ఒకసారి తీసుకొస్తామని చెప్పారు. మరోవైపు ప్రభుత్వానికి సంబంధించిన 108 వాహనాలు ఇక్కడ వృథాగా పడి ఉన్నాయని... వాటిని ఆటోనగర్ కు తరలించి మరమ్మతులు చేస్తే... ఉపయోగపడతాయని ఆమె సూచించారు. గతంలో ఇక్కడ ఫ్లోరైడ్ ఉన్న కారణంగా రాప్తాడు నియోజకవర్గంలో ఎక్కువగా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ తరఫున మినరల్ వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేశామన్నారు. కానీ గత ప్రభుత్వంలో వాటిని మూసి వేయించారన్నారు. ఇప్పుడు మరోసారి వాటిని తిరిగి ప్రారంభించి ఫ్లోరైడ్ బారిన పడకుండా ప్రతి ఒక్కరికీ మినరల్ వాటర్ అందిస్తామని పరిటాల సునీత తెలిపారు.

## పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ స్పెషల్ మేళాపై ర్యాలీ



**ధర్మవరం మేజర్ న్యూస్:** జిల్లాలోని ప్రతి పోస్టాఫీసులో ఈనెల 11,12 తేదీలలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, రూరల్ పోస్టల్ఫ్ ఇన్సూరెన్సు స్పెషల్ మేళాను నిర్వహించడం జరుగుతుందని హిందూపురం పోస్టల్ సూపరింటెండెంట్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం పోస్టల్ అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం ఆర్పిఎలని 1995 సం వత్సరంలో ప్రవేశపెట్టారన్నారు. ఈ పాలసీని 19 నుంచి 55 సంవత్సరాల వయస్సుగల వారు పొందవచ్చన్నారు. కనీసం రూ.10వేల నుంచి రూ.10లక్షల వరకు తీసుకోవచ్చన్నారు. గ్రామీణప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలందరూ ఈ పాలసీని తీసుకోవడానికి అర్హులన్నారు. ఇన్సూరెన్సు కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహించడంజరుగుతుందని, కావున వాటికి భద్రత కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐపీఓ రాజేశ్, పోస్టుమాస్టర్ సంతోష్ అసిస్టెంట్ పోస్టాస్టర్ మణికంఠ సిబ్బంది బుడ్డన్న పాల్గొన్నారు.

## పరిటాల వీరాభిమాని అనారోగ్యంతో మృతి..

**-తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్..**



**రామగిరి మేజర్ న్యూస్:** పరిటాల కుటుంబం, తెలుగుదేశం పార్టీ వీరాభిమాని తుమ్మల సత్య మరణంపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విజయవాడకు చెందిన సత్య అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకున్న పరిటాల సునీత, శ్రీరామ్ తమ నివాసంలో సంతాప సభ నిర్వహించారు. సత్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సత్యతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సత్య తమను అభిమానించే వ్యక్తిగా మాత్రమే తాము చూడలేదని.. ఆయన మా కుటుంబ సభ్యుడిలా భావించామన్నారు. అలాంటి వ్యక్తి మరణించడం చాలా బాధగా ఉందని.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు..

# సమిష్టి కృషితో డ్రగ్స్‌పై ఉక్కుపాదం

**-పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్పీ రత్న**



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** మనందరి సమిష్టికృషితో డ్రగ్స్ మహమ్మారిపై ఉక్కుపాదం మోపుదామని సత్యసాయిజిల్లా ఎస్పీవి. రత్న పిలుపు నిచ్చారు. శనివారం పట్టణంలోని బీఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నతపాఠశాలలో మెగా టీచర్స్ పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్పీ రత్న పాల్గొన్నారు. అంతకుమునుపు స్థానికపోలీసుల ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన డ్రగ్స్, ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలపై పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలు, విద్యార్థుల పెడదోవనపై ఉపాధ్యాయులతో కలిసి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మ ఖ్యంగా యువత గంజాయికి అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడైనా గంజాయిసాగు, అక్రమరవాణా,విక్రయాలులేదా వినియోగం జరుగుతున్న టోల్ ఫ్రీ నెంబరు 1976కు సమాచారం అందించాలని ఆమె కోరారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం అటు తల్లిదండ్రులు, ఇటు ఉ పాధ్యాయులు తమవంతు పాత్ర పోషిస్తే విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందించి తద్వారా ఉన్నతమైన శిఖరాలను అందుకోవడానికి వీలుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, ఎంఈఓలు గోపాలానాయక్, రాజేశ్వరి, పాఠశాల హెచ్ఎంలు రాంప్రసాద్,ఉమాపతి, ఎస్బీ సీఐ బాలసుబ్రమణ్యంరెడ్డి, ఎస్ బి. ఎస్ ఐ ప్రదీప్ కుమార్,టూటౌన్ సీఐ రెడ్డప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ కస్తూరి రంగనాథ స్వామి దేవాలయ నిర్మాణానికి రూ.50వేలు విరాళం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని వానవోలు గ్రామంలో వెలసిన అతి పురాతనమైన శ్రీ కస్తూరి రంగనాథ స్వామి దేవాలయం పునర్నిర్మాణానికి శ్రీ రంగనాథ స్వామి భజన బృందం సభ్యులు శంకరప్ప స్వామి, నరసింహప్ప, శ్రీనివాసులు, లక్ష్మీ దేవమ్మ, దండోరా నారాయణ, బాబు ఇతర భజన బృంద సభ్యులు 50116 రూపాయలు విరాళం ఆలయ పూజారి కమిటీ సభ్యులకి అందజేశారు. అలాగే మామిడికాయలపల్లి గ్రామస్తులైన ఆదినారాయణప్ప కుమారుడైన గంగరాజు తన వంతు సహాయంగా 50116 రూపాయలు విరాళం కమిటీ సభ్యులకి అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకి స్వామివారి కృప కటాక్షములు ఉండాలని, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీల పార్టీ తెలుగుదేశం పార్టీ..

**-అభివృద్ధితో అన్ని వర్గాలకు సమన్యాయం**
**-ఉప్పర సగర, భగీరథ కళ్యాణ మండప భూమి పూజలో మంత్రి సవిత**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** బీసీలకు రాజ్యాధికారాన్ని కట్టబెట్టినది తెలుగుదేశం పార్టీ అని, బీసీలకు సమన్యాయం పాటించింది కూడా తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఉప్పర సగర భగీరథ కులస్తుల కళ్యాణ మండప భూమి పూజలో ఆమె హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ బీసీలకు వెన్నుదన్నుగా నిలిచిన పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు. తమ అధినేత చంద్రబాబు రాష్ట్ర బడ్జెట్లో ఏకంగా 30 వేల కోట్ల బీసీల అభివృద్ధి కోసం కేటాయించడం జరిగిందన్నారు. సోమందపల్లి మండల వ్యాప్తంగా సిసి రోడ్లు, డ్రైనేజీలకు సుమారు 5 కోట్ల పనులు ప్రారంభించామనివాటిలో సగానికి పైగా పూర్తి కావడం జరిగింది అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 30 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి అమలు పరుస్తున్నామన్నారు. సుమారు రూ.80లక్షల నిధులతో ఉప్పర సగర కులస్తుల కళ్యాణ మండపం నిర్మాణం ఏర్పాటు కావడం ఎంపీ బీకే పార్థసారథి చొరవతో సాధ్యమైందన్నారు. తన వంతు సాయంగా భగీరథ కల్యాణ మండప నిర్మాణానికి తన తండ్రి మాజీ మంత్రి ఎస్. రామచంద్రారెడ్డి గుర్తుగా ఐదు లక్షలు వ్యక్తిగతంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతేకాక కళ్యాణ మండపానికి తారు సిమెంట్ రోడ్డు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉప్పర కులస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పలు పాఠశాలల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రెడ్డిచెరువుపల్లి పంచాయితీ వడ్డిపల్లి గ్రామం ఎంపిపిఎస్ స్కూల్ మరియు రెడ్డిచెరువుపల్లి ఎంపియు పిఎస్ పాఠశాలలలో పేరెంట్స్ అండ్ టీచర్స్ మెగా మీటింగ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు మాజీ సర్పంచ్ నిడిమామిడప్ప, స్టోర్ డీలర్ రమణ, స్కూల్ చైర్మన్ గోవర్ధన్, వైస్ చైర్మన్ ఎంఐ వెంకటేష్, చైర్మన్ శైలజ, అంజి, నరసింహ మూర్తి, పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.



## విద్యుత్ సబ్ స్టేషన్‌కు భూమి పూజ చేసిన మంత్రి సవితమ్మ

**-ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ పార్థసారథి**



**రొద్దం, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం దొడగట్ట నందు 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రంకు భూమి పూజ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ పార్థసారథి హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ ద్వారా సుమారు 6 గ్రామాలలో గల 1,550 గృహ మరియు వాణిజ్య మరియు 650 వ్యయసాయ విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన మరియు అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా చేయడానికి వీలు అవుతుందని ఈ నూతన 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రం 5ఎంవిఎ సామర్థ్యం తో సుమారు 2.5 కోట్ల రూపాయల ఖర్చుతో 100 రోజుల లోపల పని పూర్తి అవడానికి ప్రణాళిక సిద్ధం చేశాం అంతేకాకుండా, దొడగట్ట పరిసర ప్రాంతాలలో గల సుమారు 6 గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం వీలు అవుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ సురేంద్ర, డిఇ భూపతి విద్యుత్ శాఖ మండల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలకు సత్యసాయి విదేశీ భక్తుల చేయూత



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి శ్రీ వాణి బ్లోసమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్యసాయి భక్తులైన విదేశీ మహిళల చేయూతతో పేద మహిళలకు నిత్యవసర సరుకులను అందజేశారు. బాలికల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు ప్రసాదాలు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుక్కపట్నం గ్రామానికి చెందిన 51 మంది నిరు పేద మహిళలకు కందిపప్పు, వంటనూనె, చక్కెర ,బెల్లం, గోధుమపిండి, వేరుశెనగ విత్తనాలు, నిత్యవసర సరుకులను అందజేశారు. అంతకుమునుపు శ్రీ సత్య సాయి భజన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో విదేశీ మహిళలు విద్యార్థులు చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాణి శ్రీనివాస్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిగ్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు తల్లిదండ్రులకు బహుమతులు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి ఉన్నత పాఠశాలలో బిగ్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వారు తల్లిదండ్రుల కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతులు మీదుగా శనివారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నెల నెల బహుమతులను ప్రధానం చేస్తారు ఇదే క్రమంలో సెప్టెంబర్ అక్టోబర్ నెలలకు సంబంధించి, విద్యార్థులకు స్వెటర్లు, స్టేషనరీ సామాగ్రి, అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు పలు పోటీలను నిర్వహించి నిత్యవసర సరుకులను వారికి సైతం అంద జేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రమామని, చెన్న కృష్ణారెడ్డి గోపాల్ రావు, సోమశేఖర్ రాజు ,రామమూర్తి ,సుగుణమ్మ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు తోడ్పాటు అందించాలి

## – ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి , కేజీబీవీ విద్యాలయ ఎస్ఓ శిల్ప



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : తల్లిదండ్రులు విద్యార్థులకు విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, కేజీబీవీ విద్యాలయ ఎస్ఓ శిల్ప అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక కేజీబీవీ విద్యాలయంలో శనివారం తల్లిదండ్రులు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమావేశంలో తల్లిదండ్రులు, విద్యార్థులు ఆట పోటీలతో నిర్వహించారు. అంతరం విద్యార్థులకు పోటీల ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సమావేశా నికి విద్యాలయ ఎస్ఓ నాయకుల శిల్ప అధ్యక్షతన, స్థానిక ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ బోధన సిబ్బంది సురేఖ, తారా దేవి, పద్మజ, గిరిజ, కవిత, సులోచన, కేశమ్మ, వరలక్ష్మి, సిబ్బంది ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# సోమలాపురం ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

## సమావేశంలో పాల్గొన్న తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు కురుబ శంకర్

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని సోమలాపురం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు విజయశాంతి అధ్యక్షతన శనివారం తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెదేపా నాయకుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కురుబ శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యను రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగల తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం నిర్వహించడం కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఏ ప్రభుత్వం చెయ్యని పనిని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక పండుగలా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. విద్యాభివృద్ధికి విద్యార్థులు తోడ్పాటు నుంచి ఉన్నత స్థాయికి శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ గంగిరెడ్డి, వైస్ చైర్మన్ అశ్విని, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడమే లక్ష్యం : ఎమ్మెల్యే

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అవరోదించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలోని కమ్మ గుట్టపల్లి పాఠశాల నందు శనివారం పిల్లల తల్లిదండ్రులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ముందుగా తల్లి దండ్రులు, ఉపాధ్యా యుల ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి హెడ్మాస్టర్ ప్రతాప్ స్కూల్ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. విద్యార్థులు ఎమ్మెల్యే పై పూల వర్షం కురిపిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ మన పిల్లల్ని మంచి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత పిల్లల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయు లపై ఉందన్నారు. నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం విపరీతంగా పెరగడం వల్ల మానవతా విలువలు బాగా లోపిస్తున్నా యని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మొబైల్ ను విపరీ తంగా వాడకం వల్ల మనిషికి మంచి కంటే చెడు ఎక్కువగా జరుగుతోం దన్నారు. దీనివల్ల ప్రతి మనిషికి అత్యంత ప్రమాదకం గా మారిం దన్నారు. మన పిల్లలు సక్రమమైన మార్గంలో నడవాలంటే తల్లిదండ్రులు తమ బాధ్యతలు గుర్తించి కుటుంబం మధ్య ఎక్కువ సమయం గడిపే విధంగా చూడాలన్నారు. తల్లిదండ్రులు పని ఒత్తిడిలో ఉండి తమ పిల్లల పట్ల శ్రద్ధ పెట్టకుండా వదిలేస్తే పిల్లల భవిష్యత్తు



అంధకారంలోకి నెట్టేసినవారమవుతామన్నారు. ప్రభుత్వ పాఠశాల లను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు రోజు మధ్యాహ్నం మంచి పౌష్టికఆహారాన్ని అందిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ మంచి ప్రభుత్వాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ,మంత్రి నారా లోకేష్ చేస్తున్న ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాలను ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తప్పనిసరిగా గుర్తుపెట్టుకుని మనస్ఫూర్తిగా ఆదరించాలని ఎమ్మెల్యే కోరారు. పాఠశాలలో ప్రగతి సాధించడం విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్టు కార్డులను ఎమ్మెల్యే కందికుంట చేతుల మీదుగా అందజేశారు. విద్య వల్ల జరిగే మంచి , మరియు సెల్ వాడకం వల్ల జరిగే నష్టం పై విద్యార్థులచే నిర్వహించిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన స్కూల్ కమిటీ చెర్మన్ ,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండలం చందకచర్ల గ్రామం లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ సర్పంచ్ రాధమ్మ ఆంజనేయులు శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి పథకం సూపర్వైజర్ కిష్టప్ప నరసింహారెడ్డి. మారుతి, కొత్తలం పాండు రామంజి సాయిరాం మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు చంద్రకళ మరియు ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడికి విచ్చేసిన తల్లిదండ్రులకు పలు విషయాల గురించి అవగాహన కలిగించి వివరించడం జరిగినది.

# పత్తి సరోజమ్మ మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజక వర్గ జనసేన ఇన్చార్జి పత్తి చంద్రశేఖర్ మాతృమూర్తి పత్తి సరోజమ్మ మృతదేహానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నివాళు లర్పించారు. శనివారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అనంతపురంలోని పత్తి చంద్రశేఖర్ స్వగృహానికి వెళ్లి ఆయన తల్లి భౌతికకాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. శోకసంద్రంలో ఉన్న పత్తి చంద్రశేఖర్ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు. హిందూపురం పార్లమెంట్ సభ్యులు డీకే పార్థసారథి ఆయన తల్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పత్తి చంద్రశేఖర్ను వీరితోపాటు పుట్టపర్తి నియోజకవర్గం నుండి జనసేన టిడిపి నాయకులు ముఖ్యులు ఆమె పార్తివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు ముద్దుపాటి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి ఉన్నత పాఠశాలలో బిగ్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వారు తల్లిదండ్రులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతులు మీదుగా శనివారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నెల నెల బహుమతులను ప్రధానం చేస్తారు ఇదే క్రమంలో సెప్టెంబర్ అక్టోబర్ నెలలకు సంబంధించి, విద్యార్థులకు స్వెటర్లు, స్టేషనరీ సామాగ్రి, అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు పలు పోటీలను నిర్వహించి నిత్యవసర సరుకులను వారికి సైతం అంద జేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రమామని, చెన్న కృష్ణారెడ్డి గోపాల్ రావు, సోమశేఖర్ రాజు ,రామమూర్తి ,సుగుణమ్మ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ మీటింగ్‌కు ఘన స్వాగతం



మడకశిర మేజర్ న్యూస్:పట్టణ పరిధిలో గల చీపులేటి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల యందు నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్ కు ఘన స్వాగతం పలికిన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు. ఈ సమావేశానికి హాజరైన విద్యార్థుల తల్లులకు ఉపాధ్యాయులు ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగినది. అనంతరంఉపాధ్యాయుల చేతుల మీదుగా ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థుల తల్లులకు బహుమానాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన చీపులేటి గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు. పాల్గొన్నారు.

# వైభవంగా మెగా పేరెంట్స్ డే..

అగలి మేజర్ న్యూస్: మండలంలోని అగలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, ఇనగలూరు, ఇరిగేపల్లి,పి.బాడిగెర పాఠశాలలో శనివారం మెగా పేరెంట్స్ డే సమావేశంను తల్లిదండ్రులతో కలిసి ఉపాధ్యాయులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అ గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 100 మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లల తల్లులకు ముగ్గుల పోటీలు, తండ్రులకు తాడు లాగే ఆటలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తరగతిల వారీగా తల్లిదండ్రుల సమావేశపరిచి పిల్లల హోలీ స్టిక్ రిపోర్టును అందజేయడం జరిగిందన్నారు. పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జెడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ విద్యావ్యవస్థలో మార్పులు చేయడానికి ప్రభుత్వం కృషి



చేస్తుందని తెలిపారు. విద్యార్థుల ప్రవర్తన పట్ల తల్లిదండ్రులు దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం తమ పిల్లలతో కలిసి తల్లిదండ్రులు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వరదరాజు,సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, కమిటీ చైర్మన్ రాజమ్మ,వైస్ చైర్మన్ లక్ష్మీనరసప్ప తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్య ఉంటే సమాజంలో ఏదైనా సాధించవచ్చు : జాయింట్ కలెక్టర్

**– దూరంగా ఉండి తల్లిదండ్రులను గౌరవించినప్పుడే విలువ ఉంటుంది. పుట్టపర్తి డీఎస్పి విజయ్ కుమార్..**

**– విద్యార్థుల.. తల్లిదండ్రుల సమ్మేళన కార్యక్రమంలో వక్తల పిలుపు**

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** సమాజంలో విద్యకు ఉన్న ప్రాధాన్యత మరి దేనికి విద్య ఉంటే అనుకున్న లక్ష్యాన్ని సాధించవ చ్చునని సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. అదే విధంగా విద్యార్థులు యువత చెడు అల వాట్లకు దూరంగా ఉండి మంచి సమా జంలో విద్యను అభ్యసిస్తే అటువంటి వారు దేనినైనా సాధిస్తారని పుట్టపర్తి డి.ఎస్.పి విజయ్ కుమార్ విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్ర మంలో భాగంగా పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వ హిస్తున్న పాఠశాలల్లో విద్యార్థులు తల్లి దండ్రులతో సమా వేశాలు నిర్వహించి పాఠశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన సలహాలు సూచన లతో పాటు విద్య ప్రాధాన్యత గురించి తెలియజేయాలన్న సంకల్పముతో ఈ కార్యక్రమాన్ని జరుగుతుందన్నారు. శనివారం మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో అయ్యా స్కూల్ కమిటీల చైర్మెన్లు ప్రధానోపా ధ్యాయుల, ఉపాధ్యా యులతో కలిసిస మావేశాలు నిర్వ హించడం జరిగింది. ఈ సమావేశానికి సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ జిల్లా పరిషత్ ఉన్నత నల్లమాడ పాఠశాల లో నిర్వహించిన



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగానే వారు మాట్లాడుతూ ఇటీవల పాఠశాలల్లో అనేక సంఘటనలు జరుగుతున్నాయని అలాంటి వాటికి విద్యార్థులు యువత దూరంగా ఉండాలన్నారు. చెడు వ్యసనాల పట్ల దూరంగా ఉండి విద్య పట్ల మొగ్గు చూపినప్పుడే వారి ఆశయాలకు అడు గులు పడినట్లు అవుతుందన్నారు. అంతేకాకుండా ముందు చూపుతో ఆలోచన చేసి భవిష్యత్తు కోసం పునాదులు వేసుకున్న వారే అన్ని రంగాలలో ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంటుంద న్నారు. తల్లిదండ్రుల సైతం తమ పిల్లల ప్రవర్తన పట్ల ఒకవైపు చూడాల్సిన బాధ్యత ఉందని అదేవి ధంగా సెల్ ఫోన్లు విద్యార్థులు అధికంగా వాడుతు న్నారని వీటి వలన లాభాల కన్నా నష్టాలే అధికంగా ఉన్నాయని విద్యార్థులకు సెల్ ఫోన్లు కు దూరంగా ఉంచి చదువు పైన ధ్యాస కల్పించే విధంగా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు కొంత మంది గుట్కా సిగరెట్ పాన్ మసాలాలు మద్యం వంటి వాటికి అలవాటు పడి వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని చిన్న వయసులోనే వీటికి అలవాటు పడటం వలన అనేక రోగాలకు గురి అయ్యి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వివరించారు. అదే విధంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యా లయంలో విద్యార్థినిల తల్లిదండ్రులకు ఆటల పోటీలు రంగవల్లి తాడు లాగుట ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల తల్లిదం డ్రులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహ సిల్దార్ రంగ నాయకులు, మండల విద్యాశాఖ అధికారులు వేమ నారాయణ, సురేష్ బాబు, సిఐ నరేందర్ రెడ్డి, ప్రధానోపా ధ్యాయులు భాస్కర్ రెడ్డి, కస్తూర్బా గాంధీ పాఠశాల ఇంచార్జ్ శోభారాణి, ఆశ్రమ పాఠశాల సతీష్ సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు నాగేంద్ర బాబు, అన్ని పాఠశా లలను ఘనంగా నిర్వహిం చారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు

# విద్యాభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది

**– చంద్రబాబు ప్రభుత్వం విద్యకు పెద్దపీట – ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**నల్లమాడ, మేజర్ న్యూస్:** విద్యాభివృద్ధిని గత వైసిపి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిం దని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విమర్శించారు. నల్లమాడ మండలం రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు విద్యార్థులు ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విద్యాభి వృద్ధికి పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం విద్యాసంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో అత్యధికంగా 29904 కోట్లను బడ్జెట్ కేటాయించి విద్యకు పెద్ద పీట వేసిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్య మంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ బాబు పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాల లకు సక్రమంగా పంపించి వారి ఉజ్వల భవిష్యత్తుకు తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. ఎంత పని ఒత్తిడి ఉన్నా



కుటుంబ కోసం పిల్లల కోసం ఎక్కువ సేపు వారి వద్ద గడపాలని తల్లిదం డ్రులకు సూచించారు. చదువుపై విద్యార్థులకు ఆసక్తి నెలకొనేలా ప్రభుత్వ ఉపాధ్యాయులు బోధన సాగించాలని సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థులు ప్రభుత్వ ఉపాధ్యాయులు తో సమన్వయం చేసుకొని ఎలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించి ఒక గొప్ప సంప్రదాయానికి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో నడిచి తమ జీవితాలకు ఉజ్జల భవిష్యత్తును ఏర్పాటు చేసుకో వాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన తల్లిదండ్రులు విద్యార్థులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం విద్యా ర్థులతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రెడ్డి ,సీఐ నరేందర్ రెడ్డి, ఉత్తమ అవార్డు పొందిన ఉపాధ్యా యుడు యాసిన్ ను శాలువాతో సన్మా నించి సత్కరించారు. అంతకు ముందు రెడ్డిపల్లి గురుకుల బాలికల వసతి పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు ఈ కార్య క్రమంలో గురుకుల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, రెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు జంషీద్ భాష ,స్కూల్ కమిటీ చైర్మన్ ప్రసాద్ ,ఎంఈఓ సురేష్ కుమార్ ,వేమ నారాయణ, మండల కన్వీనర్ మైలే శంకర్ ,గ్రామస్తులు రెడ్డిపల్లి నాయుడు , ఉపాధ్యాయురాళ్లు శివ లక్ష్మీదేవి, నాగ మహేశ్వరి కళావతి జ్యోతి ఉపాధ్యా యులు లక్ష్మన్న డాక్టర్ గణేష్ నాయక్ ,బాబు నాయక్ , నారాయణ స్వామి,రమణ, మనీ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ పోటీలకు మంగళకర విద్యార్థి ఎంపిక

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : తమిళనాడు రాష్ట్రంలోని మద్రాస్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హాకీ టోర్నమెంట్లో కు మంగళకర విద్యార్థి ఎంపికయ్యారు. పుట్టపర్తి మండలం జగరాజుపల్లి లోని మంగళకర డిగ్రీ కళాశాలలో బి.కాం. ద్వితీయ సంవత్సరం చదువుచున్న %వీ%. సాయి విజేష్ ఈ నెల డిశంబరు 12 నుండి



16 వరకు తమిళనాడు రాష్ట్రంలోని మద్రాస్ యూనివర్శిటీలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ హాకీ టోర్నమెంట్ కు ఎస్.కె యూనివర్శిటి జట్టుకు తరఫున విద్యార్థి ఎంపికయ్యారు. ఈ విద్యార్థి ఎంపిక పట్ల మంగళకర విద్యా సంస్థల మేనేజింగ్ ట్రస్ట్ సురేష్ కుమార్ , ఎగ్జిక్యూటివ్ ట్రస్టు ఆర్యప్రకాష్, ఏ ఓ జయచంద్ర రెడ్డి, మంగళకర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు అధ్యాపక బృందం పీ డి శ్రీని వాసులు అభినందించారు.

# 'మెగా పీటీఎం'తో విద్యా ప్రమాణాలు మెరుగు : మంత్రి సవిత

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్( మెగా పీటీఎం)తో విద్యా ప్రమాణాలు మరింత మెరుగవుతాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖా మంత్రి ఎస్.సవిత తెలిపారు. దేశంలో ప్రప్రథమంగా, భారీ ఎత్తున మెగా పీటీఎంను రాష్ట్రంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. హిందూపురంలోని టేకులోడు ఎంజేపీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్లో శనివారం మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేశ్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా మెగా పీటీఎంను నిర్వహిస్తున్నామన్నారు. ఇటువంటి సమావేశం నిర్వహించడం దేశంలో మొట్టమొదటిసారన్నారు. ఈ సమావేశం ముఖ్యోద్దేశం విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడమేనన్నారు. అటు



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యార్థుల విద్యా ప్రగతిని మరింత పెంచడానికి ఈ సమావేశం ద్వారా వీలుకలుగుతుందన్నారు. ఇటువంటి సమావేశాలు నెలకొకసారి నిర్వహించుకోవాలని, దీనివల్ల తమ పిల్లల చదువుతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ల నిర్వహణా తీరు తల్లిదండ్రులు ప్రత్యక్షంగా తెలుసుకోగలుగుతారన్నారు. గత అయిదేళ్ల వైసీపీ పాలనలో విద్యా వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. ఎ విద్యార్థుల డైట్ బిల్లులు, కాస్మోటిక్ బిల్లులు కూడా చెల్లించలేదన్నారు. బీసీ బిడ్డలు, పేద విద్యార్థులు చదువుకోవడం జగన్ కు ఇష్టంలేదన్నారు. దీంతో ప్రభుత్వ విద్య పూర్తిగా నిర్వీర్యమైపోయిందన్నారు.

టీడీపీతోనే ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యం : విద్యతోనే బీసీలు అభివృద్ధి చెందుతారని భావించిన అన్న ఎన్టీఆర్ ...రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు శ్రీకారం చుట్టారని మంత్రి సవిత తెలిపారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు హాస్టళ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. లేపాక్షి ఎంజేపీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ప్రహరీ నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేశామన్నారు. టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధి చెందుతోందన్నారు.

**ఇదిగో నా నెంబర్... సమస్యలుంటే చెప్పండి - మంత్రి సవిత :** విద్యార్థినులు సమస్యలను భయపడకూడదని, వాటిని ధైర్యంగా ఎదుర్కొనప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకుంటామని మంత్రి సవిత తెలిపారు. తన ఫోన్ నెంబర్ నోట్ చేసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులకు మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు బడుగుల బాంధవుడు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప,ఎంజేపీ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థినుల తల్లిదండ్రులు, పలువురు ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు మండల కన్వీనర్ రంగారెడ్డి నందీశప్ప, బేకరీ గంగాధర్ , గంగాధర్ , స్కూల్ చైర్మన్ పవిత్ర మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు కరెంట్ పాపన్న తదితరులు పాల్గొన్నారు.

# విలువైన రాజకీయాలు చేశా..

**-40ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు మాట తప్పలేదు**
**-కొందరు కావాలని పెనుగొండ నియోజకవర్గంలో చిచ్చు పెడుతున్నారు**
**-తాటతీస్తా... బెదిరేది లేదు, తగ్గేది లేదు...**
**వ్యతిరేక శక్తులపై -హిందూపురం ఎంపీ బికె పార్థసారథి ఫైర్**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** 40ఏళ్ల రాజకీయ జీవితంలో విలువలతో కూడిన రాజకీయాలు చేయడం తన నైజమని, మాట ఇస్తే మాట మీదనిలబడే వ్యక్తి పార్థసారథిని పార్టీ వ్యతిరేక శక్తులపై హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి ఫైర్ అయ్యారు. శనివారం మండల కేంద్రంలో భగీరథ కళ్యాణ మండప భూమి పూజ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు సవితమ్మతో కలిసిపాల్గొన్నారు. ఎన్టీఆర్ సర్కిల్లో వారికి అపూర్వ ఘన స్వాగతం లభించింది. అక్కడ నుండి పాదయాత్రగా కొత్తపల్లి క్రాస్ లో ఉన్న భగీరథ విగ్రహం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అక్కమ్మ కొండ సమీపంలో సదర కులస్తుల కళ్యాణ మండప నిర్మాణంలో భూమి పూజలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో మచ్చలేని రాజకీయ నాయకుడిగా, సుదీర్ఘ రాజకీయ అనుభవంలో పెనుగొండ ప్రాంతంలో ఎంతోమంది నాయకులతో కలిసి పనిచేసిన అనుభవం తనకుందన్నారు. 1983 ప్రాంతంలో ఎస్ రామచంద్ర రెడ్డి, ఆ తరువాత పరిటాల రవీంద్ర, సునీతమ్మ లతో విలువైన రాజకీయాలు చేయడం జరిగిందన్నారు. కానీ 2024 ఎన్నికల అనంతరం తెలుగుదేశం పార్టీని భ్రష్టు పట్టించే రీతిలో కొందరు నాయకులు తయారు కావడం శోచనీయమన్నారు. వారి పబ్బం గడుపుకోవడానికి తనకు మంత్రి సవితకు మధ్య చిచ్చులు పెట్టి రాక్షసానందం పొందడానికి సిద్ధమయ్యారు అన్నారు. అటువంటి వారి పప్పులు ఉడకవని, ఖబర్దార్ తాటతీస్తా, మీ ఉనికి చాటుకోవాలంటే అది ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమైంది అన్న విషయం మరచి పార్టీకి నాయకులకు వెన్నుపోటు దారులుగా మారడం మీ నీచ సంస్కృతికి నిదర్శనం అన్నారు. ఇటీవల మంత్రి సవిత తన మధ్య చిచ్చులు పెడుతున్న కొందరు నాయకులకు ఒకటే చెబుతున్నా పార్టీకి వెన్నుదన్నుకార్యకర్తలు అటువంటి వారిపై సుపక్షంలోనే దాడులకు పాల్పడిన వారి అంతు చూడడానికి కూడా వెనుకాడనటు సొంత పార్టీ నేతలకు ఘాటైన సమాధానం ఇచ్చారు. మేమిద్దరం ఒకటైతే మీ పప్పులు ఉడకవు అని పార్టీ నాశనం చేయడానికి కంకణం కట్టుకుంటారా. 40ఏళ్లు పార్టీని కాపాడుకున్న, కార్యకర్తలను అభిమానులను కాపాడుకున్న, ఇక మీదట మేమిద్దరం ఒకటై, అభివృద్ధి చేసి చూపిస్తాం. మళ్లీ పుల్లలు పెట్టాలని చూస్తే తోలు తీస్తా ఖలేజ ఉన్న వాడిని, ఎవడికి భయపడను, గర్వంగా ఈ రోజు భూమి పూజ చేసా, నాడు శంకర్నారాయణకు భయపడలేదూ, వైసిపి కి భయపడలేదు. కార్యకర్తలను కాపాడుకున్న, తగ్గేదేలే ఇక అంటు ఎంపి బీకే పార్థసారథిఆవేశంగా ప్రసంగించారు. పెనుగొండ నియోజకవర్గం లో ఇప్పటికే కురుబా, వాల్మీకి కళ్యాణ మండపాలు ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 80 లక్షలతో సోమందేపల్లిలో ఉప్పర సగర కులస్తుల భగీరథ కళ్యాణ మండపం నిర్మాణాన్ని మరో ఆరు నెలల్లో పూర్తి చేస్తామని సబికుల అర్షధ్వారాల మధ్య ప్రకటించారు. కార్యక్రమంలో ఉప్పర కుల సంఘం అధ్యక్షులు రామచంద్ర, రాష్ట్ర ఉప్పర సగర డైరెక్టర్బోర్ గోపాల్,టిడిపి కన్వీనర్ సిద్ధ లింగప్ప, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు

# మెగా పేరెంట్స్ మీటింగ్‌కి అద్భుతమైన రీతిలో ప్రతిస్పందన



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కోరెవాండ్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నందు నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమానికి అద్భుతమైన రీతిలో ప్రతిస్పందన వచ్చింది. ఈ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు 80 మందికి పైగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మలసముద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ సువర్ణశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు అశోక్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి మరియు పిల్లల భవిష్యత్తు అనే అంశాలపై విద్యార్థుల తల్లిదండ్రులతో విస్తృతంగా చర్చించిన అనంతరం సర్పంచ్ పాఠశాల ప్రహరీ గోడ మరియు గేటును ఆవిష్కరించడం జరిగింది. మధ్యలో నిలిచిపోయిన ప్రహరీ గోడను నష్టాన్ని సైతం భరించి పూర్తిచేసి, పాఠశాల అభివృద్ధికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా వెన్నుదన్నుగా నిలుస్తున్న గ్రామ సర్పంచ్ గారిని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, రాధా, కృష్ణవేణి, కిషోర్ కుమార్, శ్రీదేవి మరియు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని ఒక పండుగలా జరుపుకున్నారు.

# మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆకస్మిక తనిఖీ

**-నాలుగు కేసులు నమోదు**
**-రూ 48000 అపరాధ రుసుం వసూళ్లు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** మోటార్ వెహికల్ శాఖ విస్తృత తనిఖీలు శనివారం చేపట్టింది. పట్టణంలోని సిఎన్బి కళ్యాణ మండపం వద్ద మోటార్ వెహికల్ శాఖ అధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో ఇతనిఖీలు ముమ్మరం చేశారు.నిబంధనలకు విరుద్ధంగా వెళుతున్న వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలన చేసిన అనంతరం సదరు వాహనాలపై చర్యలకు ఉపక్రమించారు. ఈ తనిఖీల్లో చట్ట విరుద్ధంగా రవాణా జరుగుతున్న నాలుగు వాహనాలపై నమోదు చేయడం కాకుండా వారి నుంచి రూ 48 వేల రూపాయలు అపరాధ రుసుము విధించినట్లు అధికారి వరప్రసాద్ పేర్కొన్నారు. వాహనాలు కండిషన్లో లేకపోతే జరిగే అనర్థాలను ఆ వాహన డ్రైవర్లు యజమానులకు వివరిస్తున్నట్లు అధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు సురేష్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలను మంచి మార్గంలో నడిపించాలి



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం పిల్లలను మంచి మార్గంలో నడిపించాలని 25వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేని ప్రసాద్నాయుడు, పాఠశాల హెచ్ఎం నాగప్పలు తెలియజేశారు. పట్టణంలో అన్ని ప్రభుత్వ ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయ ల ఆత్మీయ సమావేశాన్ని పండుగ వాతావరణంలో శనివారం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయా పాఠశాలలో ప్రజాప్రతినిదులు, పాఠశాల ఎంఎంసీచైర్మన్లు పాల్గొన్నారు.ఇందులో భాగంగా 25వ వార్డులో ప్రాథమికోన్నతపాఠశాలలో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేని ప్రసాద్నాయుడు మాట్లాడుతూ... తల్లి దండ్రులు వారి పిల్లల కోసం సమయాన్ని కేటాయించాలన్నారు. వారు ఉన్నత స్థాయికి చేరాలంటే ఉపాధ్యాయుల కంటే తల్లిదండ్రుల పాత్రఎక్కువగా ఉందన్నారు. అనంతరం ఆటలపోటీలు, ముగ్గులపోటీలు తదితర పోటీలు నిర్వహించారు.

## తుమ్మల సత్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన టిడిపి నాయకులు



**రామగిరి మేజర్ న్యూస్:** పరిటాల రవీంద్ర వీరాభిమాని పరిటాల కుటుంబానికి అత్యంత ఆప్తుడు తుమ్మల సత్య ఇటీవల మరణించారు. శనివారం రామగిరి మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి నాయకులు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు తుమ్మల సత్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ తుమ్మల సత్య పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని ఆయన తెలిపారు. తుమ్మల సత్య టిడిపి కార్యక్రమాల్లో ప్రజలతో మమేకమై అందరి మనసులు గెలుచుకున్నాడని వారి కుటుంబానికి టిడిపి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్ ,మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు ,మాదాపురం శంకర్, నసనకోట ఎంపిటిసి శ్రీనివాసులు, గుర్రం శ్రీనివాసులు ,రఘు రాములు ,ఆనంద్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చదువుల తల్లికి ప్రత్యేక పూజలు...



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుల తల్లి సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం మెగా పేరెంట్ టీచర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగిరి టిడిపి నాయకులు పాల్గొన్నారు. హెడ్మాస్టర్ ప్రసాద్ అధ్యక్షతన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. .ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. విద్యార్థులకు హెూలీ స్టిక్ రికార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పేపర్ శ్రీనివాసులు, నాగేష్ నాయుడు , పూజారిఅక్కులప్ప విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమం

**-విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సుధాకర్ యాదవ్..**



**రామగిరి మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం చేపట్టిన కార్యక్రమమే డ్రగ్స్ వద్దు బ్రో అని రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ తెలిపారు. శనివారం రామగిరి మండలంలోని కుంటిమద్ది ఉన్నత పాఠశాల, ఎం జె పి నసనకోట గురుకుల పాఠశాల, నసనకోట ఉన్నత పాఠశాల, పేరూరు ఉన్నత పాఠశాల, పేరూరు గురుకుల పాఠశాలలోని విద్యార్థులందరికీ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు మీ జీవితాలను నాశనం చేస్తాయని మీ చెడు ప్రవర్తనతో స్నేహితులను దూరం చేసుకుంటారు, ఆరోగ్యం పాడవుతుంది మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి బడిలో వీధిలో ఊరిలో వాడలో డ్రగ్స్ వద్దు బ్రో అని గట్టిగా చెప్పండి అని ఎస్సై సుధాకర్ యాదవ్ విద్యార్థులకు సూచించారు. పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు ,ఉపాధ్యాయులు, విద్యార్థులు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని గోరంట్ల బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించచహించిన ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయా సమావేశం కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పుట్టపర్తి ఆర్డిఓ, గోరంట్ల మండల తహశీల్దారు, గోరంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు. చదువు యొక్క విశిష్టత గురించి పిల్లలకు మరియు తల్లిదండ్రులు తెలియచేశారు. ప్రస్తుతం పిల్లలు డ్రాగ్స్ మరియు మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతూ తప్పుడు మార్గములో నడుచుటకు అలవాటు వాడుతున్నారు తల్లిదండ్రులు జాగ్రత్త వహించి పిల్లలును సక్రమంగా పెంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాధానో పాద్యులు మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది మరియు పాఠశాల విద్యార్తులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. తల్లి ధండ్రులతొ పిల్లల పట్ల నిర్లక్ష్యం వహించకుండ ప్రతిజ్ఞ చెపించారు. ప్రతిభ కల పిల్లలకు మరియు వారి తల్లిదండ్రులు లకు బహు మతులు ప్రధానం చేశారు.

# ఉపాధి హామీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## – ఏపీవో చంద్రకళ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా ప్రవేశపెట్టే పథకాలను అనంతపురము రూరల్ మండల పరిధిలోని గ్రామాల రైతులు, వ్యవసాయ కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఏపివో చంద్రకళ తెలియజేశారు. 2024-25 సంవత్సరానికి అనంతపురము రూరల్ మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేస్తున్న పథకాలను ఏపీవో చంద్రకళ సూర్యమేజర్ న్యూస్‌కు శనివారం వివరించారు. పాడి రైతులను ప్రోత్సహించడం కోసం మండలంలో గడ్డి పెంపకం కార్యక్రమం 40 ఎకరాల చేపట్టినట్లు తెలిపారు. ఇందులో ఒక్కో రైతు 10 సెంట్ల నుండి 50 సెంట్ల స్థలంలో గడ్డి పెంచి పశుపోషణతో ఉపాధి పొందుతున్న రైతులకు ప్రభుత్వం 50 సెంట్లలో గడి పెంపకానికి రూ.33 వేలు మంజూరు చేస్తోందని తెలిపారు. మండలంలో పాడి రైతులు ఆవులు,గెదెలు పెంపకం కోసం 48 షెడ్లను మంజూరు చేసిందని, లబ్ధిదారుల ఎంపిక పశుసంవర్ధక శాఖ అధికారుల ద్వారానే జరిగిందని తెలిపారు. ఆరు గెదెలు, ఆవులు ఉండటానికి అవసరమైన విస్తీర్ణంలో నిర్మించే ఒక్కో షెడ్‌కు రూ.2.30 లక్షలు చొప్పున మంజూరు చేసినట్లు ఏపీవో తెలిపారు.ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడం ఉపాధి హామీ పథకం కింద చినీ, మామిడి, జమా, అంజూరు, డ్రాగన్ తదితర పంటల సాగు చేసిన రైతులకు పెట్టుబడి, నిర్వహణ ఖర్చును రైతులకు ప్రభుత్వం అందించడం జరుగుతుందని తెలిపారు. రూరల్ మండల వ్యాప్తంగా 8,400 జాబ్‌కార్డుదారులున్నారని, జాబ్ కార్డు పొంది ఉపాధి పనులు అడిగిన ప్రతి వ్యవసాయ కూలీలకు స్థానికంగానే గ్రామీణ ప్రాంతాల్లో నీటి కుంటలు తవ్వకం పనులను కల్పిస్తున్నట్లు తెలిపారు. మండలంలో కూలీలకు 3 లక్షల పనిదినాలు లక్ష్యంగా కాగా ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 1.99 లక్షల పనిదినాలు కల్పించినట్లు ఏపీవో తెలిపారు.మండలంలో కొత్త జాబ్‌కార్డు కావాల్సిన ప్రజలకు జాబ్‌కార్డులు మంజూరు చేస్తున్నామని ఏపీవో తెలిపారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పథకం కింద ఇళ్ల నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 23 వేలు ఉపాధి హామీ పథకం ద్వారా చెల్లిస్తునట్లు ఏపీవో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొత్తగా పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా రూరల్ మండలంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం 84 సిసి రోడ్లను మంజూరు చేసిందని, ఇందుకు రూ.5.10 కోట్లు, అర్బన్‌లో 40 సిసి రోడ్ల నిర్మాణానికి రూ.2.90 కోట్లు ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు కేటాయింపులు జరుగుతున్నాయని, ప్రస్తుతం రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని, పంచాయతీరాజ్ అధికారులు ఈ పనులను పర్యవేక్షిస్తున్నారని ఏపీవో చంద్రకళ తెలిపారు.

# రైపర్ కళాశాలలో ఫార్మసీ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై సదస్సు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగర శివారులోని రాఘవేంద్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (రైపర్) కళాశాలలో ఫార్మసీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం, భద్రత, ఆవిష్కరణ అనే అంశంపై విద్యార్థులకు శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును డాక్టర్ కె. వినోద్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై. పద్మనాభ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఏ1 ఫార్మసీ ఫీల్డ్‌పై ప్రదర్శించిన ఈ-పోస్టర్లను ప్రిన్సిపాల్ అభినందించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ స్టేట్ బ్రాంచ్, ఏపీటీఐ అధ్యక్షులు డాక్టర్ కె. వెంకట రమణ సదస్సులో ఫార్మసీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం ఉత్తమ పోస్టర్ అవార్డు గ్రహీతలకు బహుమతులు అందజేశారు.అదే విధంగా కళాశాలలో జెఎన్‌టీయుఏ, రైపర్ కళాశాల ఆధ్వర్యంలో గత ఐదు రోజుల పాటు నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి జేఎన్టీయూఏ కెమిస్ట్రీ విభాగం నుండి ఓఎస్‌డి నుండి వీసి ప్రొఫెసర్ ఎన్. దేవన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం కోఆర్డినేటర్లు డాక్టర్ సోమశేఖర్ రెడ్డి ,ఆర్. హృషికేశవ రెడ్డి, రిసోర్స్ పర్సన్ ఎన్‌సీఈ ఫార్ములేషన్ అండ్ డెవలప్‌మెంట్, రీసెర్చ్ సైంటిస్ట్, సింజీన్ నుండి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో రైపర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మనాభ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఉమామహేశ్వర రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు వెంటనే ఆపాలి –సీపీఐ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను వెంటనే ఆపాలని, కాలువ సామర్థ్యాన్ని పెంచాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున డిమాండ్ చేశారు. సీపీఐ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన హంద్రీనీవా కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా మల్లికార్జున హాజరై మాట్లాడుతూ హంద్రీనీవా కాలువకు జీడిపల్లి నుండి లైనింగ్ చేయడం అంటే జిల్లాను ప్రజానీకానికి రైతాంగానికి తీవ్ర అన్యాయం చేయడమే అన్నారు. ఎన్నికల ముందు హంద్రీనీ కాలువను పదివేల క్యూసెక్కులకు కాలువను పెంచుతామని కూటమి నాయకులు హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శ్రీకాంత్,సనప రామకృష్ణ, దుర్గాప్రసాద్, మన్నిల వెంకటరాముడు , నగేష్ ,వేణు , రసూల్ రఫీ ఆంజనేయులు, రాజు, తదితరులు పాల్గొన్నారు.




# కొట్లపల్లి పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానికులు నారాయణస్వామి

పుట్టపర్తిక్రైమ్, మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండలంలోని కొట్లపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. శనివారం కొట్లపల్లి పాఠశాలలో జరిగిన ఆత్మీయ సమావేశానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక టిడిపి నాయకులు నారాయణస్వామి హాజరయ్యారు. పాఠశాల ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. తర్వాత పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. పాఠశాలలోని వసతి సౌకర్యాలు, విద్యా బోధన తదితర వాటిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంగిశెట్టి, స్కూల్ కమిటీ చైర్మన్ నరసింహులు, మాజీ డీలర్ నరసింహులు, బూత్ కన్వీనర్ రామప్ప, ఉపాధ్యాయులు రాంప్రసాద్, లక్ష్మీనారాయణ రెడ్డి, మనేంద్ర, స్థానిక యువనాయకులు, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయండి...

## – సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బాధితుల ఫిర్యాదు..




పుట్టపర్తి మేజర్ న్యూస్: పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి గ్రామ పొలంలో గల సర్వే నంబర్ 26/1ఎ లో అక్రమంగా జరిగిన రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని బాధితులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎనుములపల్లి గ్రామానికి చెందిన పోతుల రంగప్ప మాట్లాడుతూ ఎనుములపల్లి గ్రామ పొలంలోని సర్వే నంబర్ 26-1ఎ లో 2.16 ఎకరాల భూమి మా తాత గారి పేరు మీద ఉమ్మడి ఆస్తిగా ఉండగా, 9 మంది అన్నదమ్ములు కలిసి మా తమ్ముడు కుమారుడైన పోతల బాలాజీ పేరుపై 2015 లో జిపిఏ చేశామన్నారు. బాలాజీ పేరుపై ఉన్న ఉమ్మడి ఆస్తిలో ఎవరికీ తెలియకుండా 2018 లో 40 సెంట్లు భూమిని విక్రయించారని రంగప్ప పేర్కొన్నారు.ఆ తర్వాత 2020లో జిపిఏ చేసి ఇచ్చిన వారిలో పోతల కేశప్ప మృతిచెందగా, అంతటితో జిపిఏ రద్దు పరచాల్సి ఉండగా,బాలాజీ ఆ విషయాన్ని గోప్యంగా ఉంచి 2023 లో క్రయ విక్రయాలు జరిపారన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో బాలాజీ జిపిఏ లో అందరూ బతికే ఉన్నారని"సెల్ఫ్ అఫిడవిట్ "ఇచ్చాడని, స్థలం కొనుగోలు చేసిన వారు-అమ్మినవారు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కావడంతో అందరూ కలిసి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించి సబ్ రిజిస్టర్ ను కూడా మోసం చేశారన్నారు.భూ క్రయవిక్రయాలలో మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అమ్ముకున్నారని,అక్రమాలు జరిగిన జీపీఏను రద్దుపరిచి అక్రమ రిజిస్ట్రేషన్ లపై చర్య తీసుకొని న్యాయం చేయాలని రంగప్ప బుక్కపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారికి విన్నవించారు.

# తిరుమలకు మహాపాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ



హిందూపురం టౌన్, మేజర్‌న్యూస్ : హిందూపురం పట్టణం శ్రీ పేట వెంకట రమణ స్వామి దేవస్థానం నుండి తిరుమలవరకు సాగే పాదయాత్రను తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పట్టణంలో శ్రీ పేట వెంకటేశ్వర దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పాదయాత్రకు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పాదయాత్ర చేస్తున్న భక్తులందరికీ శ్రీ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు వీరిపై వీరి కుటుంబ సభ్యులపై ఉండాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన వెంకటేశ్వర స్వామి భక్తులు 350మందితో కూడిన పాదయాత్ర బృందం 300 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 14వ తేదీన తిరుమల తిరుపతి కి చేరుకోనున్న పాదయాత్ర బృందం. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్ల కుంట అంజనప్ప, ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత సహాయకుడు బాలాజీ, పాదయాత్ర బృందం అధ్యక్షుడు భాస్కర్ (బాచి) సుబ్రహ్మణ్యం, కృష్ణారెడ్డి, రాష్ట్ర వాల్మీకి సంఘం డైరెక్టర్ బే వనహల్లి ఆనంద్, డిఇ రమేష్, భగీరథ నవీన్, జెపికే రాము, రామ్మూర్తి, మోద శివ, ఆలయ ఈఓ, పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను ఎస్సీ,ఎస్టీ రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## – ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.చెన్నోళ్ల తిరుపాలు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, ప్రజల భూ సమస్యల పరిష్కారం రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తోందని, ఇది చాలా మంచి కార్యక్రమాన్ని, ఈ సదస్సులను ఎస్సీ,ఎస్టీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.చెన్నోళ్ల తిరుపాలు శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6 నుండి వచ్చే నెల జనవరి 8వ తేదీ వరకు జిల్లాలోని గ్రామాల్లో మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని, ప్రతి గ్రామంలో ఉన్న ఎస్సీ ఎస్టీ రైతులు మీ భూములను ఎవరైనా ఆక్రమించుకున్న, సాగులో ఉండి ఆన్లైన్లో పేరు లేకపోయినా, సర్వే సమస్యలు ఉన్న, రస్తా, వన్ బి, అడంగల్ సమస్యలున్న ఆయా గ్రామల్లోనే జరుగు రెవిన్యూ సదస్సులో అర్జీ రూపంలో రెవెన్యూ అధికారులకు తెలియజేసి భూ సమస్యల పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

# క్రీడా పరికరాల కొనుగోలుకు రూ.40వేలు విరాళం

అఖిల భారత జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు కుబేర్ యాదవ్





## నారా లోకేష్ అన్న ఆశయాలు కొనసాగిస్తాం

మీ పిల్లలే మీకు నిజమైన ఆస్తి మీ పిల్లలు పెద్దవారై ప్రయోజకులైతే మీ జీవితాల్లో వెలుగులు

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మానవ వనరుల శాఖ మాత్యులు విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పిలుపుమేరకు కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ అమిలినేని సురేంద్రబాబు ఆశీస్సులతో శనివారం యాటకల్లు జిల్లా ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ చంద్రమౌళి అధ్యక్షతన మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఈరన్న అఖిలభారత జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు కుబేర్ యాదవ్ స్కూల్ కమిటీ చైర్మన్ జయరాములు యాటకల్లు వైస్ సర్పంచ్ శివమూర్తి ఎస్ఎంసి వైస్ చైర్మన్ శివమ్మ గ్రామ పెద్దలు మారుతి కురుబ మోహన్ రామాంజనేయులు ఆంజనేయులు సత్యనారాయణ ఉపాధ్యాయులు నాగన్న విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పాఠశాల విద్య బలోపేతం చేయడంలో భాగంగా గ్రామ పెద్దలను పూర్వ విద్యార్థులను మేధావులను దాతలను కుల మతాలకు పార్టీలకు అతీతంగా అందర్నీ కలుపుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పాఠశాల హెడ్ మాస్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని క్రీడలు శారీరక దారుఢ్యానికి మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని గుర్తించిన కుబేర్ యాదవ్ అడిగిందే తడువుగా విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు సమక్షంలో పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పరికరాలు కొనుగోలు కోసం అక్షరాల రూ.40వేలు చెక్కు ను అక్కడికక్కడే రాసి గౌరవ ప్రధానోపాధ్యాయులకు పాఠశాల సిబ్బందికి గ్రామస్తులకు అందించడం జరిగింది. ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబునాయుడు క్రీడల్లో బాగా రాణించిన వారికి ఉద్యోగాల్లో రెండు నుంచి మూడు శాతానికి పెంచడం జరిగిందని ఇది రాష్ట్ర చరిత్రలోనే ఒక సువర్ణ అక్షరంగా నిలబడుతుందని ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రాష్ట్రంలో అమలు చేస్తున్న క్రీడా కార్యక్రమాలను ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఇందులో భాగంగానే తల్లిదండ్రులకు టగ్ ఆఫ్ వార్ ముగ్గులు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.



## కూడేరు సీఐ రాజును కలిసిన తెలుగుదేశం పార్టీ యూత్

**కూడేరు, మేజర్ న్యూస్ :** స్థానిక మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నూతన సిఐగా పదవి బాధ్యతలు చేపట్టిన సిఐ రాజును శనివారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో మద్దినేని శ్రీనివాసులు, నూతన పార్టీ శివశంకర్, తెలుగు యువత నాయకులు మదమంచి దామోదర, రాఘవ, చంద్ర, సుధాకర, ఎర్రి స్వామి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలని, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జయప్రద అధ్యక్షతన శనివారం జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం తిరిగిరానిదని, ఆ తీపి జ్ఞాపకాలు జీవితాంతం మనల్ని ఉత్తేజపరుస్తాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మారుస్తోందని, విద్యాప్రమాణాల విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని తెలిపారు. విద్యాప్రమాణాల పెంపులో భాగంగానే ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు 16 వేల టీచర్ పోస్టుల భర్తీపై తొలి సంతకం చేశారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత పదవు ల్లో వున్నారని, అలాంటి విద్యార్థులు ఒక్కసారి వారు చిన్నప్పుడు చదివిన పాఠశాలలకు వస్తే ఆ ఎమోషన్ చాలా గొప్పగా వుంటుందన్నారు. ప్రతి విద్యార్థి అలాంటి అనుభూతి పొందాలని ఆకాంక్షిం చారు. ఇల్లు, ఉద్యోగం చేసే కార్యాలయం ఓ దేవాలయం లాంటివన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభ గురించి తెలుసుకోవడానికి, ఉపాధ్యాయులు వివరించడానికి ఈ కార్యక్రమం దోహదపడు తుందన్నారు. ప్రతి విద్యార్థి ఉపాధ్యా యులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని, ఇష్టంతో కష్టపడి చదవాలని తద్వారా వివిధ రంగాల్లో రాణించాలని ఆయన కోరారు. అనంతరం సాం స్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగమణి, పేరెంట్స్ కమిటీ చేర్మెన్ కొండాపురం శ్రీరాములు, టీడీపీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు, పూర్వవిద్యార్థిని డాక్టర్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పండుగ వాతావరణంలో... తల్లితండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

ఆకట్టుకున్న విద్యార్థినులు నృత్య ప్రదర్శన

ఉత్సాహంగా, ఉల్లాసంగా క్రీడా పోటీల్లో తల్లితండ్రులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించడం ఉపాధ్యాయుల బాధ్యత అయితే వారిని మంచినడవడిక, సత్ప్రవర్తతో నడిపించి చదువు పట్ల వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లి తండ్రులదే అని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమంజుల, ఉపాధ్యాయులు తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఆమీద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లి తండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి తల్లి తండ్రులు దాతలు, పూర్వ విద్యార్థులు, ఎస్ ఎం సి సభ్యులు హాజారుకాగా వారిని హెచ్ ఎం నాగమజుల ,ఉపాధ్యాయుల పూల బోకేలతో స్వాగతం పలికారు. తరగతి ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థీ యెక్క సమగ్ర ప్రగతి నివేదిక గురించి తల్లి తండ్రులతో చర్చించారు. తల్లి తండ్రులకు రంగోలి, టుగ్ ఆఫ్ వార్ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. సమావేశంలో విద్యార్థినులు నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. హెచ్ ఎం నాగ మంజుల పాటశాల సమగ్ర ప్రగతి నివేదిక తల్లి తండ్రులకు చదివి వినిపించారు. సచివాలయం మహిళా పోలీస్ పద్మావతి సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక చట్టం, పొగాకు నిషేధ చట్టం పట్ల పిల్లలకు అవగాహన కల్పించారు. తల్లి తండ్రులకు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పాటశాల చైర్మన్ సమక్షంలో తల్లి తండ్రులు, ఆహ్వానితులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాధించిన విజయాలు ముఖ్యంగా క్రీడలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు, విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్ర,జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఎన్ ఎం ఎం ఎస్ ప్రతిభ అవార్డులు, అనంత ఆణి ముత్యాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ చైర్మన్ ఎస్ నబిరసూల్, ఉపాధ్యాయులు రామ్మోహన్, శ్రీనివాసులు, పద్మజ, రేణుక, మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలకు నైతిక విలువలతో కూడిన విద్య అందించడమే లక్ష్యం

ఎంపీపీ ( సెంట్రల్ ) పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పిల్లలకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ముందుకు సాగుతున్నారని, వారిని సక్రమంగా బడికి పంపడం తల్లిదండ్రుల బాధ్యత అని తెదేపా నాయకులు ప్యారం కేశవానంద, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. శనివారం పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక (సెంట్రల్ )పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెదేపా నాయకులు ప్యారం కేశవానంద, మాజీ ఎంపీటీసీ సుంకన్న, వడ్డే శివ శంకరయ్య, చిట్టా రఘు, కమిటీ కో ఆప్షన్ మెంబర్ నిమ్మల ప్రసాద్ ను పాఠశాల కమిటీ ఛైర్మన్ వడ్డే శివరుద్ర, పాఠశాల ఉపాధ్యాయులు పూల బొకేలతో స్వాగతం పలికారు. ఆత్మీయ సమావేశం లో ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. పిల్లలను సక్రమంగా బడికి పంపాలని,వారి చదువుల పట్ల తమ వంతు భాధ్యత నిర్వర్తించాలని సూచించారు. నాయకులు ప్యారమ్ కేశవానంద మాట్లాడుతూ తల్లి తండ్రులు తమ పిల్లలను సక్రమంగా బడికి పంపాలని కోరారు. పిల్లలు క్రమశిక్షణ తోపాటు సత్ప్రవర్తన అలవరుచుకుంటే చందువు పై ఆసక్తి పెరుగుతుందని గుర్తు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు క్రీడా పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం పిల్లలతో కలిసి తల్లితండ్రులు, ఉపాద్యాలు సహపంక్తి భోజనం చేశారు.



## గుండె సంబంధిత వ్యాధిగల విద్యార్థికి రూ.52వేలు ఆర్థిక సాయం

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ గ్రామం రామ్ నగర్ ఏరియాలో గల ఒక హిందూ పేద కుటుంబానికి చెందిన వారింట్లో ఎనిమిదో తరగతి చదువుతున్న పాపకు గుండె సంబంధిత వ్యాధి ఉందని వైద్య ఖర్చులకు కనేకల్ విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్ మరియు రామనగర్ రామాలయ నిర్మాణ కమిటీ సభ్యులు మరియు హిందూ బంధువులు అందరూ తమ వంతు సహకారంతో రూ.52వేలు నగదుగా విశ్వహిందూ బజరంగ్ దళ్ సభ్యులు రవి స్వామి దత్తాతిప్పే స్వామి కుటుంబానికి అందించారు.



## బెలుగుప్ప మండలంలో తల్లితండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

### ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల కలయికతో పండగ వాతావరణం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా 46 పాఠశాలల్లో 1600 మంది విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొని తల్లితండ్రుల ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన స్థానిక టిడిపి నాయకులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులు, నాయకులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులు , విద్యా కమిటీ సభ్యులు భాగస్వామి కావాలని అలాగే పాఠశాల అభివృద్ధిలో గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి పాలుపంచుకోవాలని, విద్యార్థులు బంగారు భవిష్యత్తు నాశనం చేసేటువంటి విష కరమైన సైబర్ ఇంటర్నెట్, డ్రగ్స్ లాంటివి అలవాటు పడకుండా ఉండేందుకు పోలీసులు కూడా విద్యాభివృద్ధిలో భాగం కావాలన్నారు, విద్యార్థులు ఖాళీగా ఉంటే ఫోన్లు చూడాలనిపిస్తుంది అలా కాకుండా ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు పుస్తకాలు చదవడం, వ్యాయామం, క్రీడలు, డ్రాయింగ్, డాన్స్, పాటలు పాడటం, నృత్యం నేర్చుకోవడం, మొక్కలు నాటే కార్యక్రమం,వాటిని పోషించడం ఇలాంటి వాటిపై దృష్టి పెట్టి ఒక హాబీగా ఏదో ఒక దానిని ఎంచుకోవాలని తద్వారా ఇలాంటి సైబర్ డ్రగ్స్ ఇతర వ్యాసనాలకు లోను కాకుండా ఉంటారని, ఆ విధంగా సాగేందుకు ఉపాధ్యాయులు కాదు తల్లిదండ్రులు కూడా బాధ్యతగా కృషి చేయాలి అన్నారు, విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను పాఠశాలకు పంపిస్తున్నామని అక్కడితో వారి బాధ్యత అయిపోయిందని అనుకోకూడదని వారు ఏం చేస్తున్నారో వారిని గమనిస్తూ స్నేహపూర్వకంగా వారితో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని వారికి బంగారు భవిష్యత్తు నిచ్చే విధంగా చూడాలన్నారు అలాగే విద్యార్థిని విద్యార్థులు కూడా మీకు ఎలాంటి సమస్య ఉన్నను మీకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు అధ్యాపకులకు మీ సమస్యను తెలపాలన్నారు. అనంతరం అధికారులు, విద్యార్థులతో, వారి తల్లిదండ్రులతో పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే విద్యార్థుల తల్లులకు ముగ్గులు పోటీలు, తండ్రులకు తగ్ ఆఫ్ వార్(తాడు లాగే పోటీలు) నిర్వహించారు. గెలపొందిన వారికి బహుమతులు కూడా అందించారు. అనంతరం మధ్యాహ్నం ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు అందరూ కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంఈఓ మల్లారెడ్డి, ఎస్ఐ శివ, టిడిపి నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## కన్నుల పండువగా గ్రాండ్ పేరెంట్స్ డే.

### కళకళలాడిన ప్రభుత్వ పాఠశాలలు అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు కేజీబీవీ, ఎంజెపి పాఠశాలల్లో మరియు జూనియర్ కళాశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే కార్యక్రమాన్ని శనివారం అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా శనివారం గ్రాండ్స్ పేరెంట్స్ డే మీటింగ్ కన్నులపండుగ జరిగింది. అందులో భాగంగా మండల వ్యాప్తంగా 13 గ్రామపంచాయతీలలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు మండల కేంద్రంలోని కేజీబివిమరియు ఎంజెపి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయా విద్యాసంస్థల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ల అధ్యక్షతన గ్రాండ్స్ పేరెంట్స్ డేమీటింగ్ ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని హైస్కూల్, కేజీబీవీ పాఠశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండలవిద్యాశాఖ అధికారి తిప్పేస్వామి మాట్లాడుతూ నేటికంప్యూటర్ సమాజంలో తమపిల్లలకు తల్లిదండ్రులు అందించే అత్యంత విలువైన సంపద మరియు ఇతరులు దోచుకోలేని సంపద విద్య అని ప్రతితల్లిదండ్రి తమపిల్లలను ఆడ, మగ తేడాలేకుండా ఉన్నత చదువులు చదివించాలన్నారు. నేటి చదువులు ఉద్యోగం కోసమే కాకుండా ఉపాధికోసం కూడా చాలాఅవసరం అన్నారు. ఇంతవరకు పాఠశాలలో నిర్వహించిన పరీక్షల మార్కులతో కూడిన ప్రోగ్రెస్ కార్డులను విద్యార్థులకు అందించారు. అనంతరం పాఠశాలలో బాగాచదువుతూ, పరిశుభ్రంగా వచ్చే విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలైన తల్లిదండ్రులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోనూ రంగురంగుల ముగ్గులతో మామిడితోరణాలు, అరటాకులతో కొత్త శోభను సంతరించుకున్నాయి. కుందుర్పిలో జరిగిన కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి, డాక్టర్ అనూష, ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, ఎస్ఓనిర్మల, ఎంజెపి ప్రిన్సిపల్ శ్రీనివాసులు, హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ రాంబాబు, విద్యుత్ కాలనీ విద్యాకమిటీ చైర్మన్ రాఘవేంద్ర, మెయిన్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ మంజునాథ్,మండల వ్యాప్తంగా ఆయాగ్రామ పంచాయతీల సర్పంచులు, స్కూల్ కమిటీ చైర్మన్లు, విద్యార్థిని,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భూమి విభాగాలు కాకుండా ఎలా రిజిస్టర్ చేస్తారు?

### - సిపిఐ కార్యవర్గ సభ్యుడు కొట్రేస్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** మార్టీ గేజ్ లోను చెల్లించకుండా విభాగ దస్తావేజులు లేకుండా వారసులు సంతకాలు లేకుండా 43 ఉడేగోళం సర్వే నెంబర్ 150లో 6 ఎకరాల భూమిపై సివిల్ కోర్టులో కేసులు ఉన్న కనేకల్ సబ్ రిజిస్టర్ ఎలా రిజిస్ట్రేషన్ తలని సిపిఐ పార్టీ తాలూకా కార్యవర్గ సభ్యుడు అన్నారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం నందు ఆయన బాధితులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా రాయదుర్గం తాలూకా సిపిఐ కార్యవర్గ సభ్యుడు కోట్రెష్ మాట్లాడుతూ కనేకల్ మండలం 43 ఉడేగోలం గ్రామానికి చెందిన బెస్త సత్యనారాయణ కుమారులు ఇద్దరు కూతుర్లు ఇద్దరు వీరికి విభాగ దస్తావేజులు గాని భూ పంపకాలు గాని ఏమీ జరగలేదు తల్లిదండ్రులు ఉన్నంతవరకు భూములు పిల్లలకి ఇవ్వకూడదని నిబంధన కూడా ఒకటి ఉంది బెస్త సత్యనారాయణ నాన్న భూమి 150-ఎలో 17 ఎకరాలు భూమిలో అందులో ఆరు ఎకరాలు కూతుర్లు పేరిట చేసి అమ్మడం జరిగింది దానికి సంబంధించి రిజిస్టర్ ఒక భూమిని రిజిస్ట్రేషన్ ఇతరులకు చేయాలంటే వన్ బి అడంగల్ ఒరిజినల్ పాసు పుస్తకాలు వాటి డాక్యుమెంట్స్ వంశవృక్షం ఈసీ బ్యాంకులో ఎక్కడైనా భూమి పై మార్టి గేజ్ ద్వారా లోన్లు పొందేటప్పుడు వాటి రికార్డ్స్ కూడా బ్యాంకు లో ఉంటాయి ఇవి తీసుకోని అన్ని క్షుణ్ణంగా పరిశీలించి భూ క్రయవిక్రయాలు జరగాలి కానీ కనేకల్ సబ్ రిజిస్టర్ కి మాత్రం వారసుల సంతకాలు అవసరం లేదు విభాగ దస్తావేజుల అవసరం లేదు మార్టిగేజ్ లోన్లు కట్టకపోయినా పర్లేదు మేము రిజిస్ట్రేషన్ చేస్తాం. భూమి రిజిస్ట్రేషన్ చేయకూడదంటే కేవలం భూమిపైన ఇంజిషన్ ఆర్డర్ ఉండాలి లేదంటే మేము రిజిస్ట్రేషన్ చేస్తాం అంటున్నారు ఇందులో అవాస్తవాలు వాస్తవాలు ఏంటో అధికారులే తేల్చాలి ఆధారాలు ఏమి అవసరం లేదు కేవలం కొనేవారు అమ్మే వారు ఉంటే మేము చేస్తామంటే ఎలా సార్ అలాంటప్పుడు వంశవృక్షం ఎందుకు విభాగ దస్తావేజులు ఎందుకు కోర్టులో సివిల్ కేసులు ఎందుకు మార్టీ గేజ్ లోన్లు కట్టకపోయినా చేయడం ఏంటి సార్ అందులో కనేకల్లు డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్ కార్యాలయంలోకి వెళ్లకూడదని నిబంధన ఉన్నప్పటికీ మూడు పువ్వులు ఆరు కాయలుగా ఎవరి కార్యకలాపాలు వాళ్ళు సాగించుకుంటున్నారు వీటిపై పూర్తి విచారణ చెప్పటి అధికారులు చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా 43 ఉడేగోళం 150 %ూ% సర్వే నెంబర్ లో 6ఎకరాలు అమ్మడం రిజిస్ట్రేషన్ పై పూర్తి విచారణ చేపట్టి క్రయవిక్రయాలకు సంబంధించిన సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలనీ ఉన్నత అధికారులను సీపీఐ పార్టీ గా విజ్ఞప్తి చేస్తున్నాము రాయదుర్గం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కూడా మొన్నటి రోజున ధర్నా చేస్తే కేవలం సూత్రాలంటూ ఒక బ్యానర్ కనిపిస్తుంది తప్ప అందులో సూత్రాలు ఎవరూ పాటించడం లేదు చరవాణి ద్వారా ఎవరి కార్యకలాపాల వాళ్ళు రైటర్లు జరుపుకుంటున్న సందర్భాలు ఉన్నాయి. రిజిస్ట్రేషన్ వ్యవస్థపై జరుగుతున్న అక్రమాలపై పూర్తి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులు చేతుల్లో ఉంది అధికారులు కూడా నిమ్మకు నీరు ఎత్తినట్లుగా ఉంటే ప్రజలు సమస్యలు తీర్చేది ఎవరు ఈ స్టాంప్ లు కావచ్చు ప్లాట్లు భూములు క్రయవిక్రయాలు కావచ్చు ప్రతీది ఏమీ తెలియని ప్రజలకు రైతులకు కారణాలు చెబుతూ అధికారుల పేర్లు చెప్పడం ఇంత డబ్బు ఇవ్వమని అడగడం అందరికీ పరిపాటిగా అయిపోయింది చర్యలు తీసుకునే అధికారులు ఏమో పట్టీ పట్టనట్టుగా ఉంటే ప్రజల సమస్యలు తీర్చేది ఎవరు.ఏలాంటి అవినీతి జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుని ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు మరింతగా అందుబాటులో తేవాలని ఉన్నత అధికారులకు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా నాయకులు కుమార్ అశోక్ బెస్త బాధితుడు యుగంధర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

**సబ్ రిజిస్టర్ బసవరాజ్ వివరణ :** 2018లో ఇద్దరు ఆడకూతురులకు దానవిక్రయము కింద రిజిస్టర్ జరిగింది. వారి పేరు మీద అడంగల్ వన్ బి పూర్తి రికార్డులు ప్రకారంగా అన్ని ఆధారాలు అమ్మే వారికి ఉన్నాయి కాబట్టే రికార్డులు పరిశీలించి చట్టపరంగానే రిజిస్టర్ చేసాము. కోర్టు లావాదేవిలో ఉండేది మా దృష్టికి రాలేదు కోర్టు నుండి మాకు ఎలాంటి ఉత్తరం రాలేదు ఇది కోర్టులో ఏదైనా ఉంటే తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి కోర్టు నకలు చూపించి అడంగల్ ని లాక్ చేయిస్తే ఆటోమేటిగ్గా రిజిస్టర్ కావు. అమ్మేవారికి అన్ని హక్కులు అన్ని పత్రాలు సరిగా ఉన్నందువలనే రిజిస్టర్ చేశాము పిట్ట పరంగా పాలకు గాని రిజిస్టర్ పత్రాలు గాని వన్ బి అడంగల్ గాని భూమికి సంబంధించిన రికార్డులన్నీ అమ్మే వారి పేరు మీద ఉన్నాయి కాబట్టే చట్టపరంగానే రిజిస్టర్ చేశాము అన్నారు.



# సాయుధ దళాల పతాక దినోత్సవానికి విరివిగా విరాళాలివ్వండి!!














# ప్రభుత్వ బడుల అభివృద్ధి, పర్యవేక్షణ అందరి బాధ్యత

## – టిడిపి క్లస్టర్ ఇన్చార్జ్ మనోహర్.

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: భావి పౌరులకు నాణ్యమైన ఉచిత విద్యనందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు సాయం అందించే స్థానిక ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, పర్యవేక్షణ, మన అందరి బాధ్యత అని స్థానిక వడ్డీపేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదం డ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం లో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపరచడం, యాజమాన్య బాధ్యత, మెరుగైన మౌలిక వసతుల కల్పన, విద్యార్థులు, పాఠశాలల అభివృద్ధి భవిషత్ ప్రణాళిక రూపొందించడం, మెరుగైన ఫలితాల కోసం ప్రభుత్వం పాఠశాల యాజమా న్యంతో పాటు విద్యార్థుల తల్లిదం డ్రులను భాగస్వా ములు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ సొంత గ్రామంలోని పాఠ శాలల అభివృద్ధికి చేయూతనివ్వాలన్నారు. స్థానిక పాఠశాలలో మధ్యాహ్న భోజన తయారీకి సరి అయిన వసతులు లేకపోవ డంతో ఇబ్బం దులు పడుతున్నట్లు ఉపా ధ్యాయులు తెలప డంతో మనోహర్, ఉత్తమ నాయుడు తమ సొంత నిధులతో తాత్కాలికంగా వంటగది



నిర్మాణానికి సుముఖత వ్యక్తం చేశారు, అలాగే బాసినేని గోవిందమ్మ ప్రభాకర్ దంపతులు 50 మంది విద్యార్థు లకు రెండు జతలు చొప్పున దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణప్ప, పాఠశాల చైర్మన్ రాజు, ఉపాధ్యాయులు నాయుడు తదిత రులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో పాల్గొన్న మంత్రి

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ హై స్కూల్ లో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ పాల్గొన్నారు. శనివారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో గతంలో ఎప్పుడూ లేని విధంగా విద్యాశాఖా మంత్రిగా నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో తొలిసారి నిర్వహిస్తున్న తల్లిదండ్రులు – ఉపాధ్యాయుల సమావేశాలు ఏర్పాటు చేశారు. పిల్లలను సక్రమంగా పాఠశాలలకు పంపించే బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రుల పైన ఉందని మంత్రి పేర్కొన్నారు. పిల్లలను ఉత్తమ విద్యార్థుల టిటిడిధ్యాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు పిల్లలు సక్రమమైన మార్గంలో పయనించే విధంగా చూడాలని తెలిపారు ముఖ్యంగా పిల్లల తల్లితండ్రులు ప్రత్యేక దృష్ట సారించి వారిని గంజాయి మద్యం జూదం వంటి వాటి జోలికి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పిల్లల నడవడిక తల్లిదండ్రులు ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని విన్నవించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్ర బడ్జెట్లో సుమారు 29904 కోట్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు



అదేవిధంగా విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ కొరకై 23024 కోట్లు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థులకి పెద్ద పట వేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వర్లు, ఎంపీపీ గంగాదేవి, మాజీ జెడ్పిటిసి వెంకట రాముడు, ఎంఈఓ ఆంజనేయులు నాయక్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వేలుపు కొండను కాపాడండి... ఎంపికి వినతి

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని వేల్పు కొండ కాపాడాలని ఐదు గ్రామ ప్రజలు ఎంపీ పార్థసారథికి వినతిపత్రం అందజేశారు. పార్థసారథితో రైతులు మాట్లాడుతూ ఏడుపు కొండ వలన మా యొక్క పంటలు పాడవుతున్నాయని రైతులు వాపోయారు. శనివారం ఉప్పర కులస్థుల కళ్యాణ మండపంనకు భూమి పూజ చేయడానికి విచ్చేసిన ఎంపీ తో పలువురు రైతులు తమ ఆవేదన వ్యక్తం చేసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ నాయక్, హరికృష్ణ, నరసింహులు ఎంపితో మాట్లాడుతూ సోమందేపల్లి పొలం సర్వే నెంబరు 743, వెలగమేకలపల్లి పొలం సర్వే నెంబరు 65/2 బీ లో గల వేలుపు కొండలో క్వారికి లీజుకు ఇచ్చారని, ఆ వేలుపు కొండ లో బ్లాస్టింగ్ లు చేయడం వలన మా పంట పొలాల్లోని పంటలు దెబ్బ తింటున్నాయని,ఆ కొండకు సమీపంలోనే కేజీబివి బాలికల పాఠశాలకు ఇబ్బంది అవుతుందని అంతే కాకుండ ఈ వేలుపు కొండ పై అక్కమ్మగార్ల గుడి ఉందని, నాగినాయనిచెర్వు,తాండా గ్రామాలతో పాటు ఇతర గ్రామస్థులు ఈ కొండ పై వెలసిన అక్కమ్మగార్లను నిత్యం



కొలుస్తామని, గతంలో ఆగిపోయిన ఈ క్వారిని మళ్ళీ కొందరు నాయకుల అండతో క్వారీ పునః ప్రారంభించాలనే యోచన చేస్తున్నారని, ఈ కొండలో బ్లాస్టింగ్ జరిగితే తమ పొలాలు పూర్తిగా నిర్జీవం అయి పోతాయని,వెంటనే మీరు దీనిపై చర్యలు తీసుకోవాలని ఐదు గ్రామాల రైతులు, ప్రజలు ఎంపి పార్థసారథికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిలా నాయక్, విఠల్ లక్ష్మానాయక్, అంజి, నరసింహులు, గంగాధరప్ప తదితరులు పాల్గొన్నారు.

## పిన్నదర్రి లో మెగా పేరెంట్ అండ్ టీచర్స్ మీటింగ్

తాడిమరి మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తాడిమర్రి మండలంలోని పిన్నదర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిధి శనివారం మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హరీష్ బాబు తెదేపా మండల కన్వీనర్ కుచి రాము , మాజీ సర్పంచ్ విశ్వ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పిల్లల తల్లిదండ్రులతో వారు చదువులు ఉన్నత అవకాశాలు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు అనంతరం స్కూల్ పిల్లల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు . బాలికల తల్లుకు ముగ్గుల పోటిలకు



నిర్వహించారు . విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు . ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అలవర్చుకోవాలి – హెచ్ఎం సౌజన్య

మడకశిర, మేజర్ న్యూస్ :.సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలోని 16వ వార్డు నాగన్న కుంట మండల పరిషత్ పాఠశాల లో శనివారం మెగా పేరెంట్ సమావేశ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ,. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా హెచ్ ఎమ్ సౌజన్య మాట్లాడుతూ,



విద్యార్థులు క్రమశిక్షణతోనే విద్యను అలవర్చుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. అదేవిధంగా సమాజంలో మంచి ప్రవర్తన తో విద్యార్థులు మెలగాలన్నారు. మంచి నడవడిక కలిగిన విద్యార్థులు జీవితంలో ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు విద్యార్థులు ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ., ఈ కార్యక్రమం లో కాపు రామాంజనేయులు, విద్యా కమిటీ చైర్మన్ కవిత ,వైస్ చైర్మన్ అనిత ‘ కమిటీ మెంబర్లు .విద్యార్థుల తల్లిదండ్రులు .తదితరులు పాల్గొన్నారు.

## హళ్లికేర చేపల చెరువు వేలం పాట

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని హల్లికెర గ్రామపంచాయతీ నందు హ ళ్ళి కె ర చెరువులో చేపల పిల్లల పెంపకం కొరకు 9 వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు గ్రామ సచివాలయం వద్ద బహిరంగ వేలం పాటను నిర్వహిస్తున్నట్లు ఈ ఓ ఆర్ డి పద్మ మరియు పంచాయతీ సెక్రెటరీ రమ్య లు తెలిపారు. బహిరంగ వేలం పాట నందు పాల్గొనదలచిన వారు ముందుగా 5 వేల రూపాయలు ధరావతు సొమ్మును చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. ఈ వేలం పాటను దక్కించుకున్న వారు అదే రోజున మొత్తం నగదును చెల్లించాల్సి ఉంటుందని పంచాయతీ సెక్రెటరీ రమ్య తెలిపారు.

## గొట్టుముక్కల రఘురామరాజుకు అభినందనలు

### – జ్ఞాపికతో సత్కరించిన కుంచపు వెంకటేశులు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్స్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ అడ్వైజర్ కమిటీ చైర్మన్‌గా గొట్టుముక్కల రఘురామరాజు ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా విజయవాడలోని అమరావతి కన్వెర్షన్ హాలులో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్టీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేశులు శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేసి



గొట్టుముక్కల రఘురామరాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొట్టుముక్కల రఘురామరాజు మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తూ, పార్టీ గెలుపు కోసం టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులుగా రాష్ట్రమంతా పర్యటించి కార్మికుల, కర్షకుల సమస్యల పట్ల గత ప్రభుత్వంపై పోరాటం చేసిన ఫలితంగా.. కూటమి ప్రభుత్వం రఘురామరాజుకు ఈ పదవిని కేటాయించడం సంతోషదాయకమన్నారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టీఎన్టీయుసీ ఉపాధ్యక్షులు గుర్రం నాగభూషణ, పలువురు టీఎన్టీయుసీ నాయకులు పాల్గొన్నారు.

## “ మెగా టీచర్స్ పేరెంట్ “ మీటింగులో...” డ్రగ్స్ వద్దు బ్రో “ పై పోలీసుల అవగాహన

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన “ మెగా టీచర్స్ పేరెంట్ “ మీటింగులో జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీసులు పాల్గొన్నారు. జిల్లా



ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు “ డ్రగ్స్ వద్దు బ్రో “ పై ఆయా డీఎస్పీలు, సి.ఐ లు, ఎస్సైలు అవగాహన చేశారు. ఈసందర్భంగా ఆయా డీఎస్పీలు/సి.ఐ/ ఎస్సై లు మాట్లాడారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాదు ప్రాణాపాయం తలెత్తి జీవితాలు నాశనమవుతాయన్నారు. మత్తు పదార్థాల జోలికెళ్లకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉద్యోగాలే లక్ష్యంగా ఇప్పటి నుండి సిద్ధం కావాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడితే దేహాన్ని మనకు తెలియకుండానే అవి పీల్చిపిప్పి చేస్తాయి. అంతేకాదు తనపై నియంత్రణ కోల్పోయి విచక్షణారహితంగా ప్రవర్తించేలా చేస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్ల రాదని డీఎస్పీ /సి.ఐ/ఎస్సై లు తెలియజేశారు.

# చోళ సముద్రం పాఠశాలకు ప్రింటర్ అందజేత

లేపాక్షి, మేజర్ న్యూస్ : చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో భాగంగా తన సొంత గ్రామం విద్యాభ్యాసం నేర్చుకున్న పాఠశాల కావడంతో, తనవంతుగా రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు, లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం శ్రీ రమానందన్ తల్లి జ్ఞాపకార్థం ఆయన తండ్రి విజయరావు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సమక్షంలో ప్రింటర్లు అందజేయడం జరిగింది. ఈ విధంగా పలు సేవా కార్యక్రమంలో పాల్గొంటున్న ఆలయ కమిటీ చైర్మన్ రమానంద స్వామిని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రమానందన్ తండ్రి విజయ రావు, స్కూల్ కమిటీ చైర్మన్ చిన్న కృష్ణ, రమ నందన్, మిత్రమండలి



గంగరాజు, అనిల్ కుమార్, స్కూల్ విద్యార్థులు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో ఘనంగా తల్లిదండ్రులు - ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం 11వ వార్డు మోడల్ కాలనీ శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ మున్సిపల్ అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు, ఘనంగా తల్లిదండ్రులు –ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కమిటీ మరియు హెచ్ఎం లీలావతి ఆహ్వానం మేరకు స్థానిక 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి బోధన అందిస్తున్న ఉపాధ్యాయులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. మరియు తల్లిదండ్రులకు ఉపాధ్యాయుల యొక్క గొప్పదనాన్ని వివరించారు. విద్యార్థులకు సమాజంలో ఎలా మెలగాలి అని తల్లిదండ్రులను ఏ విధంగా గౌరవించాలని తెలియజేశారు. అనంతరం పిల్లల తల్లిదండ్రుల కు కల్చరల్ ఆక్టివిటీస్ మరియు ఆటల పోటీలు నిర్వహించడం జరిగినది. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. మరియు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా పిల్లలు, వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో కలిసి సాహ పంక్తిభోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జగదీష్, ప్రభంజన్, రామాంజనేయులు, వీణ, సుధా, మనీ, గంగ రత్న, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పిల్లలు పాల్గొన్నారు.

## మా భూమి ఇప్పించండి... లేదంటే చావే శరణ్యం



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : మా భూముల్లోకి మమ్మల్ని రానీయడం లేదని మీరే మాకు న్యాయం చేయాలని, లేదంటే చావే శరణ్యమని బీడు మర్రి కొట్టాల గ్రామస్తులు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రోద్బలంతో మా భూముల్లోకి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మమ్మల్ని రానీయడం లేదని ముదిగుబ్బ మండలం బీడు మర్రి కొట్టాల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన చిన్న ఉతప్ప, పెద్ద ఉత్తప్ప 25 సంవత్సరాలుగా వారసత్వపరంగా వచ్చిన భూమిని మాదంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఇదే విషయమై ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ దగ్గర న్యాయం చేయాలని మేము వెళితే మా మండలంతో సంబంధంలేని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కలుగజేసుకొని పెద్ద ఉత్తప్ప ,చిన్న ఉత్తప్పను రెచ్చగొట్టారని తెలిపారు. వారు ఎటువంటి ఆధారాలు లేకున్నా భూములు మావే అంటూ దౌర్జన్యానికి దిగుతున్నారని వాపోయారు. వారికి భయపడి 10 సంవత్సరాలుగా పొరుగు గ్రామంలో నివాసం ఉంటున్నామని తెలియజేశారు. ఎస్పీ స్పందించి మా పత్రాలను పరిశీలించి మాకు న్యాయం చేయాలని లేనిపక్షంలో చావే శరణ్యమని భూ బాధితులు వాపోయారు.

## ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి





హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో శ్రీ సప్తపణి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి రుద్రాభిషేకం నవగ్రహ రుద్ర స్వాహా కారం స్వామివారికి మంగళహారతి తో ప్రత్యేక పూజ నిర్వహించారు. ప్రత్యేక పూజ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్ల కుంట అంజనప్ప, కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరారు. తదుపరి ఆలయ కమిటీ వారు భక్తాదులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రలయ్యారు.

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే..

మడకశిర మేజర్ న్యూస్:మండల పరిధిలో గల బుల్లసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. అనంతరం ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో గతం ఎన్నడు లేని విధంగా విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో తొలిసారి నిర్వహించిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం చాలా గొప్పగా నిర్వహించారని తెలియజేశారు. అంతేకాకుండా పిల్లల భవిష్యత్తు బంగారంలా తయారు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలియజేశారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి తదితరులు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసిన ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ స్వామి మరియు ఉపాధ్యాయులు.





## మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ కలయిక

లేపాక్షి, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల మరియు కళాశాల నందు "మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్" ప్రధానాచార్యులు సుందరరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాలలోని వివిధ ప్రాంతాల తల్లిదండ్రులు పాల్గొనీ తమ పిల్లలు చదువుల యందు మరియు వివిధ కార్యక్రమాలలో వారి యొక్క ప్రగతిని తెలుసుకున్నారని, ఆ తర్వాత విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన త్రాడు లాగుడు మరియు రంగోలి కార్యక్రమంలో గెలుపొందిన తల్లిదండ్రులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఆ తరువాత విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ తో ప్రతిజ్ఞ చేయించడం, ఆ తర్వాత వివిధ భాగాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుందర్ రాజు, సీనియర్ ఆంగ్ల అధ్యాపకులు జయసింహ నాయుడు, ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ షఫీ, కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ సమావేశంలో సర్పంచ్ సహాయం



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కొండూరు జిల్లా పరిషత్ పాఠశాల నందు మెగా పేరెంట్ సమావేశంలో భాగంగా పాఠశాల సిబ్బంది మరియు స్కూల్ కమిటీ చైర్మన్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా కొండూరు గ్రామ సర్పంచ్ సిద్ధార్థ పాల్గొన్నాడు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వంతు సహాయంగా పాఠశాల అభివృద్ధి పనుల కొరకు పదివేల రూపాయల అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంజెపి పాఠశాలకు సహాయం

లేపాక్షి, మేజర్ న్యూస్ : మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల మరియు కళాశాల మెగా పేరెంట్ సమావేశంలో భాగంగా కొండూరు గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు. తాను ఆ పాఠశాలలో పూర్వ విద్యార్థిగా చదువుకున్న రోజుల్లో ఎంతో క్రమశిక్షణతో మెలిగామని ఆ క్రమశిక్షణ మాకు ఉన్నత శిఖరాల వైపు తీసుకు వెళ్లిందని అందరు కూడా ఉపాధ్యాయులు చెప్పిన క్రమశిక్షణలో నడుచుకొని ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు స్థిరపడాలని కోరారు. తదనంతరం పాఠశాల అభివృద్ధి కొరకు త నవంతు సహాయంగా 5000 రూపాయలను పాఠశాల ప్రిన్సిపాల్ సుందర్ రాజ్ కు అందజేశారు. తదనంతరం చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మరియు పాఠశాల కమిటీ చైర్మన్ షఫీ సభ్యులు, సిబ్బంది, సిద్ధార్థ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# రాష్ట్ర వ్యాప్తంగా బిసి భవనాలు నిర్మిస్తాం

- భగీరథ కల్యాణ మండపం భూమి పూజలో పాల్గొన్న ఎంపీ మంత్రి
- కళ్యాణ మండపానికి సొంతంగా రూ.5లక్షలు అందజేసిన మంత్రి
- సోమందేపల్లిలో అభివృద్ధి పనులు చేపట్టి రుణం తీర్చుకుంటా
- ఉపాధి కల్పనగా భారీగా బీసీ రుణాలు - రాష్ట్ర బీసీ చేనేత శాఖ మంత్రి సవితమ్మ

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో బీసీ భవనాలు నిర్మించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ,చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ తెలిపారు. బీసీ యువతకు ఆర్థిక దన్ను కలిగేలా స్వయం ఉపాధి పథకాలు అందజేయనున్నట్లు తెలిపారు. సోమందేపల్లి మండలం కేంద్రంలో రూ.80లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో నిర్మించనున్న భగీరథ కల్యాణ మండపం భూమి పూజా కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథితో కలిసి మంత్రి సవితమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమందేపల్లిలో అభివృద్ధి పనుల నిమిత్తం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నామన్నారు. మండలంలో రూ.5కోట్లకు పైగా నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామన్నారు. పట్టణంలో 1.40కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం ప్రారంభించామని, త్వరలో రోడ్లు వినియోగంలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. సోమందేపల్లిలో నాలుగు బోర్లు ఏర్పాటు చేసి తాగునీటి సమస్య పరిష్కరించామన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా పైప్ లైన్లు నిర్మించి 300 ఎకరాలకు సాగునీరు అందించామని తెలిపారు. ప్రస్తుతం రైతులు ఆ నీటితో పంటలు సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. త్వరలో జూనియర్ కళాశాలతో పాటు ఐటీఐ కూడా నిర్మించనున్నామని, వచ్చే ఏడాది నుంచి ఐటీఐ తరగతులు ప్రారంభం అవుతాయన్నారు. భగీరథ కల్యాణ మండపం నిర్మాణానికి సొంతంగా రూ.5లక్షలను అందించనున్నట్లు మంత్రి సవితమ్మ తెలిపారు. 26 జిల్లాల్లోనూ బీసీ భవన్ల నిర్మాణాలు రాష్ట్ర



వ్యాప్తంగా 26 జిల్లాలోనూ బీసీ భవనాలు కమ్యూనిటీ భవన నిర్మాణాలు చేపట్టనున్నట్లు మంత్రి సవితమ్మ వెల్లడించారు. సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని రాష్ట్రంలో అసంపూర్తిగా నిలిచిపోయిన బీసీ భవనాలతో పాటు కొత్త భవనాల నిర్మాణాలు చేపట్టాలని సూచించారని ఇందుకోసం నిధులు కూడా మంజూరుచేశారని మంత్రి సవితమ్మ వెల్లడించారు. త్వరలో ఈ భవనాల నిర్మాణాలు చేపట్టి వినియోగంలోకి తీసుకురానున్నామన్నారు. బీసీలు అంటేనే టీడీపీ, టీడీపీ అంటేనే బీసీలని, వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి అన్న ఎన్టీఆర్ టీడీపీ స్థాపించారని మంత్రి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భగీరథ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హత్యాయత్నానికి పాల్పడ్డ ఆరుగురు అరెస్ట్

- ఒక పిడిబాకు, కట్టెలు, రాళ్లు స్వాధీనం

తాడిపత్రి మేజర్ న్యూస్: హత్యాయత్నానికి పాల్పడ్డ ఆరుగురుని తాడిపత్రి రూరల్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పోలీసుల వివరాల మేరకు పట్టణంలోని పోరాట కాలనీకి చెందిన రెండు వర్గాల వ్యక్తులు మధ్య మనస్పర్థలు ఉన్నట్లు తెలిపారు.మల్లెల వేణు గోపాల్ ఏ పొట్టి వేణు మరియు అతని ప్రత్యర్థి బిజిలి రామాంజినేయులు ఇద్దరు గతంలో ఇద్దరు కలిసి వుండేవారు. ఇద్దరు పోరాట కాలనీ లో చెరో వర్గం ఏర్పాటు చేసుకున్నారు. అప్పటి నుండి ఇద్దరికీ మనస్పర్థలు ఉన్నాయి. గత 03.12.2024 వ తేదిన పొట్టి వేణు వర్గంలో ఉన్న మహమ్మద్ హుస్సేన్ తనకు కొడుకు పుట్టినాడు అని వరాల తోట దగ్గర గల పంప్ హౌస్ దగ్గర డిన్నర్ ఏర్పాటు చేసినారు. డిన్నర్ చేస్తున్న సమయంలో బిజిలి వర్గానికి చెందిన కొందరు పంప్ హౌస్ ప్రాంతాలలో తిరుగుతున్నారు అని పొట్టి వేణు కు తన వర్గం వారు ఫోన్ చేసి చెప్పగా,అంతట వారు అక్కడ నుండి కట్టెలు మరియు వేణు పిడి బాకు తీసుకోని బయటకు వచ్చి ఒక తోట దగ్గరకు రాగానే వారికి ఎదురుగా బిజిలి వర్గానికి చెందిన దండు శ్రీనివాసులు, హాజీ బాష మరియు అజయ్ మోటార్ సైకిల్ లో వస్తుండగా వారు వీరికి చంపడానికి తిరుగుతున్నారు వారు అనుకోని మేమే వారిని చంపితే మాకు ఇంక ప్రత్యర్థి వర్గం ఉండదు అనుకోని దండు శ్రీనివాసులు, హాజీ బాష , అజయ్ లపై



దాడి చేసి పొట్టి వేణు , వారి వర్గం వారు పిడి బాకు, కట్టెలు మరియు రాళ్ళతో కొట్టి చంపాలని ఉద్దేశంతో దాడి చేసినారు. అక్కడ ఎవరో వస్తుండగా వారు అందరు అక్కడ నుండి పారిపోయినారు. తాడిపత్రి డీఎస్పీ రామకృష్ణుడు ఆదేశాల శనివారం ఉదయం 10.00 గంటలకు తాడిపత్రి టౌన్ శివాలయం దగ్గర ఉన్నారని సమాచారం అందుకున్న తాడిపత్రి యు.పి.ఎస్ సి.ఐ శివ గంగాధర్ రెడ్డి, %వా×% ధరణి బాబు , సిబ్బందితో వెళ్లి పై అరుగురుని ను అరెస్టు చేసి హత్య చేయడానికి వాడిన పిడి బాకు, కట్టెలు , రాళ్ళు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు నైతిక విలువలు నేర్పాలి..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : విద్యార్థుల భవిష్యత్తు కోసం అటు ఉపాధ్యాయులు ఇటు తల్లిదండ్రులు సంయుక్తంగా కృషి చేయాలని నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి తెలిపారు. శనివారం అనంతపురం నగరంలోని శ్రీకృష్ణదేవరాయ నగరపాలక ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులను క్రమశిక్షణలతో నైతిక విలువలతో విద్యాబుద్ధులు నేర్పించడం ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. చిన్నారుల విషయంలో కొన్ని విషయాల్లో కచ్చితంగా ఉండాలన్నారు. సినిమాలు, టీవీలు సెల్ ఫోన్లు సెల్ ఫోన్ గేమ్స్ వీటికి దూరంగా ఉంచుతూ విద్య పట్ల ఆసక్తి కలిగించే నీతికథలను అందించాలన్నారు. బంధాలను బంధుత్వాలను అర్థమయ్యేటట్టు తెలియజేయాలన్నారు.



రంగోలి ముగ్గుల పోటీలను నిర్వహించి గెలిచిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు శారద, గంగోత్రి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ డేలో పాల్గొన్న మాజీ సర్పంచ్

బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా విద్యాశాఖ మంత్రిగా నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో తొలిసారి నిర్వహిస్తున్న తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశాలలో మాజీ సర్పంచ్ యశోద రాయుడు బుక్కపట్నం మండల కేంద్రంలో ఉన్న జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్ లో మెగా పేరెంట్-టీచర్స్ సమావేశంలో పాల్గొన్నారు మాజీ సర్పంచ్ యశోద రాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పండుగలా జరుపుకుంటున్న పేరెంట్స్ అండ్ టీచర్స్ డే ముఖ్య ఉద్దేశం ప్రతిఒక్క విద్యార్థి ప్రగతి గురించి, స్వయంగా తల్లితండ్రులు తెలుసుకోవాలని మరియు పాఠశాల అభివృద్ధి, సదుపాయలు మధ్యాహ్న భోజన విధానం , తల్లితండ్రులు స్వయంగా తెలుసుకోవాలి, మెరుగైన విద్యను సౌకర్యలని అందించడానికి తల్లితండ్రుల సలహాలు సూచనలు అందించడానికి వేదిక గా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు. అలాగే పాఠశాల ఆవరణంలో తల్లితండ్రులకు ముగ్గుల పోటీలు, తాడు లాగడం లాంటి పోటీలు నిర్వహించడం జరిగింది. పిల్లలు సాంస్కృతిక కార్యక్రమం నృత్యాలు అలరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు సయ్యద్ భాష , ఎస్ఎంసి చైర్మన్ భారతి కమిటీ సభ్యులు, స్పెషల్ ఆఫీసర్ రమాదేవి, ఉపాధ్యాయులు , విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మెగా పేరెంట్స్ డే



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుద్దెకుంట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలమురళీకృష్ణ అధ్యక్షత వహించి పిల్లల విద్యా వికాసానికి తల్లిదండ్రుల తోడ్పాటు ఎంతో అవసరం అని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ టి రత్నమ్మ మాట్లాడుతూ పేదరిక నిర్మూలన చదువు ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు మాజీ ఉప మండల అధ్యక్షులు గుడిపుటి తిమ్మప్ప మాట్లాడుతూ తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యం తోనే పిల్లల భవిష్యత్తు ఆధార పడి ఉంటుందని చెప్పారు. పాఠశాల పూర్వ విద్యార్థి అయిన కళ్యాణదుర్గం డిగ్రీ కళాశాల ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కొనంకి శ్రీధర్ మాట్లాడుతూ తనకు చదువు చెప్పిన గురువు సుబ్బరావును స్మరించుకుంటూ, తన గ్రామ ప్రజలు కుల,మత,రాజకీయాలకు అతీతంగా పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులకు సహకరిస్తారని, విద్యార్థుల యొక్క చదువు గురించి తల్లిదండ్రులు సంబంధిత ఉపాధ్యాయులతో చర్చించాలి, అంతేకాకుండా విద్యార్థుల మానసిక వికాసానికి స్వేచ్ఛనివ్వాలి. అందుకోసం తల్లిదండ్రులు పిల్లల మానసిక వికాసం పెంపొందించేందుకు అప్పుడప్పుడు వాళ్లతో కొన్ని విషయాలు గురించి చర్చించాలి, బడికి వెళ్లి ఉపాధ్యాయులతో వాళ్ళ పిల్లల యొక్క స్థాయిని తెలుసుకోగలగాలన్నారు. తల్లిదండ్రుల ప్రతిరోజు చేసే శారీరక శ్రమను, విద్యార్థులు తరగతి గదిలో చేసే మానసిక శ్రమను పోల్చుకోవాలి, మీ పిల్లలే మీ భవిష్యత్తు కాబట్టి పిల్లల కోసం సమయాన్ని కేటాయించాలి. అందుకోసం అప్పుడప్పుడు మీ విద్యార్థుల కోసం మీ బడికి వెళ్లి సమయం వెచ్చించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలతో తస్మాత్ జాగ్రత్త..

- వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన జై భీమ్‌రావ్ భారత్ పార్టీ రమావత్ చందునాయక్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రవంతంగా ఉండాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు రమావత్ చందు నాయక్ అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు సైబర్ నేరాల పట్ల తస్మాత్ జాగ్రత్త వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో



గుంతకల్లు నియోజకవర్గం గిరిజన యువ నాయకులు గోవింద నాయక్, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులు..

- తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- పాఠశాలకు 50వేల రూపాయలు విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- గత ఐదేళ్లలో విద్యా వ్యవస్థను నాశనం చేశారు
- పిల్లల్ని గంజాయి మత్తుకు అలవాటు పడేలా చేశారు
- ఈ వ్యవస్థల్ని మంత్రి నారా లోకేష్ పూర్తిగా మారుస్తున్నారు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ బడులను తీసుకెళ్లే విధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకుంటున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శనివారం అనంతపురం నగరంలో జరిగిన తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా రాజేంద్ర మున్సిపల్ హై స్కూల్లో ఆయన పీటీఎం సమావేశాలకు హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే దగ్గుపాటికి ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. పాఠశాల అభివృద్ధి కోసం తనవంతుగా 50వేల రూపాయలు ఆర్థిక సాయం ఎమ్మెల్యే దగ్గుపాటి అందించారు. ఆ తర్వాత తపోవనంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల తో కలిసి ఆయన భోజనం చేశారు. తపోవనంలోని జెడ్పి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి పాఠశాల అభివృద్ధికి50వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విద్యార్థులనడిగి పాఠశాలలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు చదువు బాగా చెబుతున్నారా... అలాగే మధ్యాహ్న భోజనం ఎలా ఉందన్నది ఆరా తీశారు. పిటిఎం సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం అని తల్లిదండ్రులనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడు ఇలాంటి సమావేశాలు



జరగలేదన్నారు. ఇది మంత్రి నారా లోకేష్ చొరవ వలనే జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో విద్యావ్యవస్థ పూర్తిగా అధ్వాన్నంగా మారిందని.. ముఖ్యంగా పాఠశాల స్థాయిలోనే గంజాయికి అలవాటు పడే దారుణమైన పరిస్థితులు చూశామన్నారు. ఈ వ్యవస్థలన్నింటిలోనూ మార్పులు చేసేందుకు నారా లోకేష్ కృషి చేస్తున్నారని దగ్గుపాటి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఎక్కువగా దిగువ మధ్య తరగతి, పేదవారే ఉంటారని... వారు పని ఒత్తిడి వలన పిల్లలకు సరిగా సమయం కేటాయించలేకపోతుంటారని.. అయితే ఇలాంటి సమావేశాలు జరిగినప్పుడు కచ్చితంగా హాజరు కావాలన్నారు. మీ పిల్లలు ఎలా చదువుతున్నారన్నది ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు పిల్లల చదువు గురించి తల్లిదండ్రులకు తెలియజేయవలసిన బాధ్యత ఉందన్నారు. ముఖ్యంగా ఇక నుంచి మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సమావేశాలు నిర్వహించి ప్రతి క్లాస్ టీచర్ తరగతి గదిలో.. ప్రతి విద్యార్థికి సంబంధించిన అంశాలను తల్లిదండ్రులతో చర్చించాలన్నారు. చదువులో వెనుకబడిన లేదా విద్యార్థుల ప్రవర్తన సరిగా లేకపోయినా అది తల్లిదండ్రులను దృష్టికి తీసుకురావాలన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఇప్పుడు విద్యార్థులకు హెూలీ స్టిక్ కారులు కూడా ఇస్తున్నారని.. దీనివలన విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి చదువు ఎలా ఉందన్న సమగ్ర వివరాలు ఇందులో ఉంటాయన్నారు. మంత్రి నారా లోకేష్ ఎన్నో విభిన్నమైన కార్యక్రమాలతో విద్యా వ్యవస్థను మరో మెట్టు ఎక్కిస్తున్నారని దగ్గుపాటి అన్నారు. భవిష్యత్తులో పూర్వ విద్యార్థుల సమావేశాలు కూడా నిర్వహించి పాఠశాల అభివృద్ధికి దోహదపడే విధంగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్వో ఈబి దేవి, ఆర్డిఓ కేశవ నాయుడు, ఎమ్మార్వో హరికుమార్, ఎంఈఓ వెంకటస్వామి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి.ఎల్.ఎన్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, మాజీ కార్పొరేటర్ సరళ, రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షుడు తొండపునాటి, రమేష్, మహిళా నాయకురాలు వడ్డే భవాని, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, చేపల హరి, ఇస్మాయిల్, శ్రీ వర్ధన్, చలపతి, స్కూల్ కమిటీ నాయకులు, ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు

## రాప్తాడు జెడ్పీ పాఠశాల పిటిఎం సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాప్తాడు నందు మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం అంగ రంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రాప్తాడు నియోజకవర్గ శాసనసభ సభ్యులు పరిటాల సునీత గారు హాజరయ్యారు. కార్యక్రమానికి దాదాపు 300 మంది తల్లిదండ్రులు హాజరై వారి బిడ్డల చదువు గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని వారి ప్రోగ్రెస్ రిపోర్ట్స్ అందుకున్నారు. కార్యక్రమంలో రాప్తాడు సర్పంచ్ తిరుపాల్, మండల కన్వీనర్ కొండప్ప, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సి ఐ.శ్రీ హర్ష, ఎంపీడీవో, తహసిల్దార్ విజయలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ ప్రసన్న, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రగతి గురించి, పాఠశాల మౌలిక వసతుల గురించి ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రధాన ఉపాధ్యాయులు సాంబశివ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు దాతలు దాదాపు రెండు లక్షల వరకు విరాళాలు ప్రకటించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబశివ ఈ కార్యక్రమాన్ని నిర్వహించి పాఠశాలకు ఆర్థిక సహకారం అందిస్తున్న గ్రామ పెద్దలందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సంవత్సరం పాఠశాల నుండి రాష్ట్రస్థాయి కి ఎంపికైన ఖో ఖో,త్రో బాల్, హ్యాండ్ బాల్ క్రీడాకారులను మెడల్ ద్వారా సత్కరించి పాఠశాల పీడీ లైన ఎన్.



కేశవమూర్తి, బి, రాజశేఖర్ రెడ్డి సీనియర్ క్రీడాకారుడు సి ఆదినారాయణ ను అభినందించారు. అదేవిధంగా పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని, వివేక వివేకానంద విగ్రహాన్ని నెలకొల్పడా నికి ఆర్థిక సహకారం అందించిన కొండప్ప, ఇంద్రశేఖర్ ని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తిరుపల్, మండల కన్వీనర్ కొండప్ప, తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో, ఎంఈఓ మల్లికార్జున పాల్గొన్నారు. కార్యక్రమంలో విచ్చేసినటువంటి తల్లిదండ్రులు విద్యార్థుల సహా మధ్యాహ్న భోజనము కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రోజారమణి, అంజన్న దేవి, రాజేశ్వరి, గోపాల్ రెడ్డి, కేశవయ్య, లక్ష్మన్న, నల్లప్ప, సాయి ప్రసాద్ మిగతా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ -టీచర్ మీటింగ్ ప్రోగ్రాం గ్రాండ్ సక్సెస్

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో తొలిసారి నిర్వహిస్తున్న తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశాలలోభాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం శింగనమల నియోజకవర్గంలో, బుక్కరాయసముద్రం మండలం, సిద్దారాంపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన “మెగా పేరెంట్స్-టీచర్ మీటింగ్” కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యారు.”డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం”పథకం కింద విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ భావిభారత పౌరులైన విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు బాటలు వేస్తూ,విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు,టీచర్లతో పాటు తల్లిదండ్రుల బాధ్యత చాలా అవసరమని పేర్కొన్నారు.టీచర్లు విద్యను బోధించి,విద్యాబుద్ధులు నేర్పిస్తారని,పిల్లలు సమాజం పట్ల క్రమశిక్షణతో మెలిగేందుకు తగు జాగ్రత్తలు తల్లిదండ్రులు తీసుకోవాలని తెలిపారు.మొక్కయి వంగానిది మానై వంగున .... అనే మహనీయులు మాటలను గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాల అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గ,రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తల్లిదండ్రులు ను భాగస్వాములను చేస్తూ, సమావేశం ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలిపారు.



## జడ్పీ పాఠశాలకు పూర్వ విద్యార్థి రాయల్ మురళి రూ. 50 వేలు ఆర్థిక సహాయం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం తపోవనంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హాజరయ్యారు. పూర్వ విద్యార్థిగా తనవంతుగా జడ్పీ ఉన్నత పాఠశాలకు 50వేల రూపాయలను



పాఠశాల యాజమాన్యానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి అందించారు. రాయల్ మురళిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, నాయకులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు రద్దు నిర్ణయం సరికాదు

- ముస్లిం మైనార్టీ సంఘాల ఘోష
- జమాతే ఉలేమాయే హింద్ ఆధ్వర్యంలో అనంతలో సదస్సు - వేలాదిగా తరలి వచ్చిన ముస్లింలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ముస్లిం మైనారిటీ సమాజానికి సంబంధించిన వక్ఫ్ బోర్డు బిల్లు ను కేంద్రం ఉపసంహరించుకోవాలని అనంతపురం ఉమ్మడి జిల్లాల ముస్లిం మైనార్టీ సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం సాయంత్రం అనంతపురం జూనియర్ కళాశాల మైదానంలో జమాతే ఉలేమాయే హింద్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల సదస్సును నిర్వహించారు. వక్ఫ్ బోర్డు ప్రాధాన్యత, ముస్లింలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రాజ్యాంగ పరిధిలో ముస్లింల విధులు, వారికి కేటాయించిన స్థలాలకు సంబంధించిన పూర్తి వివరాల గురించి ఇందులో ఉలేమాలు వివరించారు. ప్రధానంగా వక్ఫ్ స్థలాల బాధ్యత పూర్తిగా ముస్లింలకు సంబంధించిన వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. తమకు సంబంధించిన ఆస్తులను తమకు కాకుండా చేసేందుకు దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. ముస్లిం మైనార్టీలకు సంబంధించిన అనేక అంశాలను పరిగణలోకి తీసుకొని వారిని ఇబ్బందులకు గురి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వాలు తమ విధానాలను అనుసరిస్తున్నాయని తెలిపారు. ముస్లింలపై జరుగుతున్న అన్యాయాలు వారికి ఒత్తిడిలకు గురిచేసి ఇబ్బందులను పెట్టే దిశగా ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టే దిశగా ముస్లిం మైనార్టీలు సంఘటితంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో ముస్లిం మైనార్టీలకు సంబంధించి వారి ఆస్తుల పరిరక్షణ ఇతర అంశాలను పరిరక్షించుకునే క్రమంలో అంతా ఏకమై ఒక తాటిపైకి వచ్చి వాటిని పూర్తిస్థాయిలో పరిరక్షించుకున్న చరిత్ర ముస్లింలదని వారు తెలియజేశారు. ప్రస్తుత సమాజంలో ఐక్యంగా ఉండి తమ సమస్యలను తాము పరిష్కరించుకుందామని వారు పిలుపునిచ్చారు. తమ ఆస్తులను కాజేసేందుకు ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను ఉమ్మడిగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో వేలాది సంఖ్యలో ముస్లిం మైనార్టీలో పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాది సంఖ్యలో ముస్లిం మైనారిటీ ప్రజలు పాల్గొని రద్దు చేయాలని, ముస్లిం వర్గాలపై జరుగుతున్న దాడులు అన్యాయాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలని డిమాండ్ చేశాయి. ముఖ్యంగా వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజ అభివృద్ధికి మాత్రమే విని యోగిస్తారని అందువల్ల ముస్లింల స్థితిగతులు సంక్షేమం ను దృష్టిలో ఉంచుకొని కేంద్రం వెంటనే రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని పలువురు ముస్లిం సంఘాల ప్రతినిధులు కోరారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు ద్వారా అక్రమ దారులకు పట్టం కట్టే విధంగా ఉందని యావత్ ముస్లిం ప్రజానీకం భావిస్తున్నట్లు పలువురు పేర్కొన్నారు. ముస్లిం ప్రజలకు ఎంతో ప్రమాదకరంగా ఉన్న ఈ అంశాన్ని కేంద్రం పరిశీలించి ముస్లిం సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని బహిరంగ సభలో పాల్గొన్న వక్తలు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ సంఘాల ప్రజా సంఘాల నాయకులు, అన్ని జమాతుల ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ఆహ్వానితులుగా మౌలానా సబీల్, మౌలానా ముస్తాక్ అహ్మద్, మౌలానా సయ్యద్ మాసూమ్ సాఖిబ్, ముస్తాక్ అహమ్మద్ జబీర్, తహపూజ్ దస్తూర్, ఖాజీ హయత్ భాష, ఖతీబ్ ఆరిఫ్ సాహెబ్, క్వాజీ జహీర్ అహ్మద్, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, హీరాపురం ఫయాజ్ భాష, దాదా గాంధీ, ఏకేఎస్ ఫయాజ్, సిపిఐ జాఫర్, న్యాయవాది రసూల్, మౌలానాలు ఉలేమాలు ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అన్ని విధాలా అండగా కూటమి ప్రభుత్వం

- ఏపి పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలో ప్రభుత్వ హైస్కూల్ నెం-2లో శనివారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏపి పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు హాజరై తల్లితండ్రులు,ఉపాధ్యాయులు,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మంచి పౌరులు తయారుచేయడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది గుర్తించి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రం అంతటా ప్రభుత్వ పాఠశాలలలో ఈ సమావేశాలు నిర్వహించడం జరుతున్నదని అన్నారు. పిల్లలు మంచి చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు దక్కించుకుని రాష్ట్ర ప్రతిష్టను కాపాడాలని కోరారు.విద్యార్థులకు ప్రస్తుత ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా సూచించిన ప్రకారం పోషకాలతో కూడిన ఆహారం డొక్కా సీతమ్మ పేరుపై మధ్యాహ్న బడి భోజనం అందిస్తున్నది అని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. తల్లితండ్రులు కూడా తమ పిల్లల చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర ద్వారా



యూనిఫామ్స్, బూట్లు, పుస్తకాలు, టై, తదితరవన్ని అందజేయడం జరుతున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లక్ష్మిదేవి, ప్రధానోపాధ్యాయులు గురుప్రసాద్, రామకృష్ణ,ఎస్ఐ జయరామిరెడ్డి, పాఠశాల కమిటీ ఉపాధ్యక్షులు దాదాఖలందర్, ఎఎస్ఎం ధనలక్ష్మి,మహిళా పోలీస్ శశికళ,ఉపాధ్యాయులు నరసింహా రెడ్డి,నూరుద్దీన్, పూర్వ విద్యార్థి నరసింహులు, మహబూబ్ బాషా,తల్లితండ్రులు పాల్గొన్నారు.

# జనశక్తి నగర్ ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు 41వ డివిజన్ జనశక్తి నగర్ లో మునిసిపల్ ప్రాథమిక స్కూల్లో తల్లిదండ్రులు హెడ్మాస్టరు టీచర్లు శనివారం మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చదువులలో ప్రగతిని, ఉపాధ్యాయుల బోధనలను, పాఠశాలలో సమస్యలను, వసతులను, ప్రభుత్వం విద్యార్థుల కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. విద్యకున్న ప్రాధాన్యత గురించి ఉపాధ్యాయులు వివరించారు. ఈ సమావేశంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ వన్నూరప్ప, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ,నగర కార్యదర్శి మురళి, సువర్ణ ,లోకేష్ ,ఆచారి ,షేక్షావలి ,హరికృష్ణ ,దళిత తేజం ఈశ్వరయ్య ,పరమేష్, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి చంద్రశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ బీకే పార్థసారథి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ మాతృమూర్తి పత్తి సరోజమ్మ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి శనివారం పత్తి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతపురంలోని చంద్రశేఖర్ స్వగృహానికి వెళ్లి పత్తి సరోజమ్మ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శోకసంద్రంలో ఉన్న పత్తి చంద్రశేఖర్ కుటుంబాన్ని ఎంపీ పార్థసారథి పరామర్శించి ఓదార్చారు.



# శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమంలో సుబ్రహ్మణ్యస్వామి షష్టి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ అనంతేశ్వర స్వామి దేవస్థానం, శ్రీశ్రీశ్రీ శివబాలయోగి ఆశ్రమం లో కుమార సుబ్రహ్మణ్య స్వామి షష్టి సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వార్లకు విశేష పంచామృత సుగంధ ద్రవ్య అభిషేక హారతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల స్వహస్తాలతో స్వామివారికి పంచామృత అభిషేకం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్, వైస్ ప్రెసిడెంట్ దేవరాజు, సెక్రటరీ మల్లికార్జున, ట్రెజరర్ ప్రసాద్, చెన్నకేశవులు, లక్ష్మీనారాయణ, జూటూరు మహేష్ బాబు ఇతర కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

# గ్రామాల్లో రాత్రి సమయాలలో అనవసరంగా తిరగకండి..

- సీఐ కౌలుట్లయ్య

## ఆకులేడు గ్రామంలో ప్రత్యేక అవగాహన సదస్సు

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలంలోని ఆకులేడు గ్రామంలో శింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎస్ఐ శరత్ చంద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని సూచించారు.ప్రజలంతా ఎటువంటి నేరాల జోలికి వెళ్ళకుండా ప్రశాంతంగా జీవించాలని సూచించారు.సైబర్ నేరాలకు చాలా దూరంగా వుండాలని సూచించారు.కేబుల్ వైర్ల దొంగతనాలు,ఇసుక అక్రమ రవాణా వంటి వాటికి దూరంగా వుండాలన్నారు. అనవసరంగా రాత్రి సమయాలలో తిరగకూడదని తెలియజేశారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలియజేశారు.గ్రామంలోని ప్రధాన సెంటర్ తో పాటు దేవాలయాల ఆవరణంలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించారు.ప్రజలకు ఎలాంటి సమస్యలున్న పోలీస్ స్టేషన్ కు వచ్చి పోలీసులకు విన్నవించుకోవచ్చని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి..

## – జీసీడీఓ సంపూర్ణ

తనకల్లు, మేజర్ న్యూస్ : జప్రతి విద్యార్థి విలు వలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జి సి డి ఓ సంపూర్ణ పేర్కొ న్నారు. మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో ఏర్పాటుచేసిన తల్లి దండ్రులు ఉపాధ్యా యుల ఆత్మీయ సమావేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జి సి డి ఓ సంపూర్ణ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆత్మీయ సమా వేశాన్ని ప్రతిష్టాత్మ కంగా చేపట్టిం దన్నారు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ఎన్నో జాగ్రత్తలు వహించాలన్నారు విద్యార్థులకు కేవలం విద్య కాకుండా క్రీడల్లో ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్య క్రమంలో పాల్గొనే విధంగా ప్రోత్సహిం చాలన్నారు. విద్యార్థులు పాఠశాల నుండి ఇంటికి వచ్చిన వెంటనే వారికి ఇంటి వద్ద చదివించడం తల్లిదండ్రులు బాధ్యత అన్నారు అలాగే విద్యార్థులకు నడవ డికలు, వారి యొక్క అలవాట్లపై తల్లిదం డ్రులు ప్రత్యేక దృష్టి సాధించాలని సూ చించారు. అనంతరం మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లా డుతూ వ్యక్తి ఉన్నత స్థానానికి ఎదగాలంటే విద్యార్థి దశ కీలకమని వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాల న్నారు. అంతే ఉపాధ్యాయుల విలువలతో కూడిన విద్య బోధించాలని అప్పుడే ఉన్నత చదువులు చదివేం దుకు అవకాశాలు ఉంటాయన్నారు. విద్యార్థులకు విద్య తోపాటు క్రమశిక్షణ ఎంత అవసరమని ఆయన తెలిపారు. 170 మందికి పైగా తల్లిదండ్రులు తో ఆత్మీయ సమావేశం నిర్వహించి విద్యా ర్థులకు ఆట పోటీలు నిర్వహించి గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యా ర్థుల యొక్క ప్రతి భాకార్డులను తల్లిదండ్రులకు ఇవ్వడంతో గతంలో కన్నా మెరుగైన మార్కులు మార్కులతోపాటు వసతులు మెరుగ్గా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అమిదాబి, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, ఉపా ధ్యాయులు టిడిపి నాయకులు శ్రీధర్ రెడ్డి బాలకృష్ణ, స్కూల్ కమిటీ చైర్మన్ విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బడులు పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ ప్రణాళికలు..

## – ఎంపీపీ ఆదినారాయణ యాదవ్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదం డ్రుల సమన్వయం భాగస్వామ్యంతో ప్రభుత్వ బడులు, విద్యార్థుల ఉజ్వల్ భవిష్యత్తు తీర్చిది ద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొం దించిందని అందులో భాగంగా శనివారం రాష్ట్రవ్యాప్తంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక బాలికోన్నత పాఠ శాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పేర్కొన్నారు. పిల్లలను బడులకు పంపడంతో పాటు బడులకు అవసరమై న మౌలిక వసతులు కల్పన, అభివృద్ధి, పాఠశాల పర్యవేక్షణ బాధ్యతలను ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు తల్లిదండ్రులు చేపట్టా లన్న ప్రభుత్వ ఆశయం నెరవేరేలా ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందిం చాలన్నారు. పాఠశాల అభివృద్ధి కమిటీ, స్థానిక ప్రజాప్రతిని ధులు, అధికారులు పాఠశాల అవసరా లను గుర్తించి వాటిని తీర్చేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు, గ్రామీణ ప్రాంతాల లోని విద్యార్థులలో దాగి ఉన్న క్రీడ, విద్యా నైపుణ్యాలను గుర్తించి వాటికి మరింత మెరుగులు అందిం చడానికి చర్యలు తీసుకోవాలన్నారు, నిరుపేదల సైతం సమాజంలో ఉన్నచ స్థాయి చేరుకోవడానికి విద్య ఒక ఆయుధంగా పనిచేస్తుందన్నారు, గత వైకాపాలనలో అస్తవ్యస్తమైన విద్యా వ్యవస్థను సరిదిద్దడానికి కూటమి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింద న్నారు. విద్యార్థి దశ నుండి చిన్నారులను క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిది ద్దడానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు..ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సూర్యనారాయణ, టిడిపి మండల కన్వీనర్ కరణం ప్రభా కర్, బాబి, ఎంఈఓ రమణప్ప, వాళ్ల చాలా ఉపాధ్యాయులు రమాదేవి, ఉపాధ్యా యులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో విద్యను అభ్యసించాలి

**– అంకిత భావంతో ఉపాధ్యాయులు విధులు నిర్వర్తించాలి – ప్రతి విద్యార్థికి నేడు విద్య అవసరం**

**– పిల్లలు సక్రమ మార్గంలో నడవాలంటే తల్లిదండ్రుల బాధ్యతగా మెలగాలి– ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట**





కదిరి, మేజర్ న్యూస్: ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకో వాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. పట్టణం లోని ప్రభుత్వం బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన విద్యార్థుల, తల్లి దండ్రులు ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ బ్లూ హాజరయ్యారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ రాక సందర్భంగా ఆయా పాఠశాలలో విద్యార్థులు ఎమ్మెల్యే పై పూల వర్షం కురిపించారు.తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాదను ఉపా ధ్యాయులు స్కూల్ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు .

అనంతరం ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను మంచి మార్గంలో నడిపిం చాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం విపరీతంగా పెరగడం వల్ల మానవతా విలు వలు బాగా లోపిస్తు న్నాయని, చిన్ననాటి నుంచి పిల్లలకు నైతిక విలువలు పాటించేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఆధునిక సమాజంలో మొబైల్ ను విపరీతంగా వాడకం వల్ల మనిషికి మంచి కంటే చెడు ఎక్కువగా జరుగుతోం దన్నారు. దీనివల్ల ప్రతి మనిషికి అత్యంత ప్రమాద కంగా మారిందన్నారు. మన పిల్లలు సక్రమమైన మార్గంలో నడవాలంటే తల్లిదండ్రులు తమ బాధ్యతలు గుర్తించి కుటుంబం మధ్య ఎక్కువ సమయం గడిపే విధంగా చూడా లన్నారు.తల్లిదండ్రులు తమ పని ఒత్తిడిలో ఉండి తమ పిల్లల పట్ల శ్రద్ధ పెట్టకుండా వదిలేస్తే విద్యార్థుల భవిష్యత్తు భవిష్యత్తు అంధకారం లోకి నెట్టేసిన

వారమవుతామన్నారు. అందుకే వారిపై నిరంతరం పర్యవేక్షించాలని ఎమ్మెల్యే తల్లిదం డ్రులకు సూచించారు. పిల్లలతో తల్లిదం డ్రులు స్నేహపూరిత వాతావరణం లో గడిపే విధంగా చూసు కోవాలన్నారు. నూతన టెక్నాలజీ వల్ల పిల్లలు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మధ్య దగ్గర సంబంధాలు బాగా తగ్గిపోతున్నా యని ఎమ్మెల్యే అన్నారు. మానవతా విలువలను పెంపొం దించడానికి కూటమి ప్రభుత్వం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయక త్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో నేడు పిల్లల తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశాన్ని ఉపాధ్యాయు

లతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడం అభినందిం చదగ్గ విషయమ న్నారు. విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ,మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి విద్యార్థికి నేడు విద్య ఎంతో అవసరం అన్నారు...విద్య ఉంటేనే విజ్ఞానం ఉంటుందనే విష యాన్ని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తెలుసుకోవాల్సిన

అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం ఈరోజు విద్యార్థుల సంక్షేమం కోసం ఎన్నో సౌకర్యాలను కల్పిం చేందుకు కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాల లను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు రోజు మధ్యాహ్నం మంచి పౌష్టికఆహారాన్ని అందిస్తోందన్నారు. అంతే కాకుండా నాణ్యమైన విద్యార్థులకు నూతన దుస్తులు, కాళ్లకు ధరించే బూట్లు చదువుకునేందుకు బ్యాగు పుస్తకాలు వారు ఆరోగ్యంగా ఉండడానికి పౌష్టికా హారాన్ని అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుం దన్నారు. ప్రతి ఒక్కరూ మంచి ప్రభు త్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,మంత్రి నారా లోకేష్ చేస్తున్న ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాలను ప్రతి విద్యార్థి తల్లిదం డ్రులు తప్పనిసరిగా గుర్తుపెట్టుకుని మనస్ఫూర్తిగా ఆదరించాలని ఎమ్మెల్యే కోరారు. పాఠశాలలో ప్రగతి సాధించడం విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్టు కార్డులను ఎమ్మెల్యే కందికుంట చేతుల మీదుగా అందజేశారు. విద్య వల్ల జరిగే మంచి , సెల్ వాడకం వల్ల జరిగే నష్టం పై విద్యార్థులచే నిర్వహించిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీఓ వివిశర్మ, ఎంఈఓ చిన్నకృష్ణ, ఓబుల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వెంకటాచలం, లియా కత్ , ఉపాధ్యా యులు, స్కూల్ కమిటీ చైర్మన్లు, తల్లి దండ్రులు, విద్యార్థులు తది తరులు పాల్గొ న్నారు.

# పిల్లల భవిష్యత్ కోసం ముందడుగు వేద్దాం

## తల్లిదండ్రుల సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: పిల్లల భవిష్యత్తు కోసం మనమంతా ఒక అడుగు ముందడుగు వేద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. ఓడి చెరువు మండలం కొండకమర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యా యులు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. సమా వేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పిల్లల భవిష్యత్తు కోసం ఒక మంచి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమావేశాన్ని చేపట్టిందని గుర్తు చేశారు. విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో విద్యను అభ్యసించి సక్రమమైన మార్గంలో తమ జీవిత భవిష్యత్తును ఏర్పా టు చేసుకోవాలని సూచించారు. మొబైల్ వాడకం వల్ల మన జీవితాలను పాడు చేసుకోవద్దని ,విద్యతో బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. అదే మొబైల్ తో గూగుల్ యాప్ ద్వారా లేదా వికీపీడియా ద్వారా విద్యతో పాటు తనకి ఇష్టమైన కళారంగా లను ఎంచుకొని అందులో నూతన టెక్నాలజీ ని అలవ ర్చుకోవాలని తెలి పారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు కూడా ప్రత్యక్ష శ్రద్ధ వహించి వారితో ఎక్కువసేపు గడిపే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. అనంతరం ఈ ఆత్మీయ సమావేశం లో నిర్వహించిన పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమ తులు అందజేశారు. పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో అనే పోస్టర్ ను ఓ డి చెరువు మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా పోస్టర్ ను ఆవిష్క రించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాం స్కృతిక నృత్యాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు భాస్కర్ ఎంఈఓ సురేష్, రమణ, స్కూల్ కమిటీ చైర్మన్ రవి మండల టిడిపి కన్వీనర్ జయ చంద్ర,టిడిపి సీనియర్ నాయకులు జాకీర్, రాజారెడ్డి, అంజనప్ప, ఇర్షాద్, షాన్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ జీతాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి

అనంతపురము రూరల్‌మేజర్ న్యూస్ : నగర పాలక సంస్థలో కోవిడ్, మలేరియా, గార్బేజ్, క్లాప్ ఆటో కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్‌కు శనివారం వినతిపత్రం అందచేశారు. ఎమ్మెల్యే స్పందింస్తూ సీఎఫ్ఎంఎస్‌లో పెండింగ్‌లో వున్న ఆగస్టు ,సెప్టెంబర్ నెలల జీతాలు జనరల్ ఫండ్ ద్వారా ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు డా. చెన్నోళ్లతిరుపాలు, అధ్యక్షులు ఎం.అజయ్ బాబు,గౌరవసలహదారులు సి వెంకటేష్,ఉపాధ్యక్షులు : కె ఆర్ సురేష్ బాబు,కార్యదర్శి ఎస్ వెంకటేశులు,కోశాధికారి ఎం ఓబులేసు,రాయుడు,రాఘవ,ప్రవీణ్,సభ్యులు పాల్గొన్నారు.



# పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడి వైపు ఒక అడుగు

పరిగి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలం ఏపీ ఆర్ ఎస్ పాఠశాలలో అట్టహాసంగా మెగా పేరెంట్స్ డే మీటింగ్ పాఠశాల ప్రిన్సిపల్ ఎన్. వి మురళీధర్ బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు . తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో హసీనా సుల్తానా విద్యాశాఖ అధికారి లక్ష్మీదేవి శేషాచలం డాక్టర్ స్వరూప రెడ్డి హాజరయ్యారు. అదేవిధంగా పూర్వ విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశాన్ని ఘనంగా విజయవంతం చేశారు ఈ సందర్భంగా పాఠశాల లో తల్లులకు రంగోలి తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులకు హోలీస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్, హెల్త్ కార్డులను తల్లిదండ్రుల సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోసాల్మన్ రాజ్ భాస్కర్ రెడ్డి పర్యావరణవేత్త జడ్పిటిసి శ్రీరాములు ఎస్ఎంసి చైర్పర్సన్ కుమారి, వైస్ చైర్మన్ హెచ్ రామాంజనేయులు భగత్ సింగ్ సేవా సమితి అధ్యక్షులు కార్తీక్ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



ధనాపురంలో: మండల పరిధిలోని ధనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం ప్రధానోపాధ్యాయిని జ్యోతిర్మయి ఆధ్వర్యంలో ఎస్ఎంసి చైర్మన్ శివలింగ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయిని జ్యోతిర్మయి మాట్లాడుతూ తల్లితండ్రులు ప్రతి ఒక్కరు పిల్లలని సక్రమంగా బడికి పంపించాలి చదువుతోనే వారి భవిష్యత్తు బాగు పడుతుంది అని అలాగే నేటి బాల బాలికలు రేపటి దేశ పౌరులు అని కొనియాడారు. పిల్లల చదువే పెద్దలకి ఆస్థి అని చెప్పడం జరిగింది. అలాగే విద్యార్థి తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు ,టగ్ ఆఫ్ వార్ పెట్టి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిటి మహేష్ సుకన్య ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి వైస్ ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు

# పోరాటయోధుడు కామ్రేడ్ పూలకుంట సంజీవులు

## – సీపీఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ – నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో ఘనంగా పూలకుంట సంజీవులు 26వ వర్ధంతి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** పేదల అభివృద్ధి కోసం భూస్వాముల, పెత్తందారులపై ఉద్యమించిన పోరాటయోధుడు పూలకుంట సంజీవులు అని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పేర్కొన్నారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో రంగయ్య అధ్యక్షతన స్వాతంత్ర్య సమరయోధుడు పూలకుంట సంజీవులు 26వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పెద్దఎత్తున పార్టీ నాయకులు, వారి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..స్వాతంత్ర సమరయోధుడు వ్యవసాయ కార్మిక సంఘ ఉద్యమ నేత పూలకుంట సంజీవులని ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఒక రచయిత, కవి, గాయకుడిగా ప్రజల సమస్యల పట్ల రచనలు చేసి ప్రజలకు అందించేవారన్నారు. గ్రామస్థాయిలో సీపీఐ పార్టీ నిలబడిందంటే అందుకు సంజీవుల కృషి అని గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై కరపత్రాలను ముద్రించి ప్రజలకు పంచి వారిలో చైతన్యాన్ని నింపేవారన్నారు. జిల్లాలో ప్రారంభ రోజుల్లో సభ్యత్వం తీసుకున్న అతికొద్ది మందిలో సంజీవులు ఒకరని, సీపీఐ పార్టీ జిల్లా తొలి ప్రధాన కార్యదర్శిగా ఆయన ఎన్నో సేవలందించారన్నారు. అప్పట్లో కొండలు, కోనలు, గుట్టలు, కుంటలు, చెరువులు పెత్తందారుల ఆధీనంలో ఉండేవని, ఆ సందర్భాలలో పెత్తందారులతో పోరాడి పేదలకు న్యాయం చేకూర్చే వరకు యోధుడిగా పాల్గొనే వ్యక్తి సంజీవులని తెలియజేశారు. రాజకీయాలు కొన్ని కుటుంబాలకే పరిమితమైన రోజుల్లో భూస్వాములు పెత్తందారులపై తిరగబడ్డ వ్యక్తి సంజీవులని, ఏ సమస్య వచ్చినా ఉన్నతాధికారులతో ధైర్యంగా పోరాడి సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాడే గొప్ప వ్యక్తి అని అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలతో ఎర్రజెండా నీడలో కన్నుమూశారని, ఆయన ఆశయాలను ప్రతిఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం శ్రీరాములు, జి గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య, మల్లికార్జున, రమణయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి సంతోష్ కుమార్, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నప్ప యాదవ్, పెద్దయ్య, నాగరాజు, రామకృష్ణ, పూలకుంట సంజీవులు కుమారులు, మనవాళు వడ్డే జయంత్, విజేయుడు, అమర్ నాథ్, రాజశేఖర్, గోగుల పూలకుంట అనిల్ కుమార్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సూర్యనారాయణ, బండారు శివ, మల్లెల శ్రీనివాసులు, రామాంజనేయులు, చిన్న రాయుడు, ఓంకారు, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఏ కృష్ణుడు, నగర సహాయ కార్యదర్శి అలిపిర, రమణ తదితరులు పాల్గొన్నారు.







## పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడి వైపు ఒక అడుగు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డులోని అల్లూరి సీతారామరాజు మునిసిపల్ ప్రైమరి స్కూల్ హెచ్ఎం గౌతమీ ఆధ్వర్యంలో తల్లితండ్రులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వార్డు కౌన్సిలర్ దుర్గ మంజుల నవీన్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న పథకాల గురించి వివరించారు. అలాగే తల్లితండ్రులు తమ పిల్లలని బడికి పంపించాలని చదువుతోనే వారి భవిష్యత్తు బాగు పడుతుంది అని నేటి బాల బాలికలు రేపటి దేశ పౌరులు అని కొనియాడారు. అలాగే పిల్లలకు అట పోటీలు మరియు ముగ్గుల పోటీలు పెట్టి వారికీ బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గౌతమీ, ఉపాధ్యాయ రాలు గాయత్రి, బీసీ సెల్ ప్రెసిడెంట్ దుర్గ నవీన్, సచివాలయం సెకరేట్రి త్రివేణి, చందు, మరియు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రులు – ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : బాపూజీ మునిసిపల్ ప్రాథమిక పాఠశాల నందు ఘనంగా తల్లిదండ్రులు – ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు ఎం గోబ్రే నాయక్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి గురించి తెలియజేసి ప్రభుత్వం విద్యార్థులకు అందజేయబడుతున్న పథకాలను తెలియజేసి విద్యార్థులు వారి పరీక్షలందు సాధించిన ప్రగతిని గురించి తెలియజేసి విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును అందుకోవాలని అందుకు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం అవసరమని తెలియజేశారు. అలాగే స్థానిక కౌన్సిలర్ నాగేంద్రమ్మ మాట్లాడుతూ ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశం సమస్యల పరిష్కారానికి ఇది చక్కటి వేదికని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమ విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తెలుసుకొని పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ వైస్ చైర్ పర్సన్ అలేఖ్య మాజీ కౌన్సిలర్ శశికళ ఉపాధ్యాయునులు మోబినా, లత మరియు పాఠశాల కమిటీ సభ్యులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శనివారం నిర్వహించిన మెగా టీచర్స్ పేరెంట్ మీటింగులో జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్ డివిజన్లోని పోలీస్ అధికారులు, సిఐలు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది .జిల్లా ఎస్పీ వీ రత్న ఐపీఎస్ ఆదేశాల మేరకు డ్రగ్స్ వద్దు బ్రో అనే పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయా డీఎస్పీలు సి.ఐ,ఎస్సైలు మాట్లాడారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వాటివల్ల ప్రాణాపాయం తలెత్తి జీవితాలు నాశనమవుతాయన్నారు. మత్తు పదార్థాల జోలికెళ్లకుండా ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు చదువుపై దృష్టి సారించి మంచి భవిష్యత్తుకు నాదలు వేసుకోవాలని సూచించారు. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## జిల్లేడుగుంట పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశం

మడకశిర మేజర్ న్యూస్: జిల్లేడు గుంట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల యందు నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూతన్న మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను మరియు గ్రామస్తులను ఆహ్వానించి మెగా పేరెంట్స్ కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు.



# డ్రగ్స్ నివారిద్దాం.. యువతను కాపాడుకుందాం



తాడిమర్రి మేజర్ న్యూస్ : తాడిమర్రి మండలంలోని కునుకుంట్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు తాడిమరి ఎస్సై కృష్ణవేణి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రగ్స్ నివారిద్దాం యువతను కాపాడుకుందాం అని తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు విద్యతోపాటు క్రమశిక్షణతో వెలుగుతూ మనోధైర్యంతో ముందుకెళ్లాలని ఏ సమస్య అయినా దీటుగా ఎదుర్కొని ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆమె తెలిపారు మండల కేంద్రంలో ని కునుకుంట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలయాన్ని విద్యార్థినులు ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకి పచ్చురిల్లిపోతున్నా యి వాటిని ధైర్యంగా ఎదుర్కొని ముందుకెళ్లాలని సూచించారు విద్యార్థినిలు చదువుపై దృష్టి సారించి అనుకున్న గమ్యాన్ని చేరుకోవాలని అన్నారు మనిషి జీవితంలో ఒక భాగం అయినందున మొబైల్ ఫోన్ వాడకంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అందులో మంచి ఎంత ఉందో చెడు కూడా అంతే ఉందని అందులో నుంచి చెడును తొలగించి మంచిని ఉపయోగించుకోవాలని అన్నారు. మహిళలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా వెంటనే తగిన సమాచారం ఇచ్చి రక్షణ పొందాలని కోరారు బాల్యాన్ని బలి తీసుకుంటుంది. డ్రగ్స్ మత్తులో పిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని మీ పిల్లల్ని బాల్యంలోనే చిదిమేస్తున్న డ్రగ్స్ ను చెప్పండి అని యువత భవిష్యత్తును చీకటి చేస్తున్న డ్రగ్స్ అనే డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కుకుంటున్నారు. విద్యార్థులు అని డ్రగ్స్ మిమ్మల్ని కాదు మీ కుటుంబాన్ని కూడా నాశనం చేస్తుంది అని డ్రగ్స్ నివారణ , సహాయం కోసం ట్రోల్ ఫ్రీ నెంబర్ 1972ను సంప్రదించాలని సైబర్ ఫిర్యాదుల కోసం 19 30 కి ఫోన్ చేసి పక్షన పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విష్ణ పోలీసులు కానిస్టేబులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రీవెన్స్ డే



తాడిమరి మేజర్ న్యూస్: తాడిమరి మండలంలోని తిన్నదరి గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను కార్యాలయ సిబ్బంది నిర్వహించారు ధర్మవరం నుంచి కార్యాలయ సిబ్బంది హరీష్ బాబు షరీఫ్ మరి కొంతమంది సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు సచివాలయ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది తమ గురించి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి స్వయంగా సమస్యల పరిష్కరించడానికి సిబ్బందిని నియమించి పంపించడం హర్షనియమని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు ఇందులో రేషన్ కార్డులు గృహ నిర్మాణానికి వినతులు పెన్షన్లు భూ సమస్యల పరిష్కారానికి వినతి పత్రాలంగాయని వారు తెలిపారు ఈ సందర్భంగా హరీష్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా మండలంలో ప్రతి రెవెన్యూ గ్రామంలో నిర్వహించడానికి ప్రయత్నిస్తామ న్నారు బత్తలపల్లి దాడి మరి ముదిగుబ్బ ధర్మవరం ధర్మవరం రూరల్ ప్రదేశాలలో ఇటువంటి కార్యక్రమాలు జరుగుతాయని ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఇది ఒకటి చక్కని పరిష్కార వేదిక అని మంత్రి కోసం ప్రజలు నానా తిప్పలు పడి దయ ప్రయాసలు తో ధర్మవరం రావాల్సిన పనిలేదు అని తామే ఇటువంటి వేదికల ద్వారా అప్పుడప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో మండల తెదేపా మండల కన్వీనర్ కూచి రాము విశ్వ అశ్వతు కార్యకర్తలు పాల్గొన్నారు

# టీచర్స్ - పేరెంట్స్ ఆత్మీయ సమావేశానికి హాజరైన కౌన్సిలర్



తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణంలోని 30 వ వార్డులో ప్రభుత్వ పాఠశాలలో టీచర్స్ - పేరెంట్స్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక వార్డ్ కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున హాజరయ్యారు. ఈ సమావే శానికి విద్యార్థిని,విద్యార్థుల తల్లిదం డ్రులు హాజరయ్యారు.

ఈ సమావేశంలో తల్లిదం డ్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మన పిల్లలకు చదివే ముఖ్యమని కాకుండా కొన్ని మంచి- చెడులు పై కూడా అర్థమయ్యేలా వివరించాలి అన్నారు.పిల్లలు పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన వెంటనే కాళ్లకృత్యాలు చేసి బట్టలు మార్చుకోమని అలవాటు చేయాలని అన్నారు. పాఠశాలలో జరిగిన విద్యాబోధన, స్నేహితుల సంభాషణ పిల్లలతో మాట్లాడుతూ ఫ్రెండ్లీగా తెలుసుకో వాలన్నారు. పాఠశాల ఇచ్చిన హోమ్ వర్క్ ని అడిగి తెలుసుకుని వాటిని పూర్తి చేయమని, అర్థం కాని సబ్జెక్టు ఏదైనా ఉంటే పిల్లలకు మనకు తెలిసినంతలో వివరించి పూర్తి చేయించాలని కోరారు.

అలాగే పిల్లల ఆరోగ్యం పట్ల నిత్యం జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. మరిన్ని పిల్లల ఉజ్వల భవిష్యత్తు, విద్యాభివృద్ధికి సమావేశానికి హాజరైన తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎస్ బి. రంగయ్య, సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ నజీరున్, ప్రభుత్వ డాక్టర్ హయ్యద్ ముస్కిన్ వలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తాడిమర్రిలో మెగా పేరెంట్ అండ్ టీచర్స్ మీటింగ్



తాడిమరి మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తాడిమర్రిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిధి శనివారం మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ కమిటీ చైర్మన్ ఎస్ కృష్ణవేణి ఎంఈఓ కృష్ణమోహన్ స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ పర్నపల్లి కన్నప్ప ఎంఈఓలు కృష్ణ మోహన్ , వెంకటేశ్వర్లు వైద్యులు గోవర్ధన్ రెడ్డి ఏఎస్ఐ ఆ నంద్ శేఖర్ పాఠశాల హెడ్మాస్టర్ అరుణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పిల్లల తల్లిదండ్రులతో వారు చదువులు ఉన్నత అవకాశాలు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. అనంతరం స్కూల్ పిల్లల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. వీరిలో ప్రథమ బహుమతి మంజుల తాడిమరి ద్వితీయ బహుమతి లలిత తాడిమర్రి మూడో బహుమతి విశాలాక్షి తాడినరీ పేరు గెలుపొందా రు పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యము డాన్సు తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులతో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

## -ఎమ్మెల్యేను కోరిన మున్సిపల్ కార్మికులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, అనంతపురం మున్సిపల్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో, అనంతపురం శాసనసభ్యులు, దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కి, స్థానికసమస్యలు, పెరిగిన నగరాన్ని కనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని పురపాలక సంఘం ఏర్పడిన అప్పటినుండి ఇప్పటివరకు కూడా కార్మికుల సంఖ్య పెంచలేదని పారిశుద్ధ కార్మికులు పని భారంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నగరానికి అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని రెగ్యులర్ కార్మికులతో పాటు ఔట్సోర్సింగ్ కార్మికులకు కూడా యూనిఫాము కొబ్బరినూనె చెప్పులు చీరలు ఇవ్వాలని రెగ్యులర్ కార్మికులకు బకాయి ఉన్న సరెండర్ లీవ్ చెల్లించాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి సిఐటియు రెండవ పట్టణ కార్యదర్శి, ముర్తుజా, జిల్లా అధ్యక్షులు ఏటీఎం నాగరాజు, ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ కోశాధికారి బట్టల ఆదినారాయణ,రెగ్యులర్ అధ్యక్ష కార్యదర్శులు, ముత్తు రాజు నల్లప్ప, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు, బండారి స్వామి సాకే తిరుమలేశు, కోశాధికారి లక్ష్మీనరసమ్మ,ఉపాధ్యక్షుడు శశింద్ర,కమిటీ సభ్యులుశ్రీనివాసమూర్తి, కమల్ కుమార్, ఏం ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు



# పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : మన గ్రామంలో మన పాఠశాల విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు బడివైపు ఒక అడుగు వేయాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలుగు యువత నాయకులు కొట్లపల్లి నారాయణస్వామి పేర్కొన్నారు.

పుట్టపర్తి మండలంలోని కొట్లపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు. పాఠశాలలో జరిగిన ఆత్మీయ సమావేశానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక టిడిపి నాయకులు నారాయణస్వామి హాజరయ్యారు.పాఠశాల ప్రాంగణంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేశారు. పాఠశాలలోని వసతి సౌకర్యాలు, విద్యా బోధన తదితర వాటిపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులు చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంగిశెట్టి, స్కూల్ కమిటీ చైర్మన్ నరసింహులు, మాజీ డీలర్ నరసింహులు, బూత్ కన్వీనర్ రామప్ప, ఉపాధ్యాయులు రాంప్రసాద్, లక్ష్మీనారాయణ రెడ్డి, మనేంద్ర, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# తాడిమర్రిలో పోస్టల్ వారోత్సవాలు

తాడిమరి మేజర్ న్యూస్: తాడిమర్రి గ్రామంలో శనివారం పోస్టల్ వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ చాంద్ భాషా ఆధ్వర్యంలో పోస్టల్ సి బ్బంది ప్రధాన రహదారులు మీద పోస్టల్ వారోత్సవాల బ్యానర్ పట్టుకుని గ్రామీణ తపాలా జీవిత బీమా చేయండి జీవితం ధీమాగా గడపండి పొదుపుతో అధిక లాభాలు జీవితం ఆనందదాయకం అదేవిధంగా జీవిత బీమా ఉపయోగాలు పొదుపు వల్ల కలిగే ఆర్థిక ఎదుగుదల తదితర అంశాలు ప్రజలకు వివరించారు అదేవిధంగా సొమ్ము భద్రం భవిత బంగారం పోస్ట్ ఆఫీస్ లో చిన్న మొత్తాలు పొదుపు చేసుకొని ఆర్థిక అభివృద్ధిని కొనసాగించాలని చాంద్ బాషా తెలిపాడు ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది ఆర్డి ఏజెంట్లు వీర బొమ్మ నాగరాజయ్య నీరుగంటి వెంకటేష్ రామ్మోహన్ రెడ్డి సన్నీ వేణుగోపాల్ పకీరప్ప తదితరులు పాల్గొన్నారు



## సేవారత్న అవార్డు అందుకున్న విజయ్ సాయికుమార్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : లిఅంతర్జాతీయ సామాజిక వేత్తల దినోత్సవం పురస్కరించుకొని విజయవాడలో పాన్ ఇండియా కల్చరల్ సోషియో ఆర్గనైజేషన్ రాజమండ్రి వారు ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో ఉదయ తెలుగు రాష్ట్రాల నుంచి ఎంతోమంది స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు సామాజికవేత్తలు పాల్గొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రతినిత్యము సామాజిక సేవ కార్యక్రమం చేస్తున్నారు 8 మంది సామాజికవేత్తలను సేవరత్న పురస్కారం తో సన్మానించారు. ఈ క్రమంలో లిఅనంతపురం సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ కి సేవరత్న జాతీయ పురస్కారంతో శ్రీమతి శ్రావణి ఎండి శ్రావణి మీడియాస్ చప్పండి రాజశేఖర్ కోఆర్డినేటర్ ఎన్ఆర్ఐ టిడిపి సెల్ టిడిపి సెంట్రల్ ఆఫీస్ డి సిరియల్ సిరియల్ రీఛార్జ్ జి సుశీల్ కుమార్ ప్రముఖ సామాజికవేత్త చేతుల మీదుగా ఈ అవార్డును విజయ సాయికుమార్‌లి అందుకున్నారు.

## ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల వృద్ధిని ముందుకు నడిపిస్తున్న ట్రాక్టర్ మోటార్స్ విశ్వసనీయ ట్రక్‌లు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : వాహనాలను డెలివరీ చేయడంతో పాటు, టాటా మోటార్స్ తన సంపూర్ణ సేవా 2.0 కార్యక్రమం ద్వారా వినియోగదారులకు మద్దతునిస్తోందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. వాహనం సమగ్ర జీవితచక్ర నిర్వహణను నిర్ధారిస్తోంది. ఆంధ్ర ప్రదేశ్ అంతటా 80 సర్వీస్ టచ్పాయింట్లతో, టాటా మోటార్స్ వాహనాల పని చేసే సమయ వ్యవధిని పెంచడానికి విడిభాగాలను, సంపూర్ణ నిర్వహణ పరిష్కారాలను సులభంగా పొందే వీలు కల్పిస్తోంది. ఆంధ్ర ప్రదేశ్ మరింత వృద్ధి చెందేందుకు సిద్ధమవుతున్న తరుణంలో అందుకు విశ్వసనీయమైన భాగ స్వామిగా టాటా మోటార్స్ నిలుస్తోంది, విశ్వసనీయమైన ఉత్పత్తులతో రాష్ట్రానికి చెందిన కీలక ప్రాజెక్టులకు అడుగడుగునా తోడ్ప డుతోంది.



మొదటి రోడ్డు శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి వారి ఆలయంలో స్వామి వారికి పళ్ళతో అలంకరణ. స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణ ఘోషతో మార్మోగిన ఆలయ ప్రాంగణం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించాలి...

- ప్లస్ 2 విద్యా వ్యవస్థను గాడిలో పెడితేనే మెరుగైన ఫలితాలు
- మిడ్ డే మిల్స్ మొదలు అనేక సమస్యలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పరిష్కారం చూపాలి..
- ఏ ఐ ఎస్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా వేలాది పాఠశాలలు, అనంతపురం జిల్లాలో 1740 పాఠశాలలో ఒకేరోజు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించి విజయవంతం చేయడాన్ని ఏ ఐ ఎస్ బి పూర్తిగా స్వాగతిస్తోందని జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వి అన్నారు. హై స్కూల్ స్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్లస్ టు జూనియర్ ఇంటర్ విద్యా వ్యవస్థలో ఉన్న సమస్యలను పరిష్కరించినప్పుడే విద్యావ్యవస్థ పూర్తిగా గాడిన పడేందుకు ఆస్కారం ఉంటుందని పృథ్వి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూనియర్ కళాశాల స్థాయిలో అనేక సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధి ఎంతో అవసరమన్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ ఈ శాఖను చాలెంజ్ గా తీసుకున్నానని పలు సందర్భాల్లో చెప్పిన నేపథ్యంలో జూనియర్ విద్యావ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. మిడ్ డే మిల్స్ మొదలు జూనియర్ లెక్చరర్స్ పోస్టుల భర్తీ వరకు నెలకొన్న అనేక సమస్యలను ఆయన పరిష్కరించాలని



పాపిరెడ్డిపల్లి పృథ్వి డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు తీసుకునే ప్రతి ఒక్క చర్యకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని.. అదే సందర్భంలో ప్రకటనలకు మాత్రమే పరిమితమై చిత్తశుద్ధిని చూపకపోతే విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తామని పృథ్వి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు మహేంద్ర, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : తల్లిదండ్రులు, ఉపాధ్యాయులఆత్మీయ సమావేశం లో భాగంగా శనివారం పెద్దవడుగూరు మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంల నందుపిల్లల బంగారు భవిష్యత్ కోసం.. బడి వైపు ఒక అడుగు కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు %వీ%. ఉష , ఛైర్పర్సన్ %లా%.నాగవేణి, కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు, దాతలు, సమాజ సేవకులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయునిలు, స్కూల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. పండుగ వాతావరణం లో విద్యార్థినిలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. తల్లిదండ్రులకు రంగోలి పోటీలను నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు సంబంధించిన హొలిస్టిక్ కార్డులను తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థినులకు అందజేయడం జరిగింది. విద్యార్థినీల ప్రగతి గూర్చి ముఖాముఖిగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చర్చించడం జరిగింది.

## నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాజ్ కుల్లాయప్పకు అభినందనలు..



గుడిబండ మేజర్ న్యూస్:గుడిబండ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాజ్ కుల్లాయప్పను కలిసి అభినందనలు తెలియజేసిన జడ్పిటిసి భూతరాజు జీ,వీ కర్ణాకర్ గౌడ్ సీసీగిరి సర్పంచ్, మండల కన్వీనర్ డిఎల్,ఎంజారేగౌడ్ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొంకల్లు,శివకుమార్, తాలికెర,సర్పంచ్ రంగస్వామి,ఎస్సీ సెల్ రమేష్,సోషల్ మీడియా కన్వీనర్, రామచంద్ర,తదితరులు.